ninadam.in

నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
22.9.2025
సంపుటి : 22
సంచిక : 04
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

చిట్టి తల్లీ... నిశ్చింతగా చదువుకో...

కేజీబీవీలో సీటు ఇప్పించే బాధ్యత నాది: మంత్రి లోకేశ్

అమరావతి, (నినాదం) : కేజీబీవీలో సీటు రాలేదని కూలి పనికి వెళ్తున్న విద్యార్థిని జెస్సీకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. మంత్రాలయం మండలం బూదురుకు చెందిన జెస్సీ దీనస్థితిపై అధికారులతో ఆయన మాట్లాడారు. జెస్సీకి కేజీబీవీలో సీటు వస్తుందని.. నిశ్చింతగా చదువు కోవాలని లోకేశ్ తెలిపారు. పుస్తకాలు, పెన్ను పట్టాల్సిన చేతులు.. పత్తి చేనులో మగ్గడం బాధాకరమని పేర్కొన్నారు. విద్యకు పిల్లలను దూరం చేయొద్దని తల్లిదండ్రులను కోరారు. పిల్లల భద్రత-భవితకు ➤ 2వ పేజీలో..

కర్ణాటక సీఐడీకి సమాచారం ఇవ్వని ఈసీ

వయనాడ్: లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ కర్ణాటక 'ఓటు చోరీ' వ్యవహారానికి సంబంధించి ఎన్ని కల సంఘం (ఈసీ)పై మరోసారి విమర్శలు గుప్పిం చారు. ఓటు చోరీపై దాఖలైన కేసు విచార ణలో భాగంగా కర్ణాటక సీఐడీకి అడిగిన సమా చారాన్ని ఈసీ అందించలేదని ఆయన ఆరోపిం చారు. తన తల్లి సోనియా గాంధీతో కలిసి వయనాడ్ పర్యటనకై విచ్చేసిన ఆయన శనివారం ➤ 2వ పేజీలో..

ఆ ట్రాఫిక్ పోలీస్ రియల్ హీరో

హోంమంత్రి వంగలపూడి అనిత

అమరావతి, (నినాదం): పేద పిల్లల కష్టాలను చూసి చలించి మానవత్వంతో సహా యం చేసిన ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంకటరత్నంను ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశం సించారు. ఓ వైపు విధి నిర్వహణలో నిబద్ధత చాటు తూనే మానవత్వంతో స్పందించి నిరు పేద చిన్నారులకు తన సొంత డబ్బుతో చెప్పులు కొని ఇవ్వడం ఎంతో మందికి స్ఫూర్తి దాయమకన్నారు. పౌర సేవల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పారంటూ అభినందించారు. కృష్ణా జిల్లా పెనమ లూరు ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న వెంకటరత్నం ➤ 2వ పేజీలో..

అనర్హత వేటు నిబంధన ఏంటని జగన్ అడగడం హాస్యాస్పదం

తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి, (నినాదం): అనర్హత వేటు నిబం ధన ఏంటని మాజీ సీఎం జగన్ అడగడం హాస్యాస్ప దమని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 188, 190(4) చది వితే ఈ అంశం అర్థమవు తుందని తెలిపారు. ఆ నిబం ధనలు అర్థం చేసుకుంటే జగన్‌కు సందేహాలు రావని పేర్కొన్నారు. అవి అర్థం కాకుంటే న్యాయవాదులను ➤ 2వ పేజీలో..

దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

సిద్ధంగా ఉండాలని పోల్ అధికారులకు ఈసీ ఆదేశం

న్యూఢిల్లీ, (నినాదం): బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తరహా లోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టేందుకు ఎన్నికల కమిషన్ సమాయ త్తమవుతోంది. ఇందుకోసం సెప్టెంబర్ 30వ తేదీలోగా సన్న ద్ధం కావాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికా రులకు ఈసీ ఆదేశాలిచ్చింది. ఓటర్ లిస్ట్ క్లీన ప్ ఎక్సర్‌సైజ్‌ను అక్టోబర్-నవంబర్ నాటికి ప్రారంభించనున్నట్టు సంకేతాలిచ్చింది. ఈసీ వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో న్యూఢిల్లీలో ఈసీ ఇటీవల సమావేశం నిర్వహించింది. రాబోయే 10-15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలని ఈసీ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఆదేశాలిచ్చారు. లాంఛనంగా సెప్టెంబర్ 30వ తేదీని చివరితేదీగా నిర్ణయిం చారు. చివరిసారిగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసీ ఆదేశా లిచ్చింది. గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబి తాలను పలు రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు. న్యూఢిల్లీలో చివరి సారిగా 2008లో ఎస్ఐఆర్ నిర్వహించారు.

జీఎస్టీ సంస్కరణలతో ఆత్మనిర్భరత...

శరవేగంగా వృద్ధి

- పేదరికం నుంచి 25 కోట్ల మందికి విముక్తి
- ఇక జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం
- మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఆత్మనిర్భర్ భారత్ దిశగా చేపట్టిన నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణలతో దేశ ఆర్థిక వృద్ధి వేగవంతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జీఎస్టీ సంస్కరణ లతో సమాజంలోని అన్నివర్గాలకు ప్రయో జనం చేకూరుతుం దని, ఇది బచత్ ఉత్స వం అని అభివర్ణించారు. దేశ ప్రజలను ఉద్దే శించి ప్రధాని ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రసంగించారు. ఇటీవల ఆదా యపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచామని, దానితోపాటు ఇప్పుడు జీఎస్టీ సంస్కరణల వల్ల దేశ ప్రజల పొదుపు రూ.2.5 లక్షల కోట్లకు చేరుతుందని చెప్పారు. భిన్న రకరకాల పన్నుల నుంచి దేశ ప్రజలకు విముక్తి కల్పించి, ఏకీకృత వ్యవస్థను ప్రవేశపెట్టామని తెలిపారు.

న్యూఢిల్లీ, (నినాదం) : కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా చేసిన కృషితో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందారని ప్రధాని చెప్పారు. నియో మిడికల్ క్లాస్‌గా ఉండే ఈ 25 కోట్ల మంది ప్రజలు భారతదేశ వృద్ధి కథలో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. సంస్క రణలు అనేవి నిరంతర ప్రక్రియని, దేశ అవసరాలు కాలాన్ని బట్టి మారుతుం టాయని, దేశ ప్రస్తుత అవసరాలు, భవిష్యత్ కలలను దృష్టిలో ఉంచుకుని తాజా జీఎస్టీ సంస్కరణలు తెచ్చామని చెప్పారు. రేపట్నించి కేవలం 5, 18 శాతం శ్లాబులు మాత్ర మే అమల్లోకి వస్తాయని, దీంతో ప్రతి వస్తు వు ధర తగ్గుతుందని చెప్పారు. ఆహార పదా ర్థాలు, ఔషధాలు, సబ్బులు, బ్రష్, పేస్ట్, హెల్త్ అండ్ ఇన్స్యూ రెన్స్, ఇంకా పలు వస్తువులు సేవలు జీరో టాక్స్ లేదా 5 శాతం పన్నుకే పరిమిత మవుతాయని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు దీపావళిరాత్రుల శుభాకాం క్షలు తెలిపారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతోందని, పేద మధ్య తరగతి వర్గాలకు ఇది డబుల్ బొనంజా అని అభివర్ణించారు. జీఎస్టీతో వన్ నేషన్ వన్ ట్యాక్స్ కలలు సాకరమయ్యాయని అన్నారు. జీఎస్టీ ➤ 2వ పేజీలో..

రేపటి నుంచి భారత్ - అమెరికా వాణిజ్య చర్చలు, యూఎస్‌కు కేంద్రమంత్రి

న్యూఢిల్లీ, (నినాదం): భారత వాణిజ్య, పరి శ్రమల మంత్రి పీయూష్ గోయల్ రేపటి (సెప్టెంబర్ 22) నుంచి అమెరికాలో పర్యటిం చబోతున్నారు. దీర్ఘకాలంగా ఇరుదేశాల మధ్య ఆలస్యమవుతున్న వాణిజ్య ఒప్పందం చర్చలను ముందుకు నడిపించనున్నారు. ఇటీవలి ఇరు దేశాల చర్చల్లో పురోగతి సాధించిన తర్వాత ఈ పర్యటన జరుగుతోంది. భారత ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ పర్య టన ద్వారా రెండు దేశాలకు ➤ 2వ పేజీలో..

పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించిన...

యూకే, కెనడా

లండన్: చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. పాలస్తీనా ను ప్రత్యేక దేశంగా యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా ఆదివారం నాడు అధికారికంగా గుర్తించాయి. పాలస్తీ నాను ప్రత్యేక దేశంగా గుర్తించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ యూకే, కెనడా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించు కుంది. మధ్యప్రాశ్చంలో సుస్థిర శాంతి నెలకొనేందుకు ద్విదేశ విధానానికి ఒట్టావా మద్దతిస్తోం దని కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతిభద్రతలకు 'సార్వభౌమాధికార, ప్రజాస్వామ్య, సుస్థిర పాలస్తీనా' ఏర్పాటు కీలకమని పేర్కొంది.

హమాస్, ఇజ్రాయెల్‌పై విమర్శలు...

హమాస్, టెల్ అవివ్‌పై కెనడా పీఎం కార్యా లయం విమర్శలు గుప్పిం చింది. ఇజ్రాయెల్‌లో హమాస్ భయోత్పాతం సృష్టిస్తే, గాజా ప్రజల 'అణచి వేత'కు ఇజ్రాయెల్ పాల్పడిందని పేర్కొంది. అక్టోబర్ 7 దాడిలో బందీ లుగా పట్టుకున్న వారిని విడుదల చేయాలని హమాస్‌కు విజ్ఞప్తి చేసింది. పాలస్తీనా స్థాపనను నిరోధించేందుకు టెల్ అవివ్ ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తూ వచ్చిందని విమర్శించింది. గాజాలో వేలాది మంది పౌరులను హతమార్చి, అంతర్జా తీయ చట్టాలను ఉల్లంఘించిందని తప్పుపట్టింది.

ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో నిర్దేశిం చిన ప్రాథమిక మానవ హక్కులు, కెనడా దశాబ్దాలుగా అనుసరిస్తున్న నిలకడైన విధానానికి అనుగుణంగా పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్టు ప్రకటించింది.

శాంతి దిశగా... పాలస్తీనా, ఇజ్రాయెల్‌లో శాంతి నెలకొంటుందనే ఆశాభావంతో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్టు బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. మధ్యప్రాశ్చంలో శాంతి నెలకొనేందుకు ద్విదేశ విధానం అవసరమని తెలిపారు. ద్విదేశ విధానంతో ఇజ్రాయెల్ సురక్షితంగా ఉండ టంతోపాటు సుస్థిర పాలస్తీనా సాధ్యమని అన్నారు. ➤ 2వ పేజీలో..

జీఎస్టీ సంస్కరణలతో ఆరోగ్య సంరక్షణకు మరింత భరోసా

ఏపీ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి, (నినాదం): జీఎస్టీ నూతన సంస్కరణలతో ప్రజల ఆరోగ్య సంరక్షణకు మరింత భరోసా పెరిగిందని ఏపీ వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆరోగ్య బీమా ప్రీమియంపై ఇప్పటి వరకు ఉన్న 18 శాతం జీఎస్టీని తొలగించినందున మరిన్ని ప్రయోజ నాలు చేకూరుతాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అమలు చేయబోతున్న ఉచిత 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' వల్ల కూటమి ప్రభు త్వానికి ఏడాదికి సగటున రూ.750 కోట్ల వరకు ఆదాఅవుతుందని చెప్పారు. జీఎస్టీ నూతన సంస్కరణల కారణంగా ➤ 2వ పేజీలో..

విధ్వంసకర రాజకీయాలు మానేయ్

జగన్‌కు దేవినేని స్ట్రాంగ్ వార్నింగ్

విజయవాడ, (నినాదం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దేవినేని ఉమా మహే శ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ 11 సీట్లకు పరిమితమైనా జగన్ మైండ్ సెట్, ఆ పార్టీ ఆలోచనా విధానంలో ఏమాత్రం మార్పు లేద ని విమర్శించారు. ఐదేళ్లలో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టు పనులను మూడు శాతమే చేసి ఇంకా సిగ్గు లేకుండా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, అంబటి రాంబాబు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం విజయ వాడలో దేవినేని ఉమా మహేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. పోలవ రం ఫేజ్-1, ఫేజ్-2 లేవని చెప్పారని.. ➤ 2వ పేజీలో..

తెలంగాణ నీటి వాటాపై పార్టీలకు అతీతంగా కలిసి రావాలి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, (నినాదం): తెలంగాణ నీటి వాటా పై గొంతెత్తాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నా రు. ఆదివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడా రు. కాంగ్రెస్ నిద్రావస్థ వీడి పాలమూరు ప్రాజెక్టుపై పోరుబాటకు పార్టీలకతీతంగా అందరు కలిసి రావాలని పిలు పునిచ్చారు. రాష్ట్రాభివృద్ధితో పాటు తెలంగాణ నీటి వాటా కోసం గొంతెత్తాలన్నారు. కొట్లాడి కేటాయిం చిన జలాలను సాధించుకోవాల న్నారు. కృష్ణానది ఎగువన కర్ణాటకలో సముద్ర మట్టానికి 519 ఎత్తులో ఉన్న ఆల్మట్టి డ్యాంను 524 మీటర్ల ఎత్తుకు పెంచుతున్నారని, దీంతో కన్నడ రాష్ట్రంలో లక్షా 50 వేల ఎకరాల భూమిని సేకరిం చడంతోపాటు వంద లాది గ్రామాలు ముంపునకు గురికానున్నాయని చెప్పారు. నీటి కేటాయింపులో ట్రిబ్యునల్ ఫైనల్ వాటా ఇచ్చే వరకు డ్యాం ఎత్తు పెంచే పనులు అడ్డు కోవాలని సూచించారు. రేవంత్ రేవంత్‌రెడ్డి ఆల్మట్టిపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేశామని మిగతా పది శాతం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాల న్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వెంటనే చేప ట్టకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.

భూమన తప్పించుకోలేరు

విచారణలో అన్నీ బయటపడతాయి

శాప్ ఛైర్మన్ రవినాయుడు

విధ్వంసకర రాజకీయాలు మానేయ్

కానీ మీడియా సమావేశంలో ఫేజ్‌ల వారీగా విడదీశామని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వాస్తవాలు ఒప్పుకున్నారని చెప్పుకొచ్చారు. బుగ్గనకు సిగ్గుంటే తన జిల్లాలోని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం సందర్శిం చాలని.. అది ఎక్కడుందో కూడా ఆయనకు తెలీదని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టును రెండు ఫేజ్‌లుగా విడదీశామని జగన్ ప్రజల ముందుకొచ్చి చెంపలేసుకోవాలని హితవు పలికారు. పదవి పోయిందని ఏడుస్తావా?.. బుద్ధి జ్ఞానం ఉందా? అంటూ దేవినేని ఉమా ఫైర్ అయ్యా రు. 'దేనిక య్యా జగన్ నీకు అధికారం ఏపీని నాశనం చేయడానికా..?' అని ప్రశ్నించారు. 'అంబటి రాంబాబు.. ఎందుకు నోరు పారేసు కుంటావ్' అని హెచ్చరించారు. ఐదేళ్లు ఇరిగేషన్ రంగాన్ని వైసీపీ సర్వనా శనం చేసిందని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వంలో వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిందని విమర్శించారు. విధ్వంసకర రాజకీయాలు మానేసి జగన్ రెడ్డి వైసీపీ దుకాణం సర్దుకుంటే మంచిదని దేవినేని ఉమా మహే శ్వరరావు హితవు పలికారు.

కర్ణాటక సీఐడీకి సమాచారం ఇవ్వని ఈసీ

మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రధానాధికారి (సీఈసీ) అయిన జ్ఞానేశ్ కుమార్ సీఐడీ పోలీసులు అడిగిన సమాచారం ఇవ్వడం లేద న్నారు. "సీఈసీ తీరుపై ఇంతకు మించిన అభిశంసన ఇంకేం కావాలి. ఆయన పోలీసులు అడిగిన సమాచారం ఇవ్వడం లేదు. ఇది నేను చే స్తున్న ప్రకటన కాదు. ఇది వాస్తవం" అని రాహుల్ అన్నారు. "వాస్త వా లను బహిర్గతం చేసే హైడ్రోజన్ బాంబును త్వరలోనే పేల్చబో తు న్నాం. మేం చెప్పే విషయాలపై బలమైన ఆధారాలు మా వద్ద ఉన్నా యి. సాక్ష్యా లు లేకుండా మేమేదీ చెప్పదం లేదు" అని రాహుల్ స్పష్టం చేశారు.

జీఎస్టీ సంస్కరణలతో ఆరోగ్య సంరక్షణకు మరింత భరోసా

క్యాన్సర్, అరుదైన ఇతర వ్యాధుల (33 రకాల) మందులు, సర్జరీలకు సంబంధించిన పరికరాల ధరలు కూడా తగ్గుతాయన్నారు. వ్యాక్సిన్లు, హెచ్ఐవీ, హెపటైటిస్, టీబీ డయాగ్నోస్టిక్ కిట్ల రేట్లు కూడా తగ్గాయని తెలిపారు. దీంతో ప్రజలకు ఆర్థికంగా ఉపశమనం కలగనుందని చెప్పా రు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ నూతన జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూ శాసనసభలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ చేసిన ప్రసంగాలు, ఏకగ్రీవ తీర్మానానికి ధన్య వాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నుల శ్లాబులను తగ్గిం చాలనే నిర్ణయం సాహసోపేతమైందని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎంతో ఊరట కలిగి స్తుందన్నారు. చిరు వ్యాపారులకు పన్నుల భారం లేకుండా వారి ఆర్థిక ప్రగతికి ఊతమిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం అభినందనీయమని చెప్పారు.

దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్

ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వహించారు. చాలా రాష్ట్రాల్లో చివరిసారి ఎస్ఐఆర్ 2002-2004 మధ్య జరిగింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించనున్నట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. 2026లో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. పుట్టినస్థలం రికార్డులను పరిశీలించి అక్రమ విదేశీ వలసదారులను జాబితా నుంచి తప్పించడం ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

సింగరేణి లాభాల వాటాను 16 నుంచి 32 శాతానికి పెంచింది కేసీఆరే..

ఇల్లెందు: సింగరేణి లాభాల వాటా 16 నుంచి 32 శాతానికి పెంచింది తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అని టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, జాఫర్ హుస్సేన్‌లు స్పష్టం చేశారు. ఇల్లెందు పట్టణం జగదాంబ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నా వాస్తవ లాభాలు ప్రకటించకుండా సింగరేణి యాజమాన్యం గందరగోళం సృష్టి స్తుంది. కార్మికులు రక్త మా%శీ%సాలు చెమటగా మార్చి సింగరేణిని లాభాలలోకి తెచ్చి లాభాలలో నడిపించటాన్ని గుర్తించి సింగరేణి కార్మికులకు లాభాలలో వాట ఇవ్వటం జరిగింది. పది శాతంతో మొదలై న లాభాల వాట 33 శాతం వరకు వచ్చింది. 16 శాతం ఉన్నదానిని 32 శాతం వరకు పెంచిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీ ఆర్‌కు దక్కుతుంది. బతకమ్మ మొదలై దసరా వస్తున్నా లాభాలు ప్రకటిం చకుండా కార్మికులను గందరగోళంలోకి నెట్టు తున్నారు. ఒక వైపు సింగరేణి నిధులను రాష్ట్రంలోని పాఠశాలల కోసం, సివిల్ అభ్యర్థుల కోసం మళ్ళించి లాభాలు తక్కువగా చూపి కార్మికుల పొట్టగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు మాటలతో కాలం వెల్లబుచ్చటమే తప్ప ప్రభుత్వం మీద వత్తిడి తేవటంలో విఫలం అవుతున్నారు. ప్రభుత్వం కూడా లాభాలు ప్రకటించకుండా మీనా మేషాలు లెక్కించటం కార్మిక విద్రోహమే ఇప్పటికైనా వెంటనే లాభాలతో పాటు లాభాల వాట ఇచ్చే తేదీని ప్రకటించాలని డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్, %బీ+ఖా% నాయకుడు గిన్నారపు మహేందర్ డిమాండ్ చేశారు.

రాబోయే 3 గంటల్లో తెలంగాణలో భారీ వర్షాలు..

హైదరాబాద్ : రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో 3 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రంగారెడ్డి, యాదాద్రి, సూర్యాపేట, నల్లగొండ, వరంగల్, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నెల 22న నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ నెల 25వ తేదీ నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. తదుపరి ఆ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈ నెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27 నాటికి తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వివరించారు.

రేపటి నుంచి భారత్-అమెరికా
వాణిజ్య చర్చలు, యూఎస్‌కు కేంద్రమంత్రి

మేలు చేసే వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నట్టు వెల్లడించింది. కాగా, గత వారం అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ బ్రెండన్ లించ్ నేతృత్వంలోని యూఎస్ డెలిగేషన్, భారత చీఫ్ నెగోషియే టర్ రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత అధికారులతో న్యూఢిల్లీలో సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ చర్చలను సానుకూల, ముందుచూపు చర్చలుగా భారత్ అభివర్ణించింది. అయితే, ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన హెచ్1బి వీసా ఫీజులపై హైక్, రష్యన్ ఆయిల్ కొనుగోళ్లను తగ్గించాలని.. భారత ఫార్మ్ , డైరీ మార్కెట్లను అమెరికా కంపెనీలకు తెరవాలని లాంటి అంశాలు చర్చకు వస్తాయో లేదో స్పష్టం కాలేదు. ఇటీవల కొంత కాలంగా భారత-అమెరికా వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ శుక్రవారం హెచ్1బి వీసాకు సంవత్సరానికి లక్ష డాలర్ల ఫీజు విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇది భారత ఐటీ సర్వీసెస్ ఇండస్ట్రీపై ప్రభావం చూపుతుందని భారత్ తెలిపింది. అలాగే, రష్యన్ ఆయిల్ కొనుగోళ్లపై భారత్‌పై 25శాతం జరిమానా టారిఫ్ విధించి, మొత్తం టారిఫ్‌లను 50శాతానికి పెంచారు. ఆగస్టు 25-29 మధ్య న్యూఢి ల్లీకి వచ్చేందుకు ప్లాన్ చేసిన అమెరికా డెలిగేషన్ చర్చలు ఆగిపోవ డంతో రద్దైంది. ఇదిలా ఉండగా

ట్రేడ్ డేటా ప్రకారం, ఆగస్టులో భారత్, అమెరి కాకు చేసిన ఎగుమతులు 6.86 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇవి జులైలో 8.01 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సెప్టెంబర్ నుంచి టారిఫ్‌ల పూర్తి ప్రభావం కనిపిస్తుందని ఎగుమతిదారులు హెచ్చరిస్తున్నారు. ఇక రేపటినుంచి జరుగబోతున్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్ పర్యటన ద్వారా భారత, అమెరికా వాణిజ్య ఒప్పందం వైపు మరో అడుగుపడే అవకా శం ఉందని భావిస్తున్నారు.

జీఎస్టీ సంస్కరణలతో ఆత్మనిర్భరత...
శరవేగంగా వృద్ధి

మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు జీఎస్టీ మార్పులు సహకరిస్తాయని ప్రధాని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. గతంలో దేశంలో రకరకాల పన్నులతో ప్రజల్లో గందరగోళం ఉండేదని, జీఎస్టీ ఆ గందరగోళం నుంచి బయటపడేసిందని చెప్పారు. రేపట్నించి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయని, కొత్త జీఎస్టీ వల్ల ఉత్పత్తిదారులు, వినియోగదారులకు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. 12 శాతం పన్ను ఉన్న 99 శాతం వస్తువులు 5 శాతం పన్నులోకి వచ్చాయని, పేదలు వాడే అనేక వస్తువులపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందని చెప్పారు. సంస్కరణలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని, అదే విధంగా దేశ ప్రజల పొదుపు కూడా పెరుగుతుందని మోదీ చెప్పారు. అన్ని రాష్ట్రాలతో చర్చించిన తర్వాతే ఇంత పెద్ద సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. దేశంలో కొత్త మధ్యతరగతి వర్గం పెరుగుతోందని, వారికి ఇది ప్రోత్సాహకరంగా ఉంటుందని చెప్పారు. పర్యాటక రంగానికి జీఎస్టీ సంస్కరణలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. హోటల్స్ సేవలపైనా జీఎస్టీ తగ్గించామని తెలిపారు. సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తాయని చెప్పారు. జీఎస్టీ తగ్గింపులతో ఎంఎస్ఎంఈలు లాభపడతాయన్నారు. ప్రధాని మంత్రి ఈ సందర్భంగా మరోసారి మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశం సమృద్ధిగా ఉండాలంటే దేశీయ ఉత్పత్తులే వాడాలని సూచించారు. మన ఉత్పత్తుల నాణ్యత దేశ గౌరవాన్ని మరింత పెంచుతోందని, నాగరిక్ దేవోభవన అనే మంత్రంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

వరద బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా
విఫలమైన కాంగ్రెస్ సర్కార్: హరీశ్ రావు

హైదరాబాద్: వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. వానాకాలానికి ముందే నాలాలన్నీ శుభ్రం చేయాలని తెలిపారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నిటినీ క్లీన్ చేయించేవారని చెప్పారు. రేవంత్ రెడ్డి స్వయానా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ.. బస్తీలను పట్టించుకొక, నాలాలు శుభ్రం చేయకపోవడం వల్ల నాలాల నుంచి వరద వచ్చింది. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని రాంగోపాల్‌పేట డివిజన్‌లో వరదలో మునిగిపోయిన పలు కాలనీలను పరిశీలించి, బాధితులకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి హరీశ్ రావు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరద వల్ల ఇంట్లో ఉన్నటువంటి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయాయన్నారు. తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు హైదరాబాద్‌లో ఏడెనిమిది మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారన్నారు. వారి చావులకు కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని దుయ్యబట్టారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని, రేవంత్ రెడ్డి పూర్తిగా బరితెగించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి కుర్చీ పరువు తీసేలా రేవంత్ ప్రవర్తిస్తున్నాడని చెప్పారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని వెల్లడించారు. బతుకమ్మ పండుగకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. పండుగ పూట గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవన్నారు. ఈ బతుకమ్మ పండుగ పూటైనా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి, అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చెయాలన్నారు.

తిరుమల కపిలతీర్థంలో తొక్కిసలాట ప్రచారం : స్పందించిన టీటీడీ



తిరుమల: మహాలయ అమావాస్య సందర్భంగా తిరుమలలోని కపిల తీర్థానికి భక్తులు భారీగా పోటెత్తారు. కపిలతీర్థంలో పిండాలు, తర్పణాలు వదిలేందుకు ఆదివారం భారీగా భక్తులు తరలివచ్చారు. అయితే ఆలయంలోకి వెళ్లే మొదటి ఆర్చి వద్ద తొక్కిసలాట జరిగిందని ప్రచారం మొదలైంది. భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని సోషల్‌మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో టీటీడీ స్పందించింది. తిరుమలలో తొక్కిసలాట అని, కపిలతీర్థంలో ఏర్పాట్లు సరిగ్గా లేవంటూ సోషల్‌మీడియాలో వస్తున్న వార్తలన్నీ అవాస్తవమని టీటీడీ తెలిపింది. మహాలయ అమావాస్య సందర్భంగా తిరుపతి కపిలతీర్థం ఆలయం బయట ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో

పితృ తర్పణాల కార్యక్రమం జరగడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొంది. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లతో పాటు పటిష్ట భద్రతా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తిరుమలకు ఏమాత్రం సంబంధం లేకపోయినా.. కపిలతీర్థంలో తొక్కిసలాట అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది

పోలవరమే కాదు...
నాగార్జునసాగర్ కూడా నేనే కట్టానని అంటాడేమో

పోలవరం: పోలవరం ప్రాజెక్టు విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం కావడానికి ప్రధాన కారకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. కుప్పం ప్రాంతానికి తానే నీళ్లు ఇచ్చానని చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ధ్వంసం చేశారని బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు. చంద్రబాబుకి పోలవరంపై అవగాహన లోపం ఉందని అన్నారు. కాఫర్ డ్యాం పూర్తి చేయకుండా, డయాఫ్రమ్ వాల్ ఎలా కడతారని ఆయన ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు మొదలుపెట్టింది మేమే అని చంద్రబాబు అంటున్నారని బుగ్గన రాజేంద్రనాథ్ వ్యాఖ్యానించారు. ఆయనకు ఇంకేం చెబుతాం.. ఆయనకు చెప్పేవాళ్లే లేరని అన్నారు. పోలవరమే కాదు.. నాగార్జున సాగర్ కూడా నేనే కట్టానని చంద్రబాబు అనేటట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, అన్ని అనుమతులు తీసుకొచ్చింది వైఎస్ఆర్ అని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే అన్ని పనులు కలిపి ఒకే టెండర్ పెట్టారని బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. కానీ మేమే పనులు మొదలుపెట్టామని చంద్రబాబు చెబుతున్నారని.. ఆయనకు ఏం చెబుతామని విమర్శించారు. కుడి కాలువకు సంబంధించిన భూసేకరణ 2004 నుంచి 2014 మధ్యలోనే పూర్తయ్యిందని తెలిపారు. దాదాపు 3.67లక్షల ఎకరాల భూమిని సేకరించారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ధ్వంసం చేశారని బుగ్గన మండిపడ్డారు. పునర్‌వ్యవస్థీకరణ చట్టం ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు కేంద్రం బాధ్యత అని తెలిపారు. కానీ ఆ ప్రాజెక్టును చేతుల్లోకి తీసుకుని చంద్రబాబు చారిత్రక తప్పిదం చేశారని అన్నారు. 2016లో అరుణ్ జైట్లీతో చంద్రబాబు చేసిన ఒప్పందం కారణంగా చాలా నష్టపోయామని తెలిపారు. చంద్రబాబు తప్పుడు విధానాల వల్ల చాలా నష్టపోయామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కోసం వైఎస్ జగన్ అనేకసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూసిసేన ఫైల్‌ను మళ్లీ ఓపెన్ చేయించారని పేర్కొన్నారు. పోలవరంపై కనీసం అడిగే పరిస్థితుల్లో కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం లేదని విమర్శించారు. వైసీపీ హయాంలో సాధించిన దబ్బులనే పోలవరం ప్రాజెక్టుకు ఇస్తున్నారని అన్నారు. మీరు చేసేది తప్పు అని ప్రతిపక్షంగా మేం చెబుతుంటే..ఆయనకు కోపం వస్తుందని అన్నారు. ఇప్పుడు ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని విమర్శించారు.

చిట్టి తల్లీ.. నిశ్చింతగా చదువుకో

భరోసానిచ్చే సురక్షిత ప్రదేశం బడికి మించి లేదని లోకేశ్ పేర్కొన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని హామీ ఇచ్చారు."చిట్టి తల్లీ.. నిశ్చింతగా చదువుకో.. కేజీబీవీలో సీటు ఇప్పించే బాధ్యత నాది" అని ఎక్స్ వేదికగా లోకేశ్ పోస్టు చేశారు.

అనర్హత వేటు నిబంధన ఏంటని
జగన్ అడగడం హాస్యాస్పదం

అడిగి తెలుసుకోవాలని సూచిం చారు. ఎమ్మెల్యేలు వరుసగా 60 రోజులు సభకు రాకపోతే అనర్హత వేటు వేయొచ్చు న్నారు. అంతే కాకుండా.. తదుపరి ఎన్నికల్లోనూ పోటీ చేయవచ్చా అనేది కోర్టులో తేలాల్సి ఉందని చెప్పారు. ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి అసెంబ్లీని బహిష్కరిస్తామనడం అనర్హత పరిధిలోకే వస్తుందని వివరించారు.

ఆ ట్రాఫిక్ పోలీస్ రియల్ హీరో

ఓ రియల్ హీరో అని పేర్కొన్నారు. ఆయన అమూల్యమైన సేవలకు హ్యాట్సాఫ్ అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. విజయవాడ పోరంకి ఏరియాలో చోటు చేసుకున్న ఈ సన్నివేశ దృశ్యాలను ఓ వ్యక్తి రికార్డు చేసిన వీడియోను ఆమె షేర్ చేశారు. ట్రెండ్లీ పోలిసింగ్ నినాదంతో రాష్ట్రంలో నేరాల రేటు తగ్గిస్తున్న పోలీసుల కృషికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఈ సందర్భంగా హోంమంత్రి పేర్కొన్నారు.

భూమన తప్పించుకోలేరు

తిరుపతి:తిరుమల శ్రీవారి పరకామణిలో దొంగతనం చేసిన రవికుమార్ నుంచి చాలా మందికి ముడుపులు వెళ్లాయని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆరోపించారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రవికుమార్ నుంచి వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణా కర్‌రెడ్డి కొన్ని స్థలాలు ఆయన పేరు మీద రాయించుకున్నారు. విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి.. భూమన తప్పించుకోలేరు. ఆయన మాట్లాడే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. స్వామి వారి సొమ్ము కాజేసి.. బయటకు వెళ్లి మాట్లాడుకొని సెటిల్‌మెంట్ చేసుకుంటే ప్రాయశ్చిత్తం అవు తుందా? అని ప్రశ్నించారు. భూమన చెప్పేవన్నీ అబద్దాలేనని యాదవ కార్పొ రేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ అన్నారు. పరకామణిలో దొంగతనం చేసి రవికుమార్ నుంచి భూమన ఎంత వసూలు చేశాడో భక్తులకు చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా హయాంలో రవికుమార్ కేసును సిట్టింగ్ జడ్జితో ఎందుకు విచారణ చేయించలేదని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేశ్‌ను విమర్శించే నైతిక హక్కు భూమనకు లేదన్నారు.

దుబ్బాకలో దొంగ నోట్ల కలకలం..
మోసపోయిన మహిళ

హైదరాబాద్:దుబ్బాకలో దొంగ నోట్లు కలకలం సృష్టించాయి. గుర్తు తెలియని వ్యక్తులు కూరగాయలు అమ్మే ఓ మహిళను మోసం చేశారు. అప్రమత్తమైన బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మార్కెట్‌లో ఓ మహిళ కూరగాయలు విక్రయిస్తూ జీవనం కొనసాగిస్తోంది. అయితే శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మహిళ వద్ద కూరగాయలు కొనుగోలు చేశారు. ఇక రూ. 200 నోట్లు నాలుగు చొప్పున ఆమెకు చెల్లించారు. ఆ తర్వాత ఆమె సరుకులు కొనేందుకు అక్కడే ఉన్న ఓ హెూల్ సేల్ షాపుకు వెళ్లింది. సరుకులు కొన్న తర్వాత పైసలు ఇవ్వగా.. రూ. 200 నోట్లు నకిలీవని తేలింది. నాలుగింటిలో మూడు నోట్లు సేమ్ సీరియల్ నంబర్‌ను కలిగి ఉన్నాయని హెూల్ సేల్ షాపు యజమాని మహిళకు చెప్పాడు. దీంతో లబోదిబోమంటూ.. బాధిత మహిళ దుబ్బాక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మార్కెట్‌లో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. దొంగ నోట్ల వ్యాపారం చేస్తున్న వారిని తర్వలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

వీరభద్రా శరణు శరణు..!
క్షేత్రపాలకుడికి విశేష అర్చనలు..!

శ్రీశైలం:అమావాస్య సందర్భంగా శ్రీశైలం క్షేత్రపాలకుడైన బయలు వీరభద్రస్వామి వారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. మంగళ వారం, అమావాస్య రోజుల్లో విశేష అర్చనలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. భక్తులు పరోక్ష సేవలో పాల్గొనేందుకు దేవస్థానం అవకాశం కల్పిం చింది. ఈ పరోక్ష సేవలు 30 మంది భక్తులు విశేష పూజ జరిపించుకున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, పశ్చిమ బెంగాల్‌తో పాటు పలు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు పూజలు చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదట మహాగణపతి పూజ నిర్వహించారు. పంచామృతాల తోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం చేశారు. ఈ స్వామి ఆరాధనతో గ్రహదోషాలు, అరిష్టాలు తొలగిపోతాయని.. ఎంత క్లిష్ట సమస్యలైనా పరిష్కారమవుతాయని.. సర్వకార్యానుకూలత లభించి అభీష్టం నెరవేరుతుందని పండితులు పేర్కొంటున్నారు. పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు భక్తులకు వివరించనున్నట్లు తెలిపింది. శ్రీశైలం టీవీ, యూట్యూబ్ ద్వారా కార్యక్రమాన్ని వీక్షించవచ్చని తెలిపింది. పరోక్ష సేవలో పాల్గొనాలనుకునే భక్తులు 8333901351/52 /53 నంబర్లలో సంపద్రించాలని కోరారు. కార్యక్రమంలో ఈవో ఎం శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No. 9553 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Santosh Nagar Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Mir Askari Hussain Baquri
H.No: 23-1-286 Kotla Alijha, Charminar, Hyderabad Jubilee, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Santosh Nagar** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9553 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No. 9555 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Santosh Nagar Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Mohammad Sameer
H.No: 22-4-263/2 Kotla Alijah, Charminar, Yakutpura, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Santosh Nagar** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9555 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No. 9554 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Santosh Nagar Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Syed Wahed Ali
H.No: 18-8-239/A/6, Riyasathnagar Moinbagh, Saidabad [Po], Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Santosh Nagar** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9554 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No. 9556 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Santosh Nagar Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Kurakula Sai Kumar
H.No: 23-5-789/A Nagul Chinta, Laldarwaza, Falaknuma, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Santosh Nagar** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9556 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No. 9546 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Santosh Nagar Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Nainoil Anil Plot No 38 Fno 301 Adarsh Residency, V T Colony Lalitha Nagar, Jillellaguda, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Santosh Nagar** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9546 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No. 9548 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Santosh Nagar Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Nenavath Venkat Das
H.No: 18-8-412/A/9, Lalithabagh Uppuguda, Uppuguda, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Santosh Nagar** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9548 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No. 9545 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Santosh Nagar Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Islavath Naresh
H.No: 4-84, K N Nagar Jilleguda, Jillellaguda, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Santosh Nagar** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9545 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No. 9544 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Santosh Nagar Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
D Rahul
H.No: 18-1-337/A/1/9, Rajiv Gandhi Nagar, Uppuguda, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Santosh Nagar** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9544 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9592 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Shivam Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Syed Azam Hussaini
H.No: 2-3-604, Patel Nagar Amberpet, Amberpet, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Shivam** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9592 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9593 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Shivam Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Pagidimarri Sunanda
H.No: 2-3-475/1 Raghunath Nagar, Amberpet, Hyderabad ... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Shivam** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9593 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

అధ్వాన స్థితిలో చెన్నాపురం వికలాంగుల కాలనీ రోడ్డు

పట్టించుకోని అధికారులు
తీరని బాటసారుల కష్టాలు

జవహర్‌నగర్ సెప్టెంబర్ 21 (నినాదం): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ చెన్నాపురం రహదారి ప్రయాణం ఇప్పుడు ప్రయాణికులకు నిత్య నరకంగా మారింది. వర్షాల కారణంగా రహదారి మొత్తం దెబ్బతిని గుంతలు, చెత్త, కాలుష్యపు నీటితో నిండిపోయింది. ఈ రహదారిపై ప్రతిరోజూ వికలాంగులు, వృద్ధులు, చిన్నారులు, స్కూల్ బస్సులు ప్రయాణిస్తున్నా, రహదారి దుస్థితిని పట్టించుకునే వారే కరువయ్యారు. చెత్త మురుగునీరు, గుంతలు కారణంగా ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటికే పత్రికల్లో ఎన్నోసార్లు కథనాలు వచ్చినా మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది. రహదారి పక్కనే చెత్త గుట్టలు పేరుకుపోవడం, మురుగు కాల్వలు వీధి మీదికి రావడం స్థానికులకు నరకయాతనలా మారింది. పైగా వీధిలైట్లు కూడా లేవు. స్కూల్ పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఈ దారిలో వెళ్ళడం చాలా ప్రమాదకరంగా తమ ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది ? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు చెన్నాపురం నుండి వికలాంగుల కాలనీ నుండి వెళ్లే రహదారి తక్షణ మరమ్మత్తు పనులు చేపట్టి, మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీవాసులు, వికలాంగుల కాలనీ వాసులు, తమ గోడును మీడియా ముందు వెళ్ళబోసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన తక్షణం మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

విరించి ఆసుపత్రిలో ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ

మాధవిలత కొంపెల్ల

హైదరాబాద్, సెప్టెంబర్ 21(నినాదం): హైదరాబాద్ నగరంలోని ప్రఖ్యాత విరించి ఆసుపత్రి, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులకనుగుణంగా ఒక ప్రత్యేకమైన ఆరోగ్య వెసులుబాటును అందుబాటులోకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లు తెలిసింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్) వెసులుబాటును మాధవిలత కొంపిల్ల ఈ రోజు ప్రారంభించారు. వార్షిక ఆదాయం ?8 లక్షల కంటే తక్కువ కలిగిన కుటుంబాలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలను చౌకగా అందించడమే ఈ వెసులుబాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. అసుపత్రి అవుట్ పేషెంట్ యొక్క అన్ని సేవలలో 80% వరకు రాయితీతో కన్సల్టేషన్స్ మరియు పరీక్షలు అందించబడతాయనీ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి ప్రభుత్వ పథకాలకు అర్హత లేని కుటుంబాలు మరియు ఇన్సూరెన్స్ లేని వారు ఈ వెసులుబాటు ద్వారా ఆరోగ్య సేవలు పొందవచ్చుననీ ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది.

ఈ సందర్భంగా మాధవిలత కొంపెల్ల మాట్లాడుతూ.. ఆరోగ్యం అనేది ప్రతిఒక్కరి మౌలిక హక్కు అని అన్నారు. ఆధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విరించి ఆసుపత్రి అనేక కుటుంబాలకు వైద్య సేవలు అందించడమే కాకుండా సామాజిక సమానత్వం మరియు వైద్య సేవలపై ప్రజలకు విశ్వాశాన్ని పెంపొందిస్తున్నదన్నారు. ఈ వెసులుబాటు ద్వారా పరీక్షలు, కన్సల్టేషన్లు, మరియు ఔషధాలు నిర్ధారించిన రాయితీతో, అందుబాటు ధరకే అందించడం జరుగుతుందన్నారు. "హెల్త్ కేర్ ఫర్ ఆల్" అనే నినాదంతో ముందుకు సాగుతున్న విరించి ఆసుపత్రి, ఇప్పుడు ఈ ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ ప్రారంభంతో తన తాదాత్యంతో కూడిన వైద్య సేవలను అందరికి అందుబాటులోకి తీసుకొస్తున్నదన్నారు. ప్రైవేట్ ఆరోగ్య రంగంలో ఇది ఒక కొత్త ప్రమాణంగా నిలుస్తుందన్నారు. అంతేకాకుండా, ఆసుపత్రి యాజమాన్యం నిరంతరం అభిప్రాయ సేకరణ మరియు చికిత్సా ఫలితాలను పరిశీలిస్తూ ఈ ప్రణాళికను మరింత సమర్థవంతంగా మారడానికి కట్టుబడి ఉందన్నారు. దీని లక్ష్యం కేవలం చికిత్స అందించడమే కాకుండా పేద మరియు వెనుకబడిన వర్గాలకు దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని అందించడంగా ముందంజ వేస్తుందన్నారు. ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ ప్రారంభం విరించి ఆసుపత్రి చేపట్టిన సామాజిక బాధ్యతలో మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎవరి చికిత్సకు అడ్డంకిగా మారకుండా చేయడమే ఆసుపత్రి యొక్క నిజమైన ప్రతిజ్ఞ అని ఈ కొత్త ఈడబ్ల్యూఎస్ ఫెసిలిటీ మరోసారి నిరూపిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య సేవలు పొందవచ్చని తెలిపారు.

ఊర్లకు వెళ్తే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

అదనపు గస్తీ...
నిరంతర నిఘా కొనసాగిస్తున్నాం
ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): దసరా పండుగ సమయానికి విద్యార్థులకు సెలవులు రావడంతో జిల్లా ప్రజలు గ్రామాలకు, ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఇలాంటి వేళల్లో చోరీలు, దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజల భద్రత కొరకు పోలీసులు అదనపు గస్తీ ఏర్పాటు చేసి, క్రైమ్ విభాగం ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, చెరువులు, బావులు దగ్గర చిన్నారులు ఆడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. దొంగతనాల నివారణకు కాలనీలు, గ్రామాల్లో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు పోలీసులకు సహకారం అందించాలని. ప్రజల అప్రమత్తతతోనే సమాజంలో సుఖశాంతులు, భద్రతలు కొనసాగుతాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఊళ్ళకు వెళ్ళే వారికి పోలీసుల సూచనలు..

- ఇళ్ల పరిసరాలు, కాలనీలు, షాపింగ్ మాళ్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.
- ఊరికి వెళ్లే వారు తమ పొరుగు వారికి మరియు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- ఇళ్ళు లాక్ వేసేటప్పుడు బీరువా తాళాలు ఇంట్లో వదిలి పెట్టరాదు.
- తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఒక గదిలో లైటు వేసి ఉంచితే ఇల్లు ఖాళీగా లేదని భావిస్తారు.
- ఎక్కువ రోజులు విహారయాత్రలో ఉండే వారు పేపర్, పాల డెలివరీ ఆపనివ్వాలి.
- వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి.
- వీధి లేదా బాహ్య ప్రాంగణంలో కాకుండా ఇంటి పరిధిలోనే వాహనాలు నిలిపివేయాలి.
- విలువైన బంగారాన్ని, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి. లేకపోతే వెంట తీసుకెళ్ళడం మంచిది.
- ప్రయాణంలో బ్యాగులు ఎప్పుడూ దగ్గరలోనే ఉంచుకోవాలిబీ బస్సుల్లో పెట్టి నిర్లక్ష్యం చేయరాదు.
- అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనించిన వెంటనే 100 లేదా భూపాలపల్లి పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712658159కు సమాచారం ఇవ్వాలి.

గురువులను సన్మానించిన విద్యార్థులు

కోదాడ, సెప్టెంబర్ 21 (నినాదం): ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా మునగాల మోడల్ స్కూల్ విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రాజుల లక్ష్మీనారాయణ, పీర్ సాహెబ్‌ను పూర్వ విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మధు, సంపత్, సందీప్, సందీప్, అనూష, శాలిని, ఉన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

కోదాడ, సెప్టెంబర్ 21(నినాదం): తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను అనంతగిరి మండల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ... అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు అందరూ కలిసి ఆడే గొప్ప పండుగ బతుకమ్మ అని, దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు.

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (నినాదం) :

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9608 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9611 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Vanasthalipuram Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Dharmender
H.No: 13-3-732 Laxmi Nagar, Asifnagar, Mangalhat, Hyderabad
... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9611 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9613 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Vanasthalipuram Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Vamshi Ganesh
H.No: 10-3-60, Kameshwar Rao Colony, Saroor Nagar, Hyderabad
... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9613 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9612 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Vanasthalipuram Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Kathi Nagaraju
Pno 15, Bhavani Nagar Mansoorabad, L B Nagar, Hyderabad
... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9612 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9615 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Vanasthalipuram Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Juluri Mahesh P No 38, R No 11, Padmavathi Nagar Colony, Hasthinapuram, Vanastalipuam, Hyderabad
... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9615 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9625 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Vanasthalipuram Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Chitrapu Srinu Pno 732, Vaidehi Nagar, Vanastalipuam, Hyderabad
... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9625 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9626 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Vanasthalipuram Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Malgam Bala Goud Pno 01, Hastinapuram East, Bairamalguda Saroor Nagar, Hyderabad
... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9626 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9628 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Vanasthalipuram Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
Bodige Erani Babu
H.No: 1-18, Anajpur, Rangareddi
... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9628 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice and post the above said Arbitration Case on **07.10.2025** for your appearance before the Arbitration Tribunal at **DHARAYATHI AM&C CENTER (DAMC) Flat No. 23, 2nd floor, Rahul Towers, Adjacent Narayanaguda Metro Station, Narayanaguda, Hyderabad - 500 029** in person or by a counsel at **11:00 Am TO 2:00 Pm**., failing which the said Arbitration Case will be heard and determined in your absence.

(By Order of the Arbitration Tribunal)
M/s. DHARAYATHI AM&C CENTER(DAMC)

BEFORE SRI. G.RAVINDER Sr.Civil Judge (Retd) THE ARBITRATOR CONSTITUTED DHARAYATHI ARBITRATION, MEDIATION & CONCILIATION CENTRE(DAMC) AT: HYDERABAD
ARBITRATION CASE No.9616 / 2025
Between:
M/s.Shriram Finance Ltd.,Vanasthalipuram Rep.by its Branch Manager cum Authorized Signatory ... Claimant
D Vijay Kumar H.No: S2 C- 37, Sachivalaya Nagar, Vanastalipuam, Hyderabad
... Respondents

NOTICE

Take notice that the Claimant **M/s.Shriram Finance Ltd., Vanasthalipuram** Rep.by its Branch Manager cum Authorized Signatory filed Arbitration Case No.**9616 / 2025** against you. And the Learned Arbitrator is pleased to issue the notice

ఎడిటోరియల్

బహుముఖ ప్రజ్ఞాశాలి
బాపిరాజు

నేడు అడివి బాపిరాజు వర్ధంతి

అడివి బాపిరాజు (అక్టోబరు 8, 1895 – సెప్టెంబరు 22, 1952) బహు ముఖ ప్రజ్ఞా శాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కళాకారుడు, నవలాకారుడు, కవి, కథకుడు, గాయకుడు, నాటక కర్త. చిత్ర లేఖకుడు, కళా దర్శకుడు, జర్నలిస్ట్, న్యాయవాది. చిన్నతనం నుంచే సాహిత్యంపై ఆసక్తి చూపేవాడు. బాపిరాజు పశ్చిమ గోదావరి జిల్లా లోని భీమవరంలో అక్టోబర్ 8, 1895 న ఒక నియోగి బ్రాహ్మణ కుటుంబములో కృష్ణయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించాడు. భీమవరం హైస్కూలులో చదివి, రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ లో బి.ఏ చదివి, మద్రాస్ లా కాలేజ్ లో బి.ఎల్ పట్టం పొంది, కొంతకాలం న్యాయవాద వృత్తి నిర్వహించిన తరువాత తన ఇతర వ్యాసంగాలలో కృషిని సాగించడానికి ఆ పనిని విరమించాడు. 1922 లో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని అరెస్టయినాడు. తన జైలు జీవితానుభవాలను తొలకరి అనే నవలలో పొందుపరచాడు. చిత్రకళా విద్యార్థిగా ఆంధ్ర జాతీయ కళాశాలలో ప్రమోదకుమార ఛటోపాధ్యాయ శిష్యత్వం పొందాడు. తెలుగు దినపత్రిక మీజాన్ సంపాదకునిగా పనిచేశాడు. తరువాత విజయవాడ ఆకాశవాణి రేడియో కేంద్రంలో సలహాదారునిగా ఉన్నాడు. 'నవ్య సాహిత్య పరిషత్' స్థాపించినవారిలో బాపిరాజు ఒకడు. చిత్రకళను నేర్పడానికి గుంటూరులో ఒక ఫౌండేషన్ ప్రారంభించాడు. భీమవరంలో న్యాయవాద వృత్తి చేస్తూ నారాయణరావు అనే సాంఘిక నవల రాశాడు. ఈ నవలకు ఆంధ్రవిశ్వకళా పరిషత్తు వారి బహుమతి లభించింది. 1934 నుంచి 1939 వరకు బందరు జాతీయ కళాశాల ప్రధానాచార్యుడిగా పనిచేశాడు. అదే సమయంలో కథలు రాశాడు. 1939 లో సినీరంగ ప్రవేశం చేసి అనసూయ, ధ్రువ విజయం, మీరాబాయి లాంటి సినిమాలకు కళాదర్శకత్వం చేశాడు. 1944 నుంచి 1947 వరకు హైదరాబాదు నుండి వెలువడే మీజాన్ పత్రికకు సంపాదకత్వం వహించాడు. ఆ సమయంలో తుఫాను, గోన గన్నారెడ్డి, కోనంగి నవలలు రచించాడు. అడవి బాపిరాజు రచన లలో ఆధునిక తెలంగాణ ప్రాంతాలుగా పరిగణనకు గురవుతున్న ప్రాంతాలు అధికంగా ఆయన చారిత్రక నవల 'గోనగన్నారెడ్డి' లో, కథలు 'నేల', 'వడగళ్ళు' 'బండరాళ్ళ' లోనూ కనిపిస్తాయి. అడవి బాపిరాజు 'మీజాన్' పత్రిక సంపాదకుడిగా హైదరా బాదులో నివసించడం వల్ల ఆయన కథలలో హైదరా బాదు పరిసర ప్రాంతాలు అధికంగా ప్రదర్శితమ య్యాయి. ఈ సమయంలో ఆయన తెలంగాణ ప్రాంత ప్రజల మన స్తత్వాలను, జీవన విధానాన్ని, వారి కష్టాల స్వరూపాన్ని ఆకళింపు చేసుకున్నారు.తెలుగు దేశమంతటా విస్త తంగా ప్రచారంలోనున్న "బావా బావా పన్నీరు" పాట ఈయన ప్రాసిందే. ఒకనాడు ఆకాశవాణి కేంద్రం ద్వారా తరుచుగా వినిపించిన పాడకే నా రాణి, బాలవే నీవేపు డూ పాటలను ప్రసిద్ధ గాయకుడు ఎమ్మెస్ రామారావు పాడి రికార్డు చేశారు. ఇలాంటి పాటలు బహుళ ప్రాచుర్యం పొందాయి. సన్నిహితులు, సమకాలీన సాహితీ వేత్తలు ఆయన్ని ముద్దుగా "బాపి బావ" అని పిలిచేవారు. 1934లో ఆంధ్ర విశ్వకళా పరిషత్ నిర్వహించిన నవలా పోటీలో 'నారాయణరావు' నవలకు కవి సామ్రాట్ విశ్వనాథ "వేయి పడగలు"తో పాటు ప్రథమ బహుమతి లభించడం విశేషం. ఆయన చిత్రించిన చిత్రాలలో సముద్ర గుప్తుడు, తిక్కన ప్రసిద్ధమ య్యాయి. విశ్వనాథ సత్యనారాయణ గేయ సంపుటి కిన్నెరసాని పాటలు బాపిరాజు చిత్రాలతో వెలువడింది. బాపిరాజు చిత్రించిన శబ్ద బ్రహ్మ అనే చిత్రం డెన్మార్కు ప్రదర్శనశాలలో ఉంది. భాగవత పురుషుడు, ఆనంద తాండవం మొదలగు చిత్రాలు తిరువాన్?కూరు మ్యూజియంలో ఉన్నాయి. 1951లో అప్పటి మద్రాసు ప్రభుత్వం కోరికపై సింహళంలోని సీగిరియా కుడ్య చిత్రాల ప్రతికృతులను చిత్రించారు. సెప్టెంబరు 22, 1952 న బాపిరాజు మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

నవదుర్గల ప్రత్యేకతలు

శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాత ఆరాధన అనాదిగా ఆచరణలో ఉంది. దేవీ భాగవతం, దుర్గ సప్తశతి, మార్కండేయ పురాణంలో దుర్గాదేవి మహాత్మ్యం వర్ణించ బడింది. "ప్రథమం శైలపుత్రి ద్వితీయం బ్రహ్మచారిణీ! తృతీయం చంద్ర ఘంటేతి కూష్మాండేతి చతుర్థకమ్! పంచమం స్కంద మాతేతి షష్ఠం కాత్యాయనీతి చ! సప్తమం కాళ రాత్రీతి మహా గౌరీతి చాష్టకమ్! నవమం సిద్ధిధాత్రీచ నవ దుర్గా: ప్రకీర్తితా! ఉక్తాన్యేతాని నామాని బ్రాహ్మణ ఇవ మహాత్మా!! దేవిని తొమ్మిది అవతారాలు తొమ్మిది దినాలు రూపానికి తగిన అలంకారాలతో, ఆయుధాలతో నవ దుర్గలుగా ప్రత్యేకంగా పూజించడం సంప్రదాయం. మొదటి రోజున "శైలపుత్రి" దుర్గ... నంది తన వాహనంగా కుడిచేత త్రిశూలాన్ని, ఎడమ చేత పద్మ పుష్పాన్ని ధరించి దర్శనమిస్తుంది. రెండో రోజు "బ్రహ్మచా రిణి"గా దేవి తపో దీక్షాధారిణిగా కన్పిస్తుంది. కుడిచేత రుద్రాక్షమాల ఎడమ చేత కమండలం ధరించి ఉంటుంది. మూడో రోజున దేవి చంద్రఘంట"గా పిలువ బడుతుంది. ఈరూపంలో దేవి దశహస్తాలతో, పది చేతులలో పది ఆయుధాలు, సింహ వాహనారూఢమై ఉంటుంది. షోడశ కళల చంద్రుని రూపం. ఈ దినాన ఘంట రూపంలో కన్పిస్తుంది. నాలుగో రోజున "కూష్మాండ దేవి"గా కొలుస్తారు. సృష్టికి మూలమై చిద్విలాసంతో సృజించినది కావున వర్తుల విశ్వాన్ని కూష్మాండం, గుమ్మడి కాయతో పోలుస్తూ, కూష్మాండగా వ్యవహరిస్తారు. ఎనిమిది చేతులు కలిగి ఉండే రూపమై నందున "అష్టభుజ" అని కూడా అంటారు. ఏడు చేతుల్లోనూ వరుసగా విల్లు, బాణం, పద్మపుష్పం, అమృతకలశం, చక్రం గద ధరించి, ఎనిమిదో చేతిలో రుద్రాక్షలతో దర్శనమిస్తుంది. ఈదేవికి కూష్మాండం బలికి ప్రముఖ స్థానమై, ప్రీతికరమైనది ఐదవ రోజున "స్కందమాత"గా దేవి లోకి ఖ్యాతి చెందింది. కార్తికేయుని తల్లిగా నాలుగు చేతులతో, ఊర్ధ్వ దక్షిణ హస్తంలో స్కంద బాలుడిని, అధో దక్షిణ హస్తంలో పద్మాన్ని, ఊర్ధ్వ వామ హస్తంలో ఆశీర్వాద ముద్రను, అధో దక్షిణ హస్తంలో పద్మాన్ని ధరించి, పద్మంపై కూర్చుని ఉంటుంది. అందుకే "పద్మాసనం"గాపిలుస్తారు. సింహ వాహనగా దర్శనమిస్తుంది. ఆరవ రూపంకాత్యాయని" బంగారు ఛాయతో తళుకులీను తుంటుంది. కుడిచేయి ధైర్య స్థైర్యాలను కలిగించే రీతిలో ఉంటుంది. దిగువనున్న చేయి వరదాయిని ముద్రలో, ఎడమ వైపున ఉన్న పై చేయి ఖడ్గం, దిగువనున్న చేతిలో పద్మం ధరించి, సింహ వాహనయై దర్శనమిస్తుంది. దుర్గాదేవి ఏడో రూపం "కాళరాత్రి" నల్లగా, జుట్టు విరబోసుకుని, మెరుపుల కాంతులు వెదజల్లే గళముతో త్రినేత్ర పై, నిప్పులు కక్కుతూ, జ్వాజ్వాల్య మానంగా గార్ధభ
వాహనాసీనయై, చతుర్భుజాలతో దర్శనమిస్తుంది. కుడివైపు ఒకచేత అభయంకర ముద్ర, మరొక చేత తేజోపరాక్రమ దాయిని ముద్ర, ఎడమ వైపున పైచేత ఇనుప ఛురిక, మరొకచేత కొడవలి ధరించి భయానక కాళరాత్రి రూపేణ చెడుని ధ్వంసించే విలయ కారిణి ఈ మహిమాన్విత మూర్తి. ఎనిమిదవ రూపంలో "మహాగౌరి"గా ధవళ ధావళ్య విలాసినిగా దేవి ప్రశాంతత, పరి శుద్ధతకు ప్రతీకగా, శ్వేత వస్త్రాంబర ధారిణియై నంది వాహనంగా, కుడివైపు పైచేత సర్వభయ హారిణి దిగువ చేత త్రిశూల ధారిణిగా ముద్రలు కన్పిస్తుంటే, ఎడమ వైపున ఢమరుకం పైచేత, దిగువ చేత వరదాయిని ముద్రతో దేవి దర్శనమిస్తుంది. తొమ్మిదవ దినాన మహార్నవమి నాడు నవదుర్గలలో చివరి రూపమైన "సిద్ధిదాత్రి"గా– విజయాన్ని సిద్ధింప చేసే శక్తిశాలినిగా, అష్టసిద్ధులూ ప్రసాదించే సర్వశక్తిమయీ, సాక్షాత్తూ శివుని సాయుజ్యం ప్రసాదించ గలిగిన ఆదిశక్తిగా పూజలందుకునే తల్లి సిద్ధిదాత్రి. కుడివైపు పైచేతిలో ముద్గలం, దిగువ చేతిలో చక్రం, ఎడమవైపు పైచేతిలో పద్మం, దిగువ చేతిలో శంఖం ధరించి, ఈ దేవి ఒక దశలో పద్మాసనం, మరో దశలో సింహవాహినిగా దర్శనమిస్తుంది. కొన్ని ప్రదేశాలలో పార్వతీదేవిని కనకదుర్గగా, అన్నపూర్ణగా, మహాలక్ష్మిగా, గాయత్రిగా, బాలా త్రిపుర సుందరిగా, రాజరాజేశ్వరిగా, మహిషాసుర మర్దినిగా ఆరాధిస్తారు..

– రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ప్రేమనే ఔషధంగా అందించలేమా !



12 ఏండ్ల కెనెడియన్ చిన్నారి 'మిలిండా రోజ్' రక్త క్యాన్సర్ బారిన పడింది. క్యాన్సర్ రోగిగా కూడా అత్యంత ధైర్యంతో వ్యాధిని ఎదిరిస్తూ, క్యాన్సర్ రోగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి కవితలు, ఉత్తరాలు రాస్తూ ఉండేది. ఈ చిన్నారి చూపిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రేమ, కరుణ, సంఘీభావాలను గుర్తించిన ప్రపంచ పౌర సమాజం ప్రతి ఏట 22 సెప్టెంబర్ రోజున "ప్రపంచ రోజ్ దినం" లేదా "ప్రపంచ క్యాన్సర్ రోగుల సంక్షేమ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.రోజ్ పూలు ప్రేమకు, ఆప్యాయతకు చిహ్నంగా నిలుస్తాయి. క్యాన్సర్ రోగుల్లో ఆశావహ దృక్పథం, రోగాన్ని జయించగలమని నమ్మకాలను పెంచడానికి, ఈ ప్రమాదకర వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి ప్రపంచ రోజ్ దినం వేదికలు ఏఎ యోగపడుతున్నాయి. ప్రతి క్యాన్సర్ రోగి అనుభవ ప్రయాణం వేరుగా ఉన్నప్పటికీ ఆ రోగులు లేదా కుటుంబాలు పడే మనో వేదన మాత్రం ఒకే విధంగా ఉంటుంది. క్యాన్సర్ వ్యాధిని జయించిన వీరుల అనుభవాలను వివరించడం, దయ-కరుణ వర్షాలను కురిపించడం, రోగాన్ని జయించవచ్చనే భావనను వ్యాప్తి చేయడం, చికిత్సలో మెలకువలు పాటించడం, సహానుభూతితో అర్థం చేసుకోవడం లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

అతి ప్రమాదకర వ్యాధిగా క్యాన్సర్ :

ఖచ్చితమైన చికిత్స అందుబాటులో లేని కారణంగా క్యాన్సర్ వ్యాధితో పెద్ద సంఖ్యలో రోగులు మరణించడం ఒక ప్రపంచ ప్రజారోగ్య సమస్యగా మారింది. శరీరంలోని ఏ భాగానికి చెందిన కణజాలమైనా నియంత్రణ లేకుండా అపరిమితంగా పెరగడంతో ట్యూమర్స్ ఏర్పడడంతో పాటు ఇతర శరీర కణజాలాలు కూడా విధ్వంసం చేయబడడాన్ని క్యాన్సర్ అని అర్థం చేసుకోవాలి. నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల్లో గుండె జబ్బుల (63.3 శాతం) తర్వాత 2వ అత్యధిక మరణాలకు కారణం అవుతున్న క్యాన్సర్ (18.1 శాతం) ఒక ప్రపంచ స్థాయి సమస్యగా గుర్తించ బడింది. అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో దిన దినం పెరుగుతున్న క్యాన్సర్ కేసులు మన ప్రజారోగ్య విభాగాలకు సవాళుగా నిలుస్తున్నాయి. క్యాన్సర్లలో వందకు పైగా రకాలు ఉన్నప్పటికీ ఊపిరితిత్తులు, రొమ్ము, గర్భాశయ, ప్రోస్టేట్, చర్మం, జీర్ణనాళ క్యాన్సర్లు అతి ముఖ్యమైనవి. మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తే, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా నమోదు అవుతున్నాయి.ఊపిరితిత్తుల క్యాన్సర్ మహిళలు, పురుషుల్లో కూడా ఎక్కువగానే కనిపిస్తుంది. పిల్లల్లో (బాలలు, బాలికలు) లింఫోయిడ్ ల్యుకేమియా(రక్త) క్యాన్సర్ అధికంగా కనిపిస్తున్నది.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంక్షేమ దినం:

ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి, నివారణ మార్గాలు, చికిత్స మార్గాలు, రోగ లక్షణాలు లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏట 04 ఏప్రిల్ రోజున "ప్రపంచ క్యాన్సర్ దినం" నిర్వహించుట2000 సంవత్సరం నుంచి ప్రారంభం అయ్యింది. ఈ దినం ఇతివృత్తంగా "యునైటెడ్ బై యూనిక్(ప్రత్యేకమైన ఐక్యతతో క్యాన్సర్ కట్టడి పోరాటం)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ క్యాన్సర్ రోగుల సంక్షేమ దినం వేదికగా క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడడం, రోగుల పట్ల ప్రేమ, ఆప్యాయతలను చూపడం, క్యాన్సర్ రోగాన్ని తొలి దశలో గుర్తించి వైద్య చికిత్సలు పొందడం, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు లాంటి అంశాలను ప్రపంచ మానవాళికి చేర్చడానికి విశ్వ వ్యాప్తంగా ఐక్య పోరాటం చేయడమే ఉత్తమ మార్గమని నిర్ణయించడం సముచితంగా ఉన్నది.

క్యాన్సర్ కారణాలు, రోగ లక్షణాలు, చికిత్స మార్గాలు:

క్యాన్సర్ వ్యాధి రావడానికి ముఖ్య కారణాలుగా జన్యు మార్పులు, అనువంశిక మార్గాలు, పొర తాగడం, అధిక ఆల్కహాల్ సేవనం, స్థూలకాయం, పర్యావరణ కాలుష్యం, ప్రమాదకర రసాయనాలతో పని చేయడం, రేడియోషన్‌కు గురి కావడం, ప్రాసెస్డ్ ఫుడ్, శారీరక వ్యాయామం కొరవడడం, నిశ్చల జీవనశైలి, ఆలస్యంగా గుర్తించడం, అవగాహన లోపం, పేదరికం, సూర్యకిరణాల్లో అతినీల లోహిత కిరణాలకు గురి కావడం లాంటివి పేర్కొనబడినవి. క్యాన్సర్ వ్యాధి రోగ లక్షణాల్లో గడ్డలు లేదా ట్యూమర్స్ ఏర్పడడం, బరువు తగ్గడం, రక్తస్రావం కలగడం, అలసట, చర్మ మార్పులు, దగ్గు, మలబద్ధకం, మింగడంలో అసౌకర్యం, గురక, అజీర్ణం, జ్వరం, రక్తహీనత, సంతానోత్పత్తి సమస్యలు, చమట పట్టడం, దురలవాట్లు, కుటుంబ చరిత్ర, నిరక్షరాస్యత లాంటివి వస్తాయి. క్యాన్సర్ నిర్ధారణలో రక్త పరీక్షలు, ఇమేజింగ్ పరీక్షలు, ఎండోస్కోపీ లాంటివి వినియోగించబడుతున్నాయి. క్యాన్సర్ చికిత్సలో సర్జరీ, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యూనోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ లాంటి విధానాలు అందుబాటులో ఉన్నాయి.

క్యాన్సర్ నివారణ మార్గాలు లేదా తీసుకోవలసిన జాగ్రత్తలు :

క్యాన్సర్ రాకుండా చూసుకోవలసి జాగ్రత్తల్లో పోషకాహారం తీసుకోవడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం, శరీర బరువు నియంత్రణలో ఉంచుకోవడం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండడం, పొగాకు ఉత్పత్తులకు చరమగీతం పాడడం, శారీరక వ్యాయామం, టీకాలు తీసుకోవడం, ఇన్‌ఫెక్షన్ కాకుండా చూసుకోవడం, చురుకైన దిన చర్య పాటించడం, క్యాన్సర్ రిస్కులకు దూరంగా ఉండడం, సూర్యుడి అతినీలలోహిత కిరణాలు సోకకుండా జాగ్రత్త పడడం లాంటివి తప్పనిసరిగా పాటించాలి.

భారత్‌లో కోరలు చాస్తున్న క్యాన్సర్ భూతం:

భారత్‌లో క్యాన్సర్ వ్యాధి 12 శాతం నుంచి 18 శాతం వరకు పెరగడం గమనించారు. మన దేశంలో క్యాన్సర్ వ్యాధిని ముదిరిన తర్వాత గుర్తించడం జరుగుతున్నందున క్యాన్సర్ కారణ మరణాలు అధికంగా నమోదు అవుతున్నాయి. భారతీయుల జీవిత కాలంలో ప్రతి 9 మందిలో ఒక్కరికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. క్యాన్సర్ భూతం కోరలు చాచడంతో భారత వైద్య ఆరోగ్య శాఖకు సవాళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. భారత్‌లో ఐదేళ్ల పాటు గర్భాశయ క్యాన్సర్ వ్యాధి చికిత్స రేటు 51.7 శాతం, రొమ్ము క్యాన్సర్ 66.4 శాతంగా నమోదు అవుతున్నది. అన్ని రకాల క్యాన్సర్లలో ఊపిరితిత్తులు, గర్భాశయ, పాంక్రియాటిక్ క్యాన్సర్లు అతి ప్రమాదకరమైనవిగా గుర్తించబడినవి.

క్యాన్సర్ రోగులకు చికిత్సలు చేస్తున్న ఆంకాలజీ వైద్యులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, ప్యాథాలజిస్టులు, ఆంకాలజీ నర్సుల సేవలకు కృతజ్ఞతలు తెలిపే సందర్భంగా కూడా ప్రపంచ క్యాన్సర్ దినం వేదికలు ఉపయోగపడాలి. నిరక్షరాస్యత, పేదరికం, పోషకాహారలోపం లాంటి కారణాలతో మన దేశంలో క్యాన్సర్ అతిగా ప్రబలుతున్నందున ప్రతి ఒక్కరు దీని పట్ల అవగాహన కలిగి ఉండడం, అవగాహన కల్పించడం నిరంతరం జరగాలి. క్యాన్సర్ రోగులు లేని భారతాన్ని నిర్మించే కృషి చేయాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

నా మదిలో మెదిలే చెలి

నిన్ను చూసిన క్షణం మదిలో మొదలైన ప్రేమ ప్రయాణం నీ దరి చేరేవరకు ఆగనంటుంది నా ఊహల ప్రపంచం

నా కనులు చూసిన నీ ముఖ అరవిందం నా తనువు చాలించే వరకు శాశ్వతంగా నిలిచిపోయే ఓ మధుర జ్ఞాపకం

నా మనసులో ఎన్నో ఆలోచనలు ఉన్నా నీకై చేసే ప్రేమ ఆలోచనలు అనంతం చెప్పలేని ఓ అద్భుతం

నా జీవితానికి దూరమైన నీ పరిచయం మళ్లీ ఎప్పుడు పలకరిస్తావని అవధులేని నా మది ఆరాటం

నేను ఒంటరిగా ఉన్న ప్రతి గడియ నీ జ్ఞాపకమై నా మదికి చేస్తున్న ఓ తీయని గాయం

నా జీవితకాలంతోపాటు మర్చిపోతానులే అనుకున్నా కానీ నా జీవితం అనే కాలంలో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రేమ కానుకని గుర్తించలేకపోయా

నా మది ఎన్నో సంఘర్షణాల కెరటం
అందులో నీ ప్రేమ తాలూకా సంఘర్షణలే అనేకం ఆ సంఘర్షణల ప్రతిరూపమే ఈ కవిత్వం

నీ ప్రేమ అనే కడలిలో మునిగిన నా మనసుకు తెలియని ఎన్నో విషయాలను నేర్పిన కార్యశాల అయింది మన ప్రేమగతం

నా కనులు ఎన్ని అందాలు చూసినా ఎన్ని పరిచయాలు నన్ను పలకరించిన నీ అందం గురించి నా మనసులో జనించే ప్రతి అక్షరం ఏదో చెప్పాలని ఆరాటపడుతుందనే నా సంతోషం

నా నుండి నువ్వు దూరమైన నీ పలకరింపు నాకు కరువైన నీ జ్ఞాపకాలతో నా జీవిత ప్రయాణం సాగుతుందనేది సత్యం

నీ ప్రేమ పొందలేకున్నా నిరంతరం నీ సంతోషాన్ని మనస్ఫూర్తిగా కోరుకునే ఓ ఆశాజీవికి సంకేతం నా జీవితం

నీ అందం చూసి నా కనులు మరవకుండా మురిసిపోయే రూపం నీ సొంతం
నీ మాటలు నాకు నేను గుర్తుచేసుకొని చిరునవ్వులతో సాగిపోయే నేస్తం

వంశీకృష్ణ గౌడ్ బండి
రంగయ్యపల్లి, రేగొండ
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9550837962

పది రోజుల పండగ దసరా

హిందువులకు అత్యంత ముఖ్యమైన శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ దసరా. శరదృతువు ఆరంభంలో జరుపు కుంటున్నందున శరన్నవరాత్రులంగా చండీ ఉత్సవాలు నిర్వహించుకోవడం అనాదిగా వస్తున్నది. ఆశ్వయుజ శుక్ల పాడ్యమి నుండి నవమి వరకు దేవీ నవరాత్రులు, పదవ రోజు విజయ దశమిని కలిపి దసరా అంటారు. దైత్య వంశంలో జన్మించిన "మహిషాసురుడు" మరణం లేని జీవితం కోసం మేరు పర్వత శిఖరం చేరి, బ్రహ్మ గురించి ఘోర తపస్సు చేయగా, సృష్టికర్త ప్రత్యక్షమై, వరం కోరుకొమ్మన్నపుడు, తనకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించమని కోరగా, జనన మరణాలు ప్రతి ప్రాణికి సహజ ధర్మాలని, ఇది ప్రకృతి విరుద్ధం కనుక మృత్యువుకు ఒక మార్గం వదిలిపెట్టి, మరే వరమైనా కోరుకొమ్మనగా, అందుకు మహిషాసురుడు ఆడది అబలయైనందున, పురుషుని చేతిలో మరణం సంభవించ కుండా వరం అనుగ్రహించమని ప్రార్థించి, అను గ్రహం పొందాడు. బ్రహ్మవరంతో బలగర్వితుడై, దేవ తలను యుద్ధంలో ఓడించి, ఇంద్ర పదవి చేపడతాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకోగా, మహిషునిపై వారికి కలిగిన క్రోధాగ్ని ప్రకాశవంత తేజంగా మారి, కేంద్రీకృతమై, ఒక స్త్రీ రూపు దాల్చింది. శివుని తేజం ముఖంగా, విష్ణు తేజం బాహువులుగా, బ్రహ్మ తేజం పాదములుగా అవతరించినది 18 బాహువుల మంగళమూర్తి. ఆమెకు శివుడు త్రిశూలాన్ని, విష్ణువు చక్రాన్ని, ఇంద్రుడు వజ్రాయుధాన్ని, వరుణుడు పాశాన్ని, బ్రహ్మ అక్షరమాల, కమండలము, హిమ వంతుడు సింహాన్ని వాహనంగా సమకూర్చారు. సర్వ దేవాతాయుధాలతో, దేవి మహిషునితో భీకర పోరు సల్పి, మహిషుని పక్షాన గల ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొద లైన వారిని హతమార్చి, అనంతరం మహిషి రూప అసురుని తొమ్మిది రోజులు పోరు సల్పి పదవరోజు
సంహరించినది. అప్పటి నుండి మహిషుని సంహరించిన దినం దసరా పర్వంగా జరుప బడుతున్నది. మహాలయ పక్షం యుద్ధ పక్షం కాగా, దేవాసుర యుద్ధంలో దేవతలు (ఆర్యులు) ఓడి తొమ్మిది దినాలు తమ ఇష్టదైవాలను ప్రార్థించారు. నవ రాత్రి పూజ వల్ల ఆర్యులందరికీ విజయ దశమి నాటికి గొప్ప ఆవేశం వచ్చి, వారంతా తిరిగి ఏకమై ఉత్తరాషాఢ – శ్రవణా నక్షత్రాల మధ్య భాగాన అభిజిత్తున రాక్షసులపై దాడి చేసి పూర్తిగా ఓడించి, విజయం పొందిన దశమి విజయ దశమి అయింది. ప్రాచీన కాలం నుండీ ఆర్యులు విజయ దశమి పండుపగా జరుపు కున్నారు. ప్రధానంగా రాజులు విజయ యాత్ర కోసం "అగ్ని పూజ, గుర్రాలు, ఏనుగులు" మొదలైన వాటికి పూజలు చేయడాన్ని ఆచరించారు. సంబంధిత కొన్ని విశేషాలను కాళిదాసు రఘువంశం కావ్యంలో సూచించారు. "శతాగ్ని మధించుటకై , జమ్మికొమ్మ అవసరమైంది. అరణులలో అడుగు కర్ర జమ్మి కర్ర, పై కర్ర రావి కర్ర వాడారు. జమ్మిని స్త్రీ లింగంగా, రాగిణి పుంలింగంగా ఆర్యులు పేర్కొన్నారు. అగ్ని శమీ గర్భాన కలదని (శమీ గర్భాదగ్నిం మందతి) అని శ్రుతి వచనం. కనుకనే శమీ పూజ ప్రాధాన్యత ఏర్పడింది. విజయ దశమి నాడు శమీవృక్ష దర్శన సమయాన "శమీ శమయతే పాపం, శమీ శత్రు వినాశనం, అర్జు నస్య ధనుర్ధారీ, రామస్య ప్రియదర్శినీ" అనడాన్ని బట్టి రామార్జున గాధల సంబంధం స్పష్టం అవుతున్నది. రాముడు, రావణునిపై విజయం సాధించిన దినంగా, పాండవులు వనవాసం వెళుతూ, శమీవృక్షం పైనుండి తమ ఆయుధాలను తిరిగి పొందిన దినంగా, విజయ దశమి ప్రత్యేకత ఉంది. కృత యుగాన సుకేతుడు అనే రాజు తన జ్ఞాతులచే రాజ్య భ్రష్టుడై, భార్యతో కూడి అడవులలో సంచరిస్తుండగా, అంగీ రస ఋషి, ఆయనకు నవరాత్రి పూజా విధులను ఉపదేశించగా, మహర్షి ఉపదేశించిన విధంగా పూజలు చేసి, సుకేతుడు తిరిగి ఐశ్వర్యాలు పొందినట్లు ఐతి హాసికాధారం. దుర్గ, లక్ష్మి, సరస్వతి లో ఒక్కొక్క దేవిని మూడేసి దినాలు పూజించే ఆచారం ఉంది. తొమ్మిది రోజులు పూజించడానికి వీలు కాకుంటే మహా నవమి అని, సరస్వతి పూజా దినం అని ఆయుధ పూజ దినమని, మరునాడు విజయ దశమి జరుపుకోవడం సంప్రదాయ సిద్ధంగా వస్తున్నది.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

1857 తిరుగుబాటు – ఢిల్లీ పతనంతో
మొఘల్ అంత్యగీతం, స్వాతంత్ర్య స్వరం

1857 తిరుగుబాటు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక విప్లవాత్మక ఘట్టం. బ్రిటిష్ తూర్పు ఇండియా కంపెనీ పాలనలోని అన్యాయాలు, దోపిడీలు, మతపరమైన జోక్యాలు, రాజకీయ మోసాలు, ఆర్థిక దోపిడీలు కలసి ఈ తిరుగుబాటుకు బీజమయ్యాయి. సిపాయిలకు అందించిన కొత్త తుపాకీ గుళ్లలో పశువుల కొవ్వు వాడుతున్నారన్న వార్తలు మత విశ్వాసాలను దెబ్బతీయడంతో ఆగ్రహ జ్వాలలు అంటుకున్నాయి. లార్డ్ డల్హౌసీ అమలు చేసిన 'డాక్ట్రిన్ ఆఫ్ లాప్స్' విధానం వల్ల ఝాన్సీ, అవధ్, నాగ్‌పూర్ వంటి అనేక రాజ్యాలు గద్దెచ్యుతమవ్వగా స్థానిక పాలకులు అవమానితులయ్యారు. రైతులపై పెరిగిన పన్నులు, వాణిజ్య దోపిడీలు ప్రజలను ఆర్థికంగా దెబ్బతీశాయి. సైన్యంలో వివక్ష, స్థానిక సైనికుల అవమానకర పరిస్థితులు అసహనాన్ని పెంచాయి. ఈ నేపథ్యమే 1857 మే 10న మీరట్‌లో తిరుగుబాటుకు దారితీసింది. సిపాయిలు తిరుగుబాటు జెండా ఎగురవేసి ఢిల్లీ వైపు కదిలి, అక్కడికి చేరి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జఫర్‌ను తమ నాయకునిగా ప్రకటించారు. ఢిల్లీ తిరుగుబాటు కేంద్రంగా మారి దేశమంతా పోరాట జ్వాలలు వ్యాపించాయి. ఝాన్సీ రాణి లక్ష్మీబాయి, నానా సాహెబ్, తాంతియా తోపే, బేగం హజ్రత్ మహల్, కున్వర్ సింగ్ వంటి నేతలు వివిధ ప్రాంతాల్లో పోరాటానికి నాయకత్వం వహించారు.

ఢిల్లీ ముట్టడి మూడు నెలలపాటు సాగింది. జూన్ నుండి సెప్టెంబర్ వరకు కంపెనీ సైన్యం నగరాన్ని చుట్టుముట్టి దాడులు కొనసాగించింది. పంజాబ్ నుండి తీసుకు వచ్చిన యూరోపియన్ దళాలు, నిబద్ధతగల సైనికులు, ఆధునిక తుపాకుల సహాయంతో ముట్టడి తీవ్రతరమైంది. నగరంలో ఆహారం, నీరు, ఆయుధాల కొరత తిరుగుబాటు దారులను కుంగదీసింది. అయినప్పటికీ వారు వీధి యుద్ధాలు సాగించి, కంపెనీ దళాలకు గట్టి ప్రతిఘటన ఇచ్చారు. గణాంకాల ప్రకారం ఈ ముట్టడిలో ఇరువైపులా లక్షలాది ప్రాణాలు కోల్పోయాయి. ఢిల్లీలో సుమారు సలభై వేలమంది సైనికులు, పౌరులు ప్రాణాలు విడిచారని చరిత్రకారులు అంచనా వేస్తారు.

సెప్టెంబర్ 14న కంపెనీ సైన్యం కాశ్మీరీ గేట్ వద్ద గోడలను బీటలు చేసి నగరంలోకి చొరబడింది. తర్వాతి ఆరు రోజులు వీధి యుద్ధాలు సాగాయి. ప్రతి ఇంటి వద్ద తిరుగుబాటు దారులు ఎదురు దాడులు జరిపినా, చివరికి వారిని మట్టి కరిపించారు. సెప్టెంబర్ 20న ఢి

క్యాన్సర్ గురించి అవగాహన అవసరం

కాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు సెప్టెంబర్ 22 న ప్రపంచ క్యాన్సర్ రోగుల సంక్షేమ దినంగా జరుపుకుంటారు. 'ఇంటర్నేషనల్ యూనియన్ ఎగెనెస్ట్ క్యాన్సర్ సంస్థ ప్రజలలోకి క్యాన్సర్ అవగాహనను తీసుకెళ్లేందుకు కృషి ప్రారంభించింది. ఆ సంస్థలో మొత్తం 100 దేశాలు, క్యాన్సర్ వ్యాధి మీద యుద్ధం చేస్తున్న 350 సంస్థలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. వీరందరూ మీడియా ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రమాదాన్ని ప్రచారం చేయాలని పాలనా విధానాలలో క్యాన్సర్ వ్యతిరేక చర్యలు చేపట్టేల ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవటం కూడా వారు చేస్తున్న పని. అసలు క్యాన్సర్ అంటే ఏమిటి సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించ బడతాయి. కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయి. ఈ కణ సమూహాలను 'కంతి' (టూమర్,) అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన వాటిని కేన్సర్ అని వ్యవహరిస్తారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. కేన్సర్ గురించి అధ్య యనం చేసే శాస్త్రాన్ని 'ఆంకాలజీ' అంటారు. క్యాన్సర్ ప్రపంచం లోనే అత్యంత ఖరీదైన వ్యాధి. క్యాన్సర్ మహమ్మారి ఏటా రూ.41, 17,000 కోట్లు హరిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మూడింట రెండొంతుల క్యాన్సర్ మరణాలు పేద, మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయి. అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్స అందించడం ద్వారా నయంచేయొచ్చని డబ్ల్యూహెచ్ఒ వెల్లడించింది. క్యాన్సర్ అనేది ఏ వయస్సు వారి కైనా రావచ్చును. ఆడవారికి మగవారికి కూడ రావచ్చును. శరీరములో నోరు, గొంతు, ఎముకలు, రొమ్ము, చర్మము మున్నగు ఏ భాగానికి అయినా రావచ్చును. శరీరంలో ఏదైనా అవయవానికి కేన్సర్ సోకితే తొలిదశలో లక్షణాలు అంతగా కనిపించవు. వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి దీని నిర్ధరణ పరీక్షలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని రకాల క్యాన్సర్లనూ ఒకే విధమైన పరీక్షతో తెలుసు కోవడం సాధ్యం కాదు. క్యాన్సర్ అంటువ్యాధి కాదు. అలాగే వంశపారం పర్యంగా వచ్చే అవకాశం కూడా తక్కువే. అయితే, రొమ్ము, థైరాయిడ్, పెద్దపేగు, పాంక్రియాస్ క్యాన్సర్లు జన్యు పరంగా సంక్రమిస్తాయి. కుటుంబంలో ఎవరికైనా ఈ క్యాన్సర్లు వస్తే వచ్చే ప్రమాదం ఉంది. క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించక పోతే ఇతర భాగాలకూ వ్యాపించి, చికిత్సకు సైతం ఏమాత్రం తగ్గముఖం పట్టవు. కాబట్టి దీనిపై అవగాహనతో ఎదుర్కొవాలి. కేన్సర్‌కు కారణాల్లో ఆధునిక జీవన శైలి ప్రధానమైంది. మద్యం, పొగతాగడం, ఆహార పదార్థాల్లో రంగులు వినియోగం, రసాయ నాలు వాడటం,

హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు, కాలు ష్యం, క్రిమిసంహారకాలు, చికిత్సలో భాగంగా లేదా ప్రమాద వశాత్తు రేడియేషన్‌కు గురికావడం, తరచూ వేధించే ఇన్ఫెక్షన్లు.. ఇవన్నీ క్యాన్సర్‌కు కారకాలు. కొన్ని రకాల కేన్సర్లను రాకుండా వ్యాక్సిన్ వేసుకోవచ్చు. వాటిలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు ప్రధాన కారణం హెచ్‌పీవీ వైరస్. కాబట్టి దీనికి వ్యాక్సిన్ వేసుకుని నివారించ వచ్చు. 9 ఏళ్ల పైబడిన బాలికల నుంచి 40 ఏళ్ల మహిళల వరకు ఈ వ్యాక్సిన్ వేయించు కోవచ్చు. అలాగే అండాశయం, గొంతు క్యాన్సర్ రాకుండా కూడా ఇది అడ్డుకుంటుంది. క్యాన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. కేన్సర్‌ను తొలి దశలోనే గుర్తించడం, దానికి ఇతర అవయవాలకు విస్తరించే గుణం ఉందా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, థెరపీలు కూడా దీనిపైనే ఆధారపడి ఉంటాయి. క్యాన్సర్‌ను జయించడం, త్వరగా గుర్తించడంతో పాటు ఆ కణితులు పరిమాణం, దశ, గ్రేడింగ్ కూడా చాలా ముఖ్యం. కాన్సర్‌కు వయ సుతో సంబంధం లేదు. అన్ని వయసుల వారూ దీని బారిన పడే అవకాశాలు మెం డుగా ఉంటాయి. కానీ చిన్నపిల్లల్లో వచ్చే క్యాన్స ర్లను చాలా వరకు పూర్తిగా నయం చేయ గలిగినవే. అయితే, వయ స్సు పెరిగేకొద్ది కేన్సర్స్ వచ్చే ముప్పు ఎక్కువ. ఈ సమయంలో వచ్చే కేన్సర్ల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే కేన్సర్ చికిత్స ను కూడా వయస్సును బట్టి నిర్ధరిస్తారు. క్యాన్సర్ కణాలను నిర్వీర్యం చేయ డానికి కీమోథెరఫీ, రేడియో థెరఫీలతో పాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతి లో చేసే కీహోల్ సర్జరీలు కూడా నేడు అందుబాటులో ఉన్నాయి. సర్జరీ తర్వాత రేడియో, కీమో, హార్మోన్ థెరఫీ లాంటివి చేసినా, లేక థెరఫీల తర్వాత సర్జరీ చేసినా చికిత్స అంతటితో అయి పోయిందని భావించరాదు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవా లి. క్యాన్సర్ కణం శరీరంలో ఎక్కడుందనే విషయం తెలుసు కోవ డం కష్టం. ఏ అవయవానికి సోకిందనే అనుమానం ఉంటే దానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. వీటిలో బయాప్సీ, యఫ్‌యన్ఏ టెస్ట్, బ్లడ్ మార్కర్స్, ఎక్స్-రే, సీటీ స్కాన్, యంఆర్ఐ, పీఈటీ స్కాన్ వంటివి అవసరాన్ని బట్టి చేస్తారు. అయితే సర్వైకల్ క్యాన్సర్‌ను పాప్‌స్మియర్ ద్వారా ముందుగా గుర్తించవచ్చు. ప్రభుత్వా లు చర్యలలో భాగంగా పొగాకు వాడకంపై యుద్ధం ప్రకటించడం, సిగరెట్ తయారీ కంపెనీలు వ్యాపార ప్రకటనలు ఇవ్వటాన్ని నిషేధిం చాయి. అదే విధంగా బీడీ కట్టల మీద పుర్రె గుర్తు ముద్రణతో క్యాన్సర్ భయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ళ గలిగారు. మత్తు పానీయ ప్రకటనల మీద నిషేధం తీసుకు వచ్చారు. మన దేశంలో నోటి క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవటానికి కారణం గుట్కా వాడక మే. భారత దేశంలో 80 శాతం మందికి క్యాన్సర్ ముందుగా గుర్తు పట్టలేక పోతున్నారు. క్యాన్సర్ పై అవగాహన పెరగాలి. లేటు వయ స్సు వారికి ఎక్కువగా క్యాన్సర్ వస్తున్నది. నేడు లైఫ్ స్టైల్ మారింది. పొగాకు సంబంధిత వస్తువులు వాడటం వల్ల 40శాతం మందికి క్యాన్సర్ వస్తున్నదని తెలుస్తున్నది. చికిత్సకు సంబంధించి నిర్ణయా లు మూడు విషయాలపై ఆధారపడి వుంటాయి. శరీర సాధారణ స్థితి, ఇతర జబ్బులు,

కాన్సరు దశ, రోగి కోరిక, సమ్మతి. తొలిద శలో వున్న కాన్సర్లలో 70 నుంచి 90 శాతం కేసుల్లో నయం అయ్యే అవకాశం వుంది. కాన్సరు చికిత్సలో 19వ శతాబ్దం చివరిదశలో కాన్సరుకు శస్త్ర చికిత్స ప్రారంభమైంది. అయితే కాన్సరుకు శస్త్ర చికిత్స రానురాను వయస్సు పెరిగిన కొద్దీ తగ్గిపోతున్నది. రేడియే షన్ చికిత్స ఎక్స్‌రేను కనుగొన్న 1895 నుండి జరుప బడుతున్నది. వృద్ధుల్లో కాన్సరు జబ్బుకు రేడియేషన్ చికిత్సను ఎక్కువగా ఉపయో గిస్తున్నారు. కాన్సరుకు మందులతో చికిత్స 1950 నుండి ప్రారంభ మైంది. వృద్ధుల్లో కాన్సరు చికిత్సకు మందులను ఎక్కువగా ఉపయో గిస్తున్నారు. క్యాన్సర్ కష్ట నష్టాల గురించి ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలి , కాన్సర్ వ్యాధిని నయం చేయడానికి శస్త్ర చికిత్స, రేడియేషన్, కీమోథెరపీ అవసరం. ఆరోగ్యపు అలవాట్లను, ఆహారపు అలవాట్లను 30 నుంచి 40 ఏళ్ల వయస్సు నుంచే ప్రారం భించాలి. తొలిదశలోనే కాన్సరును గుర్తించి చికిత్స పొందాలి. ధూమపానం, సురాపానం, గుల్కా జర్దాకిల్లీలు మానాలి. పండ్లు, కూరగాయలు పీచు పదార్థం ఎక్కువగానూ, కొవ్వు తక్కువగానూ వుండే ఆహారాన్ని తీసుకోవాలి. కాన్సరు బారినుండి శరీరాన్ని రక్షించు కోవాలి. దీనికి స్క్రీనింగ్ పరీక్షలు జరపాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

సేమ్యా ఫ్రూట్ కస్టర్డ్!

కావలసిన పదార్థాలు

సేమ్యా: కప్పు, నెయ్యి: ఒక స్పూను, పాలు: నాలుగు కప్పులు చక్కెర: ఒకటిన్నర కప్పు, కస్టర్డ్ పౌడర్: రెండు టేబుల్ స్పూన్లు కాజు, బాదం: అరకప్పు, పండ్లముక్కలు: యాపిల్, అరటి పండు, దానిమ్మ గింజలు- రెండు కప్పులు

తయారీ విధానం... ముందుగా బాణలి వేడిచేసి.. కొద్దిగా నెయ్యి వేసి సేమ్యా వేయించుకోవాలి. గిన్నెలో మూడు కప్పుల పాలు పోసి సేమ్యాను ఉడికించాలి. కాస్త ఉడికాక చక్కెరను కూడా కలుపుకోవాలి. మరో కప్పు పాలు విడిగా తీసుకుని కస్టర్డ్ పౌడర్‌ను అందులో వేసి ఉండలు లేకుండా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని సేమ్యాలో పోయాలి. ఒక అయిదు నిమిషాలు ఉంచి కాస్త చిక్కబడ్డాక పొయ్యి మీద నుంచి దింపేయాలి. కాజు, బాదంపప్పులను ముక్కలుగా చేసి పెట్టుకోవాలి. అలాగే దానిమ్మ గింజలు ఒలిచి, మిగతా పండ్లను సన్నని ముక్కలుగా చేసిపెట్టుకోవాలి. ఈ తరిగిన పండ్లు, డ్రైఫ్రూట్స్‌ను చల్లారిన సేమ్యాలో వేసి కలపాలి. దీన్ని ఒక గంటసేపు ఫ్రిజ్‌లో పెట్టుకుంటే తియ్యతియ్యగా, చల్లచల్లగా ఉండే సేమ్యా కస్టర్డ్‌ను ఆరగించేయొచ్చు!

మెగ్నీషియం ప్రయోజనాలు

మానవ శరీరంలో ఉండే అత్యంత సమృద్ధమైన ఖనిజాల్లో మెగ్నీషియం ఒకటి. చాలా పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. కొన్ని పోషకాల లోపంతో ఇబ్బంది లేకపోయినా.. మరికొన్ని పెరు గుదలకు చాలా అవసరం. అవి లేకుండా జీవించడం కష్టం. అలాంటి పోషకా లలో మెగ్నీషియం ఒకటి. ప్రపంచవ్యా ప్తంగా నలుగురిలో ఒకరు మెగ్నీషియం లోపం తో బాధపడుతున్నారని నిపుణులు పేర్కొంటు న్నారు. మనలో 80శాతం మంది జనం మెగ్నీ షియంను తీసుకోవడం లేదట. ఈ ఖనిజం లోపంతో తలనొప్పులు, ఆందోళన, కుంగు బాటు, ఒత్తిడి లక్షణాలు ఉద్భవమవుతా యని వైద్యులు చెబు తున్నారు. అందువల్ల మెరుగైన ఆరోగ్యం కోసం మీ డైట్ను సరిచూసుకోవడం తప్పనిసరి. ఈ ఖనిజం ఆహారాన్ని శక్తిగా మార్చడం, కణాలను బాగు చేయడం, అమైనో ఆమ్లాలను ఉపయోగించి ప్రొటీన్లను తయారు చేయడం, కండరాల కణజాలం సడలించడానికి కూడా దోహదపడుతుంది.

మెగ్నీషియం గురించి...

మన శరీరం సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన ఏడు సూక్ష్మమైన ఖనిజాల్లో మెగ్నీషియం ఒకటి. మానవులు రోజుకు కనీసం 100 మిల్లీగ్రాముల మెగ్నీషియం తీసుకోవాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. రెగ్యులర్గా మెగ్నీషియం తీసుకోవడం వల్ల అల్జీమర్స్, టైప్-2 డయాబెటిస్, కార్డియో వాస్కులర్ డిసీజ్, మైగ్రేన్ను నియంత్రించడంతో పాటు నయం చేయొచ్చు. మెగ్నీషియం అనేక ఆహార పదార్థాలలో లభిస్తుంది. మన శరీరంలో ఈ ఖనిజం అవసరాన్ని తీర్చడం కోసం రోజువారీ ఆహారంలో భాగమయ్యేలా చూసుకోవాలి. మెగ్రీషియంను రెగ్యులర్గా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు కొన్ని మీ కోసం..

రక్తపోటును తగ్గిస్తుంది...

మెగ్నీషియంను రెగ్యులర్గా తీసుకోవడం ద్వారా శరీరంలోని రక్తపోటు స్థాయిలను సాధారణ స్థితికి తెస్తుంది. అలాగే బాడీలో రక్తపోటు స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. రక్తపోటుతో బాధపడుతున్న రోగులకు చికిత్స చేయడానికి సహాయపడుతుంది. ఇది ఇది రక్తపోటు స్థాయిలు తరచుగా పెరగడానికి దారితీస్తుంది. నిరంతరం అధిక రక్తపోటు స్ట్రోక్ ప్రమాదాన్ని, గుండెకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులను కూడా పెంచుతుంది. కాబట్టి, ఈ ఖనిజాన్ని రెగ్యులర్గా తీసుకోవడం వల్ల శరీరంలోని రక్తపోటు స్థాయిలను సమతుల్యం చేయడం ద్వారా గుండెజబ్బులకు సంబంధించిన రిస్కును దూరం చేసుకోవచ్చు.

షుగర్ లెవల్ తగ్గిస్తుంది..

శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలపై మెగ్నీషి యం ప్రభావాలను టైప్ 2 మధుమేహం తో బాధపడే రోగులకు అత్యంత లాభదాయ కంగా ఉంటుంది. కాబట్టి మధుమేహంతో బాధపడు తున్న వారు రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా శరీరంలో ఇన్సులిన్ నిరోధకతను మెరుగుప రిచేందుకు ఈ ఖనిజాన్ని తప్పనిసరిగా రెగ్యులర్ డైట్లో చేర్చుకోవాలి.

మైగ్రేన్, తలనొప్పిని నయం చేస్తుంది..

పార్శ్వపు తలనొప్పి లేదా మైగ్రేన్తో చాలా మంది బాధపడుతున్నారు. నొప్పితో తలలో ఏదో కొట్టు కుంటున్నట్లుగా ఉంటుంది. తరుచూ తగ్గుతూ మళ్లీ తీవ్రమవుతుంది. ఈ సమయంలో ఎవర న్నా మాట్లాడితే చికాకుగా ఉంటుంది. ఇలాంటి సమస్యతో బాధపడే వారికి మెగ్నీషియం అద్భుత మైన ఔషధంగా పేర్కొంటున్నారు. ఈ ఖనిజం లోపం న్యూరోట్రాన్స్మీటర్లపై ప్రభావం చూపి, తలనొప్పి మరియు బలహీనతకు దారితీస్తుంది. అధిక ఒత్తిడితో మెగ్నీషియం మూత్రం ద్వారా బయటకు వెళ్తుంది. మెగ్నీషియం స్థాయి తగ్గితే మరింత ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయని వైద్యులు పేర్కొంటున్నారు.

ప్రీమెన్స్ట్రల్ సిండ్రోమ్..

మెగ్నీషియం ప్రీమెన్స్ట్రల్ సిండ్రోమ్ లక్షణాలను తగ్గిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీనికి అదనంగా, రొమ్ము మృధుత్వం, మూడ్, బ్లోటింగ్ను నిరోధించడం, నయం చేయడానికి ఈ ఖనిజం ఎంతో ఉపకరిస్తుంది.

ఆందోళనను తగ్గిస్తుంది..

మెగ్నీషియం లోపంతో ఆందోళన, ఒత్తిడితో బాధపడుతుంటున్నారు. మెగ్నీషియం లోపాలతో బాధపడని వ్యక్తులు సాధారణంగా తక్కువ ఒత్తిడిలో ఉన్నట్లు పలు అధ్యయనాల్లో తేలింది. ఎందుకంటే మెగ్నీషియం మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయ పడుతుంది. అలాగే మెగ్నీషియం ఒత్తిడితో కూడిన మలబద్దకాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది.

తగ్గనున్న ఏసీ ధరలు

రేపటి నుంచి కొత్త వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో ఎయిర్ కండిషనర్లు (ఏసీ), డిష్‌వాషర్లు కొనాలనుకునే వారికి పండగ రాయితీలతోపాటు, జీఎస్‌టీ తగ్గింపు ప్రయోజనమూ కలిసి రానుంది. ఏసీల మీద సగటున రూ.4,500 వరకూ, డిష్‌వాషర్లపైన రూ.8,000 ధర తగ్గనుంది. ప్రముఖ సంస్థలు వోల్టాస్, డైకిన్, గోద్రేజ్ అప్లయెన్సెస్, పానసోనిక్, హైయర్ తదితర సంస్థలు ఇప్పటికే కొత్త ధరలను ప్రకటించాయి. ఇవి సోమవారం నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశాయి. ఈ కొత్త ధరలతో డీలర్ల వద్ద బుకింగ్ చేసుకోవచ్చని తెలిపాయి. ఏసీలతోపాటు ఇతర ఉపకరణాలపైనా జీఎస్‌టీ తగ్గింపుతో కొత్త ధరలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నాయి. గోద్రేజ్ అప్లయెన్సెస్ తన టవర్ ఏసీల ఎంఆర్‌పీని రూ.8,550 నుంచి రూ.12,450 వరకూ తగ్గిస్తున్నట్లు పేర్కొంది. హైయర్ కూడా కొన్ని రకాల మోడళ్లపై రూ.3,905 తగ్గింపును ప్రకటించింది. వోల్టాస్ ఫిక్స్‌డ్ స్పీడ్ విండో ఏసీ ఎంఆర్‌పీని రూ.42,990 నుంచి రూ.39,590గా చేసింది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్ 1టన్ 3స్టార్ ఏసీల ధరలను రూ.2,800 మేరకు తగ్గించినట్లు ప్రకటించింది.

సరికొత్త స్థాయికి బంగారం, వెండి ధరలు.

దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు మరోసారి సామాన్యులకు షాక్ ఇచ్చాయి. వీటి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. ఈ క్రమంలో నేడు (సెప్టెంబర్ 21న) ఉదయం 6 గంటల నాటికి హైదరాబాద్, ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.810 పెరిగి రూ.1,12,150కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,02,800కి చేరింది. ఇదే సమయంలో హైదరా బాద్, కేరళలో కేజీ వెండి ధర రూ.2,000 పెరిగి రూ.1,45, 000కు చేరింది. ఇది గత రోజు (సెప్టెంబర్ 20)తో పోలిస్తే దాదా పు 2 శాతం పెరగుదల కావడం విశేషం. ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాములకు రూ.1,12,300, చెన్నైలో రూ.1,12,260, కోల్‌కతా, పూణేలో రూ.1,12,150, బెంగళూరు, వడోదరలో రూ.1,12, 150 స్థాయిలో ఉంది. వెండి ధరలు బెంగళూరులో కేజీకి రూ.1,33,600. హైదరాబాద్, చెన్నై, కేరళలో రూ.1,45,000. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, పూణే, వడోదరలో రూ.1,35,00గా ఉన్నాయి. ప్రధాన కారణం ఫెస్టివల్ సీజన్ ప్రారంభం కావడం. దసరా, దీపావళి పండుగలు దగ్గరకు వచ్చాయి. ఇదే సమయంలో బంగారం కొనుగోళ్లు 37% పెరిగాయి. గ్లోబల్ స్థాయిలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లు తగ్గించడం బంగారాన్ని ఆకర్షణీయమైన ఆస్తిగా మార్చింది. జియోపాలిటికల్ టెన్షన్లు, ఇన్‌ఫ్లేషన్ భయాలు కూడా రేట్లు పెరిగేందుకు ఓ కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో వీటి ధరలు ఇంకా పెరిగే ఛాన్స్ ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

టెక్ కంపెనీలకు శరాఘాతం

హెచ్-1బీ వీసాలకు వార్షిక రుసుమును 1,00,000 డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం.. భారతీయ టెక్ కంపెనీలకు ఇబ్బందికర పరిణామమేనని పరిశ్రమ సంఘం నాస్కామ్ అభిప్రాయపడింది. విదేశీ ప్రాజెక్టులకు సంబంధించి వ్యాపార కార్యకలాపాలకు అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉండటమే ఇందుకు కారణమని తెలిపింది. విదేశీ, భారతీయ కంపెనీల్లో హెచ్-1బీ వీసాపై పనిచేస్తున్న భారతీయుల పైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని అభిప్రాయపడింది.

మరీ ఒక్క రోజే గడువా?

కొత్త హెచ్-1బీ వీసా విధానాన్ని సెప్టెంబరు 21 నుంచే అమల్లోకి తేవడంపైనా నాస్కామ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఒక్క రోజే గడువు ఇవ్వడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కంపెనీలు, వృత్తి నిపుణులు, విద్యార్థుల్లో అనిశ్చితిని సృష్టిస్తుందని తెలిపింది. విధాన పరమైన నిర్ణయాల అమలు విషయంలో తగిన గడువును ఇవ్వాల్సి ఉంటుందని, అప్పుడే కంపెనీలు, ఉద్యోగులు తగు ప్రణాళికలను రూపొందించుకొని తద్వారా వ్యాపార కార్యకలాపాలకు ఎదురయ్యే అంతరాయాలను తగ్గించుకోగలుగుతాయని వివరించింది.

జాతీయ భద్రతకు ఏ విధంగానూ ముప్పు కాదు..

స్థానికంగా నియామకాలు చేపట్టడం ద్వారా ఇటీవల కొన్నేళ్లుగా ఈ వీసాలపై ఆధారపడటాన్ని క్రమక్రమంగా తగ్గించుకోవడంపై భారత్, భారతీయ కంపెనీలు దృష్టి సారిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా నాస్కామ్ గుర్తు చేసింది. విద్యాసంస్థలు, అంకురాలతో కలిసి ఆవిష్కరణలపై భాగస్వామ్యాలు కుదుర్చుకొని దేశ ఆర్థిక వ్యవస్థకూ ఇవి సహకారం అందిస్తాయని తెలిపింది. ఈ కంపెనీల్లో పనిచేసే హెచ్-1బీ వీసా ఉద్యోగులతో అమెరికాలో జాతీయ భద్రతకు ఏవిధంగానూ ముప్పు వాటిల్లదని స్పష్టం చేసింది.

అమెరికా వృద్ధికి వాళ్లూ కీలకమే..

అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, పోటీతత్వానికి, ఆవిష్కరణలకు అధిక నైపుణ్యం కలిగిన వృత్తినిపుణులు కీలకమనే విషయాన్ని మరోమారు గుర్తు చేయదలిచామని తెలిపింది. కృత్రిమమేధ, ఇతర వినూత్న సాంకేతికతలు ప్రపంచ పోటీతత్వాన్ని నిర్వచించబోతున్న తరుణంలో వాళ్ల అవసరం ఎంతో ఉందని వెల్లడించింది. ఆవిష్కరణల్లో అమెరికా అగ్రస్థానం కొనసాగేందుకు, దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు అధిక నైపుణ్యం ఉన్న ప్రతిభావంతులూ ముఖ్య భూమిక పోషిస్తారని వివరించింది. ఇలాంటి నిర్ణయాల వల్ల అమెరికా ఆవిష్కరణల వ్యవస్థ, అక్కడి ఉద్యోగ విపణిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నాస్కామ్ వివరించింది. తాజా పరిణామంతో ఎలాంటి ప్రభావం పడనుందనే విషయాన్ని పరిశ్రమ వర్గాలతో చర్చిస్తామని తెలిపింది.

సెప్టెంబర్ 22 నుంచి పాల ధరలు డౌన్

దేశవ్యాప్తంగా వినియోగదారులకు శుభవార్త వచ్చేసింది. పాల ఉత్పత్తుల నుంచి ఉపశమనం వచ్చింది. దేశంలో ప్రముఖ బ్రాండ్ అమూల్‌తో పాటు ఇతర ప్రముఖ డైరీ కంపెనీలు కూడా తమ పాల ఉత్పత్తుల ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించాయి. ఈ ధరల తగ్గింపు సెప్టెంబర్ 22, 2025 నుంచి అమల్లోకి రానుంది. పెరుగుతున్న దైనందిన ఖర్చుల మధ్య ఇది ప్రతి కుటుంబానికీ ఊరట కలిగించే పరిణామం. ప్రధానంగా పాలు, పెరుగు, వెన్న, చీజ్ లాంటి ఉత్పత్తుల ధరలు తక్కువ కావడం వల్ల సాధారణ ప్రజలకు ఊరట లభించనుంది. ఈ క్రమంలో 700 కంటే ఎక్కువ అమూల్ ఉత్పత్తుల ప్యాక్‌లపై ఈ ధరల తగ్గింపు వర్తించనుంది. ఇందులో వెన్న, నెయ్యి, చీజ్, పనీర్, చాక్లెట్లు, బేకరీ ఐటమ్స్, ఫ్రోజన్ స్నాక్స్ వంటి ఉత్పత్తులు ఉన్నాయి. ఈ ధర తగ్గింపునకు కారణం, ఇటీవల కేంద్ర ప్రభుత్వం (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) రేట్లను తగ్గించడం. దానివల్ల ఏర్పడిన లాభాన్ని అమూల్ పూర్తిగా వినియోగదారులకు మళ్లించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది.

వెన్న, నెయ్యి ధరల్లో భారీ తగ్గింపు

100 గ్రాముల వెన్న ధర: రూ.62 నుంచి రూ.58కి తగ్గింది
500 గ్రాముల వెన్న: రూ.305 నుంచి రూ.285కి తగ్గింది
1 లీటర్ నెయ్యి ప్యాక్: రూ.650 నుంచి రూ.610కి
5 లీటర్ల టిన్: రూ.3,275 నుంచి రూ.3,075కి తగ్గింది
అమూల్ తాజా టోన్డ్ మిల్క్ (1 లీటర్): రూ.77 నుంచి రూ.75కి
అమూల్ గోల్డ్ మిల్క్ (1 లీటర్): రూ.83 నుంచి రూ.80కి

ఫ్రోజన్ పనీర్ (200): రూ.99 నుంచి రూ.95కి
మదర్ డెయిరీ కూడా
ఈ ధర తగ్గింపు నేపథ్యంలో మరో ప్రముఖ బ్రాండ్ మదర్ డెయిరీ కూడా సెప్టెంబర్ 22 నుంచి తన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీంతోపాటు ఇతర సంస్థలు కూడా వారి ఉత్పత్తులపై తగ్గింపు ధరలను అందించే అవకాశం ఉంది. ఈ దసరా, దీపావళి పండుగల సమయంలో వినియోగదారులకు ఇది శుభవార్త అని చెప్పవచ్చు. ధరలు తగ్గించడంతో వినియోగం మరింత పెరిగే అవకాశం ఉందని కంపెనీలు భావిస్తున్నాయి.

జీఎస్టీ 2.0 ఎఫెక్ట్

భారీగా తగ్గనున్న టీవీ ధరలు

రేపటి నుంచి కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ నేప థ్యంలో వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను బదిలీ చేసేందుకు టెలివిజన్ తయారీదారులు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించారు. టీవీల మీద రూ.2,500 నుంచి రూ.85, 000 వరకు తగ్గింపు ప్రకటించారు. దీంతో వినియోగదారులకు పండగ సీజన్ ఆఫర్లతో పాటు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనమూ కలిసి రానుంది. 32 అంగుళాల పైబడిన టీవీలపై జీఎస్టీ రేటు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింది. దీంతో తయారీదారులు స్క్రీన్ సైజులు, స్పెసిఫికేషన్ల ఆధారంగా ధరలు తగ్గిస్తున్నట్లు ప్రక టించారు. సోనీ, ఎల్‌జీ, పానాసోనిక్ వంటి అగ్ర టీవీ బ్రాండ్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చే కొత్త ధరల జాబితాను విడుదల చేశాయి. టీవీలతో పాటు సౌండ్ బార్లు, పార్టీ స్పీకర్ల అమ్మకాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అంచనా. ఏ టీవీపై ఎంత రేటు తగ్గిందో చూద్దాం.

సోనీ ఇండియా..

- 43 నుంచి 98 అంగుళాల వరకు ఉన్న బ్రావియా టీవీ మోడళ్లపై రూ.5వేల నుంచి రూ.71 వేల వరకు ధరలు తగ్గించనుంది.
- 43 అంగుళాల బ్రావియా 2 రూ.59,900 నుంచి రూ.54,900కి తగ్గనుంది.
- 55 అంగుళాల టీవీ 7 ధర రూ.2.80 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు తగ్గింది.
- 98 అంగుళాల టాప్ ఎండ్ బ్రావియా 5 రూ.9 లక్షల నుంచి రూ.8.29 లక్షలకు దిగి రానుంది.

ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా..

- 43 అంగుళాల నుంచి 100 అంగుళాల వరకు ఉన్న మోడళ్లపై రూ.2,500 నుంచి రూ.85,800 వరకు ధరలు తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది.
- 43 అంగుళాల మోడల్ రూ.30,990 నుంచి రూ.28,490 వరకు తగ్గనుంది.
- 65 అంగుళాల టీవీ ధర రూ.71,890 నుంచి రూ.68,490 తగ్గనుంది.
- 100 అంగుళాల టీవీపై రూ.5,85,590 నుంచి రూ.4,99,790కి తగ్గించారు.

పానాసోనిక్

- 43 అంగుళాల మోడళ్లపై రూ.3,000 నుంచి రూ.4,700 తగ్గిస్తున్నట్లు కంపెనీ తెలిపింది.
- కొత్త ధరలను రూ.33,990, రూ.45,990, రూ.54,290గా సవరించింది. గతంలో వీటి ధరలు రూ.36,990, రూ.49,990, రూ.58,990గా ఉండేవి.
- 55 అంగుళాల మోడళ్ల రూ.7 వేలు తగ్గించి.. కొత్త ధరలు రూ.65,990-

విదేశీ వస్తువులను బహిష్కరించాలి

స్వదేశీ జాగరణ మంచ్

వికారాబాద్, సెప్టెంబర్ 21 (నినాదం) : దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వదేశీ జాగరణ మంచ్ వికారాబాద్ జిల్లా కో కన్వీనర్ శివశంకర్, విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తాండూర్ శాఖ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో బీరప్ప గుడి దేవాలయం పక్కన స్వదేశీ వస్తువుల ఆవశ్యకత విదేశీ వస్తువుల బహిష్కరణపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కొకన్వీనర్ శివశంకర్ మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతిని ప్రపంచంలోని అగ్రరాజ్యాల సరసన నిలిపేందుకు స్వదేశీ వస్తువులను వినియోగించాలని అన్నారు. ఈ విషయంలో ద్రుడ సంకల్పించిన ప్రధానమంత్రి కలలు నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాద సంస్థలు, స్వదేశీ ఉద్యమకారులు, కార్యకర్తలు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన కార్పొరేటర్ ప్రభుదాస్

నాచారం, సెప్టెంబర్ 21 (నినాదం) : మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా గుడికో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా రాజీవ్ నగర్ కాలనీ ఎర్ర పోచమ్మ ఆలయంలో గణపతి మండపం దగ్గర జమ్మి చెట్టు మొక్కలు నాటిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. రాజ్యసభ సభ్యులు ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ గారు ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని ఈరోజు గుడికో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం సంతోషంగా ఉందని కార్పొరేటర్ తెలిపారు. తెలంగాణ పెద్ద పండుగ గా జరుపుకునే దసరా పండగ కి ముందు దేవుడిలా కొలిచే జమ్మి చెట్టు మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రతినిధి భోజ నారాయణ, కాలనీ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, పాకాల ఎల్లయ్య, కిష్టఫర్, పోశెట్టి, కుమార్, మోహన్, అశోక్, సాయి కుమార్, పూస రమేష్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి పాల్గొన్నారు.

యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో

కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

జిన్నారం/గడ్డపోతారం, సెప్టెంబర్ 21 (నినాదం) : తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు,గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయులను తరతరాలు స్మరించుకుంటూ వారి బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్,ఎస్.విజయ్ గౌడ్,మల్లేష్,రమణ సింగ్,గణేష్,చంద్రశేఖర్,మహేష్ గౌడ్,నాగరాజు,మనోజ్,అనిల్ కుమార్, శంకర్ చారి, దుర్గాప్రసాద్, రోహిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ పాటల పుస్తకం ఆవిష్కరణ

సిద్దిపేట నినాదం: సిద్దిపేట పట్టణంలోని శివాజీ నగర్ లో ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆవిష్కరించిన బతుకమ్మ పాటల పుస్తకాన్ని ఉపాధ్యాయురాలు సువర్ణ లత చేతుల మీదుగా పంపిణీ చేశారు ..ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి విజయ సంకలనకర్త ఉమా సురేష్ రెడ్డి , పాతూరి రమాదేవి,పాతూరి సుజాత, లయన్స్ క్లబ్ బాధ్యురాలు వనజ. గీత తదితరులు పాల్గొన్నారు

ఎంగిలిపూల బతుకమ్మ సంబురాల్లో చిన్నారులు యుక్తి రెడ్డి, సాధ్యతారెడ్డిలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (నినాదం) : ఎంగిలిపూల బతుకమ్మలను సిద్ధం చేసిన అనంతరం బతుకమ్మను మోసుకెళ్తున్న సాధ్యత రెడ్డి, ఎంగిలి పూల బతుకమ్మ వద్ద కేరింతలు కొడుతున్న యుక్తి రెడ్డి, సాధ్యత రెడ్డిలు.

సీఎం సహాయ నిధి పేదల పెన్నిధి

పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : సీఎం సహాయ నిధి పేదల పెన్నిధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, వారిని అన్ని సందర్భాలలో ఆదు కునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ భరోసాగా నిలుస్తున్నదని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీకి చెందిన సత్తెనపల్లి షణ్ముఖ చారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1,30,000 ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని ఆదివారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందన్నారు. అనంతరం వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఫాక్స్ సాగర్ నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్"షాంగ్రిల్లా విల్లాస్" వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్బీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఫాక్స్ సాగర్ రిటర్నింగ్ వాల్ పాక్షికంగా దెబ్బతిన్నదని, వెంటనే రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్ల గుండా వెళ్లే నాలాలకు రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టి ముంపు ప్రాంతాల సమస్యను తగ్గించామని, రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కడైనా రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు మిగిలిపోయి ఉంటే వాటిని చేపట్టి ముంపు రహిత ప్రాంతంగా కుత్బుల్లాపూర్ ను తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడుతూ ఫాక్స్ సాగర్ పాక్షికంగా దెబ్బతిన్న రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను వెంటనే మరమ్మత్తులు

చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షాంగ్రిల్లా విల్లాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ భార్గవ్ నారాయణ, చంద్రశేఖర్, హస్మంత్ రావు, శ్రీనివాస్, రాజు, రవి, మాధవ్, మధన్ తదితరులు పాల్గొన్నారు

యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

అల్వాల్, సెప్టెంబర్ 21(నినాదం) : పేదలకు పక్కా ఇండ్లతోపాటు యువతకు నైపుణ్యత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, తగిన ఉద్యోగ అవకాశాలు స్వయం సహాయక కేంద్రాలు ఏర్పాటుచేసి, నిరుద్యోగం పేదరికం నిర్మూలించబడుతుందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. ఆదివారం అల్వాల్ పక్కన పరిధి టెలికం కాలనీలో బిజెపి నాయకుడు జగదీష్ పిలుపు మేరకు ఆయన నివాసానికి విచ్చేసి దత్తాత్రేయ రచించిన "ప్రజలకథే నా ఆత్మకథ"పుస్తకాల ప్రతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కృష్ణారెడ్డి మాధవ్ శ్రీధర్ రెడ్డి భాస్కర్ దేవేందర్ రవి కిరణ్ సుజాత కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కృషితోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం

సిద్దిపేట(సంగుసూరు) నినాదం : సిద్దిపేట జిల్లా సంగుసూరు మండలంలోని నర్మెట గ్రామంలో అన్ని హంగులతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీశ్ రావు కృషితోనే మంజూరు అయ్యిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం సంగుసూరులోని బీ ఆర్ ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బీ ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దువ్వల మల్లయ్య, ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, పీ ఏ సీ ఎస్ ఛైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లెంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాటలను ఖండించారు. నర్మెట గ్రామంలో

పామ్ ఆయిల్ కర్మాగారం ఏర్పాటుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పూర్తి చర్యలు తీసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు కర్మాగారాన్ని తామే ఏర్పాటు చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీ ఆర్ ఎస్ హయాంలో చేసిన పనిని తామే చేశామని చెప్పడం కాంగ్రెస్ పార్టీ నాయకుల అవివేకానికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంత రైతులు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రాంతంలో పామాయిల్ తోటలను పెంచే విధంగా రైతులను ప్రోత్సహించిన ఘనత హరీశ్ రావుకు దక్కుతుందన్నారు. ఆయిల్ పామ్ తోటలను పెంచిన రైతులకు మార్కెట్ సౌకర్యంతో పాటు, నిరంతర ఆదాయం స్థానికంగా ఉండే విధంగా కర్మాగారాన్ని మంజూరు చేశారని, నిర్మాణ పనులు బీ ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మొదలయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులు తామే కర్మాగారం ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శరణన్న నవరాత్రులకు

ఆలయాలు ముస్తాబు

అల్వాల్, సెప్టెంబర్ 21 (నినాదం) : మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని అనంత సరస్వతి సగర్ లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రీ దేవి శరన్న వరాత్ర మహోత్సవములు నేటి నుంచి వచ్చే నెల మూడు వరకు వైభవంగా నిర్వహించిస్తున్నామని ఆలయ ఈఓ ఏపీ రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాడుగల రాజశేఖర్ శర్మ మాట్లాడుతూ మొదటి రోజు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి, రెండవ రోజు శ్రీ బాలత్రిపుర సుందరి దేవి, మూడవరోజు శ్రీ గాయత్రీ దేవి, నాలుగవ రోజు శ్రీ అన్నపూర్ణా దేవి, ఐదవరోజు శ్రీ వారాహి దేవి, ఆరవ రోజు శ్రీ లలితా దేవి, ఏడవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి, ఎనిమిది రోజు శ్రీ సరస్వతి దేవి, తొమ్మిదవ రోజు శ్రీ దుర్గా దేవి, 10వ రోజు శ్రీ మహిషాసురమర్దిని దేవి, 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి, అవతార అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తారు అని తెలిపారు. అక్టోబర్ 3 ఉదయం చండీ హోమం, అన్న సమారాధన, సాయంత్రం ఉత్సవ ఊరేగింపు ఉంటాయి. నవరాత్రుల్లో అన్ని పూజా సేవలకు రు 2501 లు చెల్లించి పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందగలరని ఆలయ కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కే హరీష్, కమిటీ సభ్యులు టి రాఘవేంద్ర చారి, కె గోపీనాథ్, జి బాలస్వామి, జి మంగమ్మ, టి శ్రీకాంత్, కే బుచ్చిబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
శంకర్ పల్లిలో మొదటి దక్షిణ భారత కరాటే ఛాంపియన్‌షిప్

చేవెళ్ళ,సెప్టెంబర్ 21 (నినాదం): కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని మణి గార్డెన్స్‌లో ఆదివారం మొదటి దక్షిణ భారత కరాటే ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, క్రమశిక్షణను అలవర్చుతాయని అన్నారు. ముఖ్యంగా కరాటే వంటి యుద్ధకళలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంచుతాయని తెలిపారు. కరాటేలో శిక్షణ పొందడం వల్ల ధ్యానం, యోగ, ప్రాణాయామం వంటి అంశాల్లో ప్రభావితమై సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని వివరించారు. కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థిని,విద్యార్థినీలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని,అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు.

శంకర్ పల్లి లో ఇలాంటి పోటీలు జరగడం గర్వకారణం అన్నారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. దక్షిణ భారత దేశం నలు మూలల నుండి వచ్చిన క్రీడాకారులు తమ కరాటే ప్రతిభను, క్రమశిక్షణను, క్రీడాస్ఫూర్తిని అద్భుతంగా ప్రదర్శించారు. విజేతలకు పతకాలు, అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, చేవెళ్ల యువ నాయకులు డాక్టర్ మల్లారి వైభవ్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెంట్ ఆర్నాల్డ్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

పటాన్‌చెరు, సెప్టెంబర్. 21(నినాదం) : రామచంద్రపురం స్థానిక సెంట్ ఆర్నాల్డ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతకమ్మ ను తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా విధంగా బతుకమ్మలను పేర్చి రంగురంగుల పూలతో పూజించి ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పండుగను కన్నుల పండుగగా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ ఆహ్లాదకరమైన పాఠశాలలో ఆవరణ ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ పండుగను వేడుకలను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కోఆర్డినేటర్ శైలజ టీచర్ మరియు ఉపాధ్యాయులు రాజ్వల్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎలా ఉంటుంది అని పండుగను విద్యార్థినిలకు ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని బతుకమ్మ

పండుగను ఎలా చేసుకుంటారు అని కళ్లకు కట్టినట్టు బతుకమ్మ పండుగను ఆటపాటలతో విద్యార్థులకు తెలియజేశారు.

ఉద్రిక్తతల నడుమ బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేతలు

అర్హుల ఇండ్లు కూల్చివేస్తే ముఖ్యమంత్రితో చర్చించి న్యాయం చేపిస్తా
మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ గాజులరామారం డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రాధికారులు, పోలీసులు రెవెన్యూ అధికారులు సిబ్బంది జిహెచ్ఎంసి సిబ్బంది సమన్వయంతో బుల్డోజర్లతో పేదల ఇండ్లపై మూకుమ్మడి దాడి చేసి అక్కసు వెళ్లగక్కారు. 2025 బతుకమ్మ పండుగ మొదటి రోజు నిరుపేద ప్రజలకు గ్రహణంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు బతుకమ్మ కానుకలు ఇవ్వాల్సిన సమయంలో కూల్చివేతలతో ప్రభుత్వం బాధితులకు హైడ్రా రూపంలో రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. ఆదివారం తెల్లవారు జాము నుండి హైడ్రా అధికారులు బుల్డోజర్ యాక్షన్ చేపట్టారు. కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం గ్రామ సర్వే 307 ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ లో స్థలం నిర్మించిన సుమారు 100కు పైగా నిర్మాణాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేశారు. కొన్ని చోట్ల ఖాళీగా నిర్మాణం చేపట్టి వదిలేసిన రూములను కూల్చివేయగా,మరికొన్ని చోట్ల మాత్రం ఇండ్లలో సామగ్రి బయట పెట్టి మనుషులను బయటకు పంపించేసి బలవంతంగా కూల్చారు. ఈ బుల్డోజర్ యాక్షనుతో నిరుపేద బాధితుల బతుకులు రోడ్డుపాలైనాయి. హైడ్రా చేపట్టిన ఈచర్యకు నిరసనగా కూలిపోయిన ఇళ్లలోని సామగ్రి, స్కూల్ పుస్తకాలు రోడ్డు పై పెట్టి బతుకమ్మ ఆడుతూ హైడ్రా పై పాట పాడుతూ తమకు జరిగిన అన్యాయాని ఎండగట్టారు. విద్యుత్ స్తంభాల నుంచి ఇండ్లకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ తీగలను బాధితులు పట్టుకొని జేసీబీ ముందు బైఠాయించి ప్రభుత్వంపై వెతిరేక నినాదాలు చేశారు. పెత్తరమాస (పెద్దలకు బియ్యం ఇచ్చే) పండుగ నాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాపై ఇంత అమానుషంగా దాడికి పాలు పడడం అన్యయామని ఆవేదన వ్యక్తం చేశారు. బడబాబులైన మల్లారెడ్డి, వర్టిక్స్, వాసవి లాంటి వారి పై చర్యలు తీసుకోకుండా మాలాంటి పేదల నివాసాలపై చర్యలు తీసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలా మనసు వచ్చిందని పేదలు ఆవేదనతో ప్రశ్నించారు. ఓవైసీ కళాశాలను కూల్చడానికి మానవత్వాన్ని ప్రదర్శించి, పేదలపై కక్ష సాధింపా. కళాశాల ప్రభుత్వ స్థలము చెరువును ఆక్రమించి నిర్మించారని హైడ్రా కమీషనర్ రంగనాథ్ స్వయంగా వెళ్లి పరిశీలించి నిర్ధారించిన దాన్ని కూల్చివేయడానికి మానవతా దృక్పథాన్ని ప్రదర్శించిన హైడ్రాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల నివసిస్తున్న 60 గజాల ఇండ్లపై మానవత్వాన్ని ప్రదర్శించకుండా కక్ష సాధింపు చర్యలు సమంజసమా అని ప్రభుత్వ విధానాన్ని తప్పుపట్టారు. ఒకనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు పట్టాలు జారీ చేసి పేదప్రజల పక్షాన నిలుచేది. కానీ రేవంత్ కాంగ్రెసులో ఎక్కడ చూసిన పేదలపై దౌర్జన్యం జరుతుందని ఆరోపించారు. తమ ఇండ్లు ప్రభుత్వం భూమిలో ఉంటే, అలనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు జారీ చేసిందో ఆ విధంగానే రేవంత్ సర్కార్ పట్టాలు జా రిచెయ్యలని ప్రజలు డిమాండ్ చేశారు. వెంటనే కూల్చివేతలు నిలిపివేయ్యాలని కోరారు.

సర్వే నెంబర్ 342 పై హైడ్రా ప్రత్యేకంగా కూల్చివేతలు ?

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్సిల్ కార్పొరేషన్ కు చెందిన భూమిలో నిర్మాణాలపై చర్య తీసుకుంటామని అధికారులు తెలియజేసిన, మీడియా ప్రతినిధులను ఎవ్వరిని రానివ్వకుండా సర్వే నెంబర్ 342లో అధికారులు కూల్చివేతలు చేపట్టారు. నిర్మించిన వారి సొంత ఇండ్లలలో నివాసం ఉంటున్న వాటిని వదిలేస్తాం అని చెప్పిన అధికారులు, సర్వేనెంబర్ 342 లో మాత్రం నివాసం ఉంటున్న వారి ఇంట్లోని వస్తువులు బయట పెట్టి, ఇంట్లో నివసిస్తున్న వారిని బయటకు పంపించి కూల్చివేతలు చేపట్టడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

హైడ్రా పై బాధితులు రాళ్ళ దాడి.

కేవలం గాజులరామరం సర్వే నెంబర్ 307లో కూల్చివేతలు చెయ్యాలని ఆదేశాలు ఉండగా 342 సర్వే నెంబర్ లో ఎటువంటి

ఆదేశాలు లేకుండా, బయటి ప్రపంచనికి తెలియకుండా మీడియాను రానివ్వకుండా వ్యూహాత్మకంగా కూల్చివేతలు చేపట్టి నిరుపేద బతుకులను రోడ్డుపాలు చేశారని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తమకు తెలంగాణ హై కోర్ట్ ఆర్డర్ ఉన్నదని అధికారులకు చూపించి బ్రతిమాలుతున్న లెక్క చేయకుండా తమ పై దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహించి హైడ్రా, పోలీస్, రెవిన్యూ అధికారులపై రాళ్లు రువ్వారు. ఈ దాడిలో నలుగురు అధికారులకు గాయపడ్డారు. జేసీబీ అద్దాలను ధ్వసం చేశారు. దాడికి పాలుపడిన ఇద్దరు యువకులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. స్థానికంగా ఉన్న బస్తి లీడర్ అబిద్ ను అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషనుకు తరలించారు.

హైడ్రా వచ్చింది ఉయ్యాలో.. మాకొంపలు కూలినై ఉయ్యాలో..

కూల్చివేతలను వెతిరేకిస్తూ గాజులరామరం, బాలయ్య బస్తీలో మహిళలు బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. హైడ్రా వచ్చింది ఉయ్యాలో.. మాకొంపలు కూలినై ఉయ్యాలో.. ఇప్పటికి మూడు సార్లు ఉయ్యాలో.. ఎవరికి చెపుకుందుము ఉయ్యాలో.. అంటూ కొరస్ తీసుకొని, చప్పట్లు కొట్టాల్సిన చోట తలను కొట్టుకున్నారు. ఆసందంగా నవ్వుతూ ఆడాల్సిన చోట కన్నీరుతో ఆడారు. హైడ్రా పై ఉన్న కోపంమంత పాట ద్వారా నిరసన వ్యక్తం చేశారు.

అర్హులైన నిరుపేదలకు న్యాయం జరిపిస్తా
పేదల నివసిస్తున్న ఇండ్లను కూల్చకూడదని హైడ్రాకు ముఖ్యమంత్రి ఆదేశాలు
మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

గాజులరామారం సర్వేనెంబర్ 307 లో హైడ్రా చేపట్టిన కూల్చివేతల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం గౌడ్ కూల్చివేతల ప్రాంతాన్ని సందర్శించి, పేద ప్రజల ఇళ్లు కూల్చివేయటం కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి అభిమతం కాదన్నారు. తాను ఎమ్మెల్యేగా పోలీస్ హౌసింగ్ చైర్మన్ గా ఉన్న పది సంవత్సరాల కాలంలో గాజులరామారంలోని ప్రభుత్వ స్థలాలన్నీ పచ్చని కొండలు , మైదానాలతో నిండి ఉండేవని 2014 నుండి 2023 వరకు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ స్థలాలన్నీ మాయమై కబ్జాదారుల చేతిలోకి వెళ్లాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కావడానికి స్థానిక పాలకులు అధికారుల అలసత్వమే కారణమని అందుకు ధన ప్రవాహమే కారణంగా పేర్కొన్నారు. ఎవరికి కావాల్సింది వారికి ముట్టజెప్పి ప్రభుత్వ స్థలాలను అప్పనంగా కబ్జాదారులు కాజేసారని ఎండగట్టారు. అర్హులైన నిరుపేదలు నష్టపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి వారికి న్యాయం చేసేలా చూస్తానని, పేదల నివసించే ఇండ్లను కూల్చివేయడం హైడ్రాభిమతం కాదని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగానే ఆదేశాలు ఇచ్చినట్లు కూన శ్రీశైలం గౌడ్ వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన అనుభవంతో గాజులరామారం డివిజన్లోని ప్రతి అణువు ప్రత్యేకంగా తెలుసుకున్నారని నిరుపేదలను నివస

గతుకుల రోడ్లపై తాత్కాలిక మరమ్మతులేనా ?

రాజన్న భక్తులకు గుంతల రోడ్ల స్వాగతం
ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు

వేములవాడ, సెప్టెంబర్ 21 (నినాదం) : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు గుంతల రోడ్లు స్వాగతం పలుకుతున్నాయి. పట్టణంలో ఎటు చూసిన రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. తిప్పాపూర్ బస్టాండ్, మోదకి, రెండవ బైపాస్ రోడ్లు, కోరుట్ల బస్టాండ్ రోడ్లతో పాటు ఆయా కాలనీలలో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. గత కొంతకాలంగా వర్షాలు పడుతుండడంతో ఆ రోడ్లన్నీ ప్రమాదకరంగా మారుతున్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికే పలుమార్లు గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికి నిరుపయోగంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలతో ఎప్పటిలాగే మళ్ళీ రోడ్లన్నీ గుంతలమయంగా మారుతున్నాయి. వాహనదారులకు కాకుండా పాదచారులకు కూడా రోడ్లపై వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారుతోంది. అధికారులు తూతూ మంత్రంగా తాత్కాలిక రిపేర్లు చేస్తుండడంతో డబ్బులు వృధా అవుతున్నాయని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు గతుకుల రోడ్లపై మొరం పోసినా మళ్ళీ యధా స్థితికి చేరుతుండడంతో నిధులన్నీ రోడ్లపాలవుతున్నాయని ఆరోపిస్తున్నారు. పట్టణంలో ఎటు వెళ్లిన గతుకుల రోడ్లే దర్శనమిస్తుండడంతో రాజన్న ఆలయానికి వస్తున్న భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు రోడ్లపై వర్షం నీరు నిలిచిన సందర్భాల్లో రోడ్లు ఏర్పడకపోవడంతో వాహనదారులు కిందపడి ప్రమాదం ఉన్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులపై దృష్టి పెట్టకుండా పక్కా రోడ్లు వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

సూచనలు సలహాలు ఇస్తే స్వీకరిస్తాం

జీఎస్టీ సంస్కరణలవల్ల జరిగిన నష్టమేంది
ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడమేంది
గెదేశ ఆర్థిక మంత్రి నిర్మలా దక్షిణాది వ్యక్తే కాదా
కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, సెప్టెంబర్ 21(నినాదం): జీఎస్టీ సంస్కరణలవల్ల ప్రజలకు జరిగిన నష్టమేమిటో చెప్పకుండా ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం సరికాదంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దక్షిణాది వ్యక్తేనని, నిజంగా జీఎస్టీ సంస్కరణలవల్ల ఏదైనా సమస్య ఉంటే ఆమె దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ ఈరోజు కరీంనగర్ లో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక బీజేపీ నేతలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ పతాక. చేనేత సహకారోద్యమ నేత. భరతమాత ఒంటిపై మెరిసే చేనేత వస్త్రం. నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబావుటా తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక తిరుగుబాటుకు తొలి బావుటా కొమరం భీమ నడయాడిన ఆదివాసీ మట్టిపూల పరిమళాలు వెదజల్లే నేలపై మెరిసిన పతాక బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత నిజాయితీకు నిలువు టద్దం.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఇంటినే త్యాగం చేసిన జల దృశ్య ప్రదాత కేసీఆర్ మొట్ట మొదట పార్టీ పెడతానంటే తన ఇంటినే టీఆర్ఎస్ ఆఫీస్ జల దృశ్యం గా మార్చి తెలంగాణ రాష్ట్ర అంకుర్పారణకు చేసిన మహనీయుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ. ఇయాళ ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ ఆయనను స్మరించుకునే అవకాశం వచ్చింది. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు బాపూజీ. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడు. చేనేత, చేతివృత్తుల కార్మికుల కంచంలో అన్నం మెతుకెచకుగా మారిన మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు బాపూజీ. ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం బాపూజీ సొంతం. తన జీవితమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం అనే లక్ష్యాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ,పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా మచ్చలేని నాయకుడిగా సేవలందిస్తూ ఈ తరం నాయకులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలుగు నేలపై సైకిల్ యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొట్ట మొదటి వ్యక్తి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు కొండా లక్ష్మణ్. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన బాపూజీ తన నివాస మైన 'జలదృశ్యం' లోనే తెలంగాణ రాష్ట్ర సమితికి పురుడు పోశారు. అంతే కాదు. తెలంగాణ తల్లికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం నినదించిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిన దేవేందర్ గౌడ్, ఆలె నరేంద్ర, గద్దర్, విమలక్క మహనీయుడు మన బాపూజీ కొండా లక్ష్మణ్ జీ. 96 సంవత్సరాల పండు ప్రాయంలో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేశారంటే బాపూజీకి తెలంగాణపట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. బాపూజీ విలువలు, త్యాగం, పట్టుదల, నిజాయితీ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీ యం. ఈ సందర్భంగా నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదొక్కటే.అన్నారు.అట్లాగే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా రేపటి నుండి 29 వరకు ప్రతి రోజు జీఎస్టీ సంస్కరణ వల్ల జరిగిన ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. జీఎస్టీపై పెద్ద ఎత్తున సంస్కరణలు తెచా. రేపటి నుండి జీఎస్టీ కొనుగోలు దారులకు, అమ్మకం దారులను సనన్మానిస్తాం. దుంద్రుష్టమేందంటే ఇడ్లీ దోశ, వడ అంటూ, సౌత్, నార్త్ అంటూ పనిలేనోళ్లు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నరు.

సెరికల్చర్‌లో సిరిసిల్ల జిల్లాకు ఉత్తమ అవార్డు

వేములవాడ, సెప్టెంబర్ 21 (నినాదం) : సేరికల్చర్ విభాగంలో పట్టు పురుగుల సాగు రంగాన్ని బలోపేతం చేయడంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఉత్తమ అవార్డు దక్కింది. జాయింట్ డైరెక్టర్ అఫ్ సేరి కల్చర్ లత, జిల్లా అధికారులు డాక్టర్ జి. మల్లికార్జున , జగన్ రావు లకు తెలంగాణకు ఉత్తమ జిల్లా అవార్డుతో బెంగళూరులోని సెంట్రల్ సిల్క్ బోర్డు సభ్య కార్యదర్శి సత్కరించారు. జిల్లా సమన్వయకర్తలుగా సెరికల్చర్ కార్యకలాపాలను ప్రోత్సహించి గ్రామాలలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. సెరికల్చర్ అభివృద్ధి యొక్క అన్ని అంశాలను కవర్ చేస్తూ అవగాహన ప్రచారాలు, రైతుల శిక్షణా సమావేశాలు, సాంకేతిక ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించడం, జిల్లాలో రైతుల జ్ఞానాన్ని పెంపొందించడానికి, పద్ధతులను మెరుగుపరచడానికి, పట్టు పురుగుల సాగు రంగాన్ని బలోపేతం చేయడానికి గణనీయమైన కృషి చేయడం తో అవార్డు దక్కినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

నాచారం, సెప్టెంబర్ 21 (నినాదం) : మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కే ఎల్ రెడ్డి నగర్ కాలనీలో 14 లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి స్థానిక కాలనీ నాయకులు యాకుబ్ రెడ్డి, చాందు సుల్తానా, శ్రీనివాస్, తిరుమల మిల్లినియం వాసులు శివ గౌడ్, రాజేష్, మూర్తి, సంతోషి శ్రీవాత్సవ, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్రన్ కబడ్డీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

-జిల్లా అధ్యక్షుడిగా ఎర్రబెల్లి సంపత్ రావు

జమ్మికుంట, సెప్టెంబర్ 21 (నినాదం): మాడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు కుంబం రాంరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం హుజూరాబాద్ లో కరీంనగర్ జిల్లా మాడ్రన్ కబడ్డీ కార్యవర్గాన్ని రాష్ట్ర బాధ్యుడు,ఎన్నికల ఇన్చార్జి ఆరే తిరుపతి సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎర్రబెల్లి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శిగా మావునూరి అంజయ్య, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బానోతు పరమరామ్ జాయింట్ సెక్రటరీ గా బుర్ర అజయ్, కోశాధికారిగా యేముల రవి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు.జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సంపత్ రావు మాట్లాడుతూ జిల్లాలో మాడ్రన్ కబడ్డీని విస్తరించడానికి, క్రీడాకారుల అభ్యున్నతి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.నూతనంగా ఎన్నికైన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు (ఫౌండర్) కుంభం రామ్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగింజల రాజారావు గార్లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి సుమారు 100 మంది కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో ఉద్రిక్తత

వికారాబాద్, సెప్టెంబర్ 21(నినాదం): వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దర్గా తో పాటు, స్మశాన వాటిక తొలగింపు ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్ బి గుల్షన్ ని అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేసి, రహస్య ప్రదేశానికి తరలించినందుకు నిరసనగా ఆదివారం ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో బైఠాయించిన ముస్లిం సంఘాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దర్గాను తిరిగి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో భారీగా పోలీసులను మొహరించారు.

మార్క్ ఫెడ్ గ్రౌండ్‌లో రాంలీలా కార్యక్రమం బ్రహ్మాండంగా చేద్దాం

కరీంనగర్, సెప్టెంబర్ 21(నినాదం) : గత పదిహేను సంవత్సరాలుగా మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో జరుగుతున్న రాంలీలా కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా బ్రహ్మాండంగా నిర్వహిద్దామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఏర్పాట్లు స్థానిక మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,బోనాల శ్రీకాంత్, దిండిగాల మహేష్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ రావు,గంధం శ్రీనివాస్ గౌడ్,హరీష్ గౌడ్ తదితరులతో కలిసి ఉదయం వాకర్స్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు.గతంలో చేసిన వారి అనుభవాలు తీసుకొని సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అందరితో కలిసి ఈ కార్యక్రమం విజయవంతం చేద్దామని నరేందర్ రెడ్డి అన్నారు.సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదివార రోజు ఉదయం మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో మార్నింగ్ వాక్ చేశారు. ప్రజలతో కలసి నడుస్తూ ఆరోగ్యకరమైన జీవన శైలి ప్రాముఖ్యతను ఆయన వివరించారు.చైర్మన్ మాట్లాడుతూ, రోజువారీ నడక శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను ఇస్తుందిఅని అన్నారు గ్రౌండ్ లో సమస్యలు చైర్మన్ కు విన్నవించుకున్నారు వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు అనంతరం షాల్వా తో సన్మానించారు. మార్నింగ్ వాక్ సమయంలో నాయకులు,కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

చల్ల దంపతులను
సన్మానించిన మున్నూరు కాపులు

కరీంనగర్, సెప్టెంబర్ 21 (నినాదం): శనివారం రోజున మంకమ్మ తోట మీకోసం కార్యాలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరి శంకర్ దంపతులుకు సన్మానం చేసిన, మున్నూరు కాపు సంఘ సభ్యులు గత నెల లో అమెరికాలోని మున్నూరు కాపు అసోసియేషన్ గ్లోబల్ జిఏంఏ ఆత్మీయ సమ్మేళనములో పాల్గొనుటకు అమెరికా కు వెళ్లిన హరి శంకర్ దంపతులు, తిరిగి అమెరికా నుండి కరీంనగర్ కు వచ్చిన సందర్భంగా నగర మున్నూరు కాపులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు ఆఫీస్సియాల్ సభ్యులు ఆది మల్లేశం పటేల్, మాట్లాడుతూ, మున్నూరు కాపు బిడ్డలు మాజీ డిప్యూటీ మేయర్ విదేశీ పర్యటన విజయవంతగా ముగించుకొని రావడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమం లో సత్తినేని శ్రీనివాస్, ముప్పిడి సునీల్ పటేల్, మురళి, గుమ్మడి పటేల్, హుజురాబాద్ శీను, చేతి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పారమిత ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు

కరీంనగర్, సెప్టెంబర్ 21(నినాదం): స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇట్టి ఉత్సవాలను పారమిత పాఠశాలల డైరెక్టరీ ప్రసూన ప్రసాదరావు ప్రారంభిచారు. ఇట్టి ఉత్సవాలలో పారమిత విద్యార్థుల తల్లులు స్వయంగా వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి వివిధ రకాల పాటలతో నృత్యాలు చేస్తూ, అమ్మవారిని కొలిచిన వైనం అందరిని ఆకట్టుకున్నది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ ఇది. ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాద రావు మాట్లాడుతూ, భగవంతునికి పుష్పాలతో పూజ చేయడం సహజం కాని మన తెలంగాణలో భగవంతుని పూజకు సమర్పించే పుష్పాలకుపూజ చేయడం గొప్పనైన ఆచారం. వివధ రకాల పూలను ఒక దగ్గర చేర్చి అందులో గౌరమ్మను పసుపుతో ఉంచి పూజించే విధానం గొప్పది. ఇట్టి ఉత్సవాలలో పాల్గొన్న తల్లులకు బతుకమ్మపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఇ. ప్రసాద రావు తెలంగాణా ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాద రావు, పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, ప్రాచీ, వియుఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజి, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

జాతీయస్థాయి అవార్డుకు
యువకుడు ఎంపిక

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్న యువకుడు
ప్రత్యేకంగా అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, సెప్టెంబర్ 21 (నినాదం) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన వంగపల్లి మణిసాయి జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్నాడు. గ్రామానికి చెందిన వంగపల్లి మల్లేశం భాగ్య దంపతుల కుమారుడు మణిసాయి మై భారత్ ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గెలుచుకున్న సందర్భంగా ఈనెల 29వ తేదీన ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నాడు. ఈ సందర్భంగా యువకుడు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశాడు. రాష్ట్రపతి అవార్డు గెలుచుకున్న సందర్భంగా విద్యార్థితో పాటు ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఎమ్మెల్యే స్వీట్ తినిపించి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

తోట సాగర్‌ను పరామర్శించిన
కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్, సెప్టెం బర్ 21(నినాదం): బిజెపి నాయకుడు , ఏడవ డివిజన్ హౌ సింగ్ బోర్డ్ కాంటె స్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఇటీ వల మైల్డ్ హార్ట్ స్ట్రోక్ తో అనారోగ్య బారిన పడ్డారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తోట సాగర్ అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఫోన్లో మాట్లాడిఆందోళన చెందవద్దని , ధైర్యంగా ఉండాలని నేనున్నాననే భరోసాను తోట సాగర్ కు కల్పించారు. అయితే ఆదివారం రోజున తోట సాగర్ ఇంటికి నేరుగా కేంద్రమంత్రి బండి సంజయ్ వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మాజి మేయర్ సునీల్ రావు , బిజెపి ఈస్ట్ జోన్ నాయకులు , హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రముఖులు , పెద్దలు తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

సిరిసేడు లో పోలీసుల కార్డన్ సెర్చ్

సరైన ధ్రువపత్రాలు లేని 88 వాహనాలు సీజ్
యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి

జమ్మికుంట, సెప్టెంబర్ 21 (నినాదం) : ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఆదివారం ఉదయం నాలుగు గంటల నుండి దాదాపు 50 మంది పోలీసులతో గ్రామాన్ని జల్లెడ పట్టారు. హుజురాబాద్ ఏసిపి మాధవి జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సిరిసేడు గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గల్లీని తిరుగుతూ సరైన ధ్రువపత్రాలు లేని 16 ట్రాక్టర్లను 72 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై ఉన్న చలానాలను పోలీసులు వాహన యజమానుల నుండి కట్టించుకున్నారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఏసిపి మాధవి మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అక్రమంగా ఇసుక రవాణా చేసిన రేషన్ బియ్యం దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై రాజకుమార్ వీణవంక ఎస్సై అవుల తిరుపతి తోపాటు సబ్ డివిజన్ పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

రామ్‌లీల ఉత్సవాలను జయప్రదం చేయాలి

చింతకుంటలో జరిగే రామ్ లీలా ఉత్సవాలు జయప్రదం చేయండి
మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపు

కరీంనగర్, సెప్టెంబర్ 21(నినాదం)
దసరా ఉత్సవాల్లో భాగంగా చింతకుంట లోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద మొట్టమొదటిసారి రామ్ లీలా ఉత్సవాలను వచ్చే నెల రెండో తారీఖున పెద్ద ఎత్తున నిర్వహించడానికి మంజునాథ యూత్ ఫ్రెండ్స్ గుర్రాల జయప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడు తూ, ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించనుకునే పండుగ దసరా పండుగని ఈ పండుగకు చింతకుంట గ్రామంలో మొదటిసారి రామ్ లీలా ఉత్సవాల నిర్వహిం చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ కొత్తపల్లి మండల వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ , బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేణి

భూభారతి చట్టంలో సేవలకు ప్రాధాన్యత కల్పించాలి

కరీంనగర్, సెప్టెంబర్ 21 (నినాదం): ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ లైసెన్స్ సర్వేయర్లు, భూభారతి చట్టంలో తమ సేవలకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ, జిల్లా టీవీన్జీఓ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.గత 20 సంవత్సరాలుగా 52 మంది సర్వేయర్లు వివిధ మండల తహసీల్దార్ కార్యాలయాల్లో లైసెన్స్ సర్వేయర్లుగా విధులు నిర్వర్తించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న భూభారతి చట్టం లో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసినందున, ఈ సేవలను మొదటి ప్రాధాన్యతగా సీనియర్ లైసెన్స్ సర్వేయర్లతో చేశారు.ఈ సందర్భంగా వినియోగించు కోవాలని విజ్ఞప్తి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే చర్యలు తీసుకుంటాను అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ రాష్ట్ర కార్యదర్శి సర్దార్ హర్మిందర్ సింగ్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ యూనియన్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్, కార్యదర్శి పి. జీవన్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా లైసెన్స్ సర్వేయర్ యూనియన్ అధ్యక్షుడు పి. జగన్ మోహన్, కార్యదర్శి కే. విజేందర్ రెడ్డి, అలాగే సర్వేయర్లు ఏ. వెంకటేశం, లక్ష్మణ్, కరుణాకర్, కృష్ణ, కే. సురేష్, కే. రాజు, గోపాల్, జి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 21 (నినాదం) : రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే.శివసేనారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 11వ అంతర్ జిల్లా సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ సెపక్ తక్రా చాంపియన్షిప్ క్రీడా పోటీలకు శివసేనారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ క్రీడలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ బి.శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు ప్రముఖ క్రీడాకారుడు, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చాంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్, ఆదిలాబాద్ జట్ల మధ్య ఆటల పోటీలను ప్రారంభించారు.ఈ టోర్నమెంట్ లో తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాల వారీగా ఒక్కో జిల్లా నుంచి మెన్స్ ఉమెన్స్ రెండు జట్లు చొప్పున మొత్తం 20 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో రూ.800 కోట్లు క్రీడలకు కేటాయించిందని చెప్పారు. రాష్ట్రంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. సెపక్ తాక్రా క్రీడకు సంబంధించి బాల్స్ కొనుగోలు చేసేందుకు కొంత ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందని, ఇందుకు సంబంధించి అట్టి క్రీడకు సంబంధించిన అసోసియేషన్ వారు తమకు నివేదిక ఇస్తే మలేషియా నుంచి బంతుల్ని తెప్పించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తామన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తామని, క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించి మెడల్స్ తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో మైదానాలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు చేస్తోందని చెప్పారు.ఇక వనపర్తి జిల్లాకు రూ.57 కోట్లతో స్పోర్ట్స్ స్కూల్ శాంక్షన్ చేయడం జరిగిందని చెప్పారు.వచ్చే ఏడాదికి వనపర్తిలో ఇండోర్ స్టేడియం అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఇటీవల కాలంలో విద్యార్థులు క్రీడలు నుంచి దూరం కావడం వల్ల మానసికంగా, శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లల్ని క్రీడల వైపు దృష్టి సాధించేలా ప్రోత్సహించాలన్నారు.క్రీడలు ఎంత ఎక్కువగా ఆడితే అంతగా ఆరోగ్య తెలంగాణను నిర్మించగలమని, అంతేకాకుండా విద్యార్థులను ఇతర చెడు వ్యసనాల వైపు మళ్లకుండా కాపాడగలమన్నారు.ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని సాధించేవరకు కష్టపడాలని, గత ఏడాది తెలంగాణ నుంచి పారా ఒలంపిక్స్ లో మెడల్ సాధించిన దీప్తి జీవాంజిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి విద్యాపర్తి మాత్రమే కాదని క్రీడలకు కూడా నిలయమని అన్నారు.క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి వనపర్తి వారే కావడం, రాష్ట్ర క్రీడా మంత్రి కూడా ఉమ్మడి పాలమూరు జిల్లా వారే కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. సీఎం రేవంత్ కూడా క్రీడల పట్ల చాలా మక్కువ ఉంటుందని, ఇక్కడే చదువుకొని ఇక్కడే అనేక క్రీడల్లో పాల్గొన్నారన్నారు.క్రీడాకారులకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా హైదరాబాదులోని క్రీడా ప్రాధికార సంస్థకు వెళ్లి కలిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు.వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేసిందని, అదేవిధంగా పెద్దమందడి, ఘనపూర్ మండలాలకు మినీ స్టేడియాలు శాంక్షన్ చేసిన సీఎంకు, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కు ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కేంద్రానికి సమీపంలో 9 ఎకరాల్లో క్రికెట్ కోసం స్థలాన్ని కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకోవడమే కాకుండా, అన్ని రంగాల్లో రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.సెపక్ తాక్రా క్రీడల్లో రాణించి ఇన్కమ్ టాక్స్ విభాగంలో ఉద్యోగాన్ని సంపాదించిన ఘనపురం అమ్మాయి సవతను ఎమ్మెల్యే అభినందించారు.ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అందరూ క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సెపక్ తాక్రా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సెక్రెటరీ పబ్బ భాస్కర్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి సన్నిధిలో మహా మృత్యుంజయ హోమం

కోదాడ, సెప్టెంబర్ 21(నినాదం): తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి జాతీయ విభాగం నిర్ణయం మేరకు ప్రతి అమావాస్య సంద ర్భంగా నిర్వహించే మహా మృత్యుంజయ హోమం ఆదివారం ఘనంగా నిర్వ హించారు. అప మృత్యు భయం, సమస్త దోషాలు, తొలగి ప్రజలు సుఖశాంతు లతో ఉండాలని హోమం నిర్వహించినట్లుగా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. దాతలుగా హనుమకొండ వాస్తవ్యులు కోనబోయిన రాజు మహేందర్, మంగతా యారమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి కిషన్ రావు, కోమరగిరి సాయి, ప్రమోద్ గాదం శ్రీను గరిదేపల్లి ఉపేందర్, యాగ్నిక స్వామి, తీర్థం వెంకటేష్ శర్మ భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంప్రదాయ ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచేదే బతుకమ్మ పండగ

మాంటిస్టోరీ మీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో
ముందస్తుగా బతకమ్మ పండగ వేడుకలు
స్కూల్ కరస్పాండెంట్ లిమిగాస్పెర్

డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 21(నినాదం) : తెలంగాణ సాంప్రదాయ ఆచార వ్యవహారాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మాంటిస్టోరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవం సందర్భంగా బతుకమ్మ పాటలతో పాటు సాంప్రదాయ ఆటలు,జానపద నృత్యాలు విద్యార్థినులను ఆకట్టుకున్నాయి.విద్యార్థినులు గుంద్రంగా నిలిచి సుమధుర స్వరాలతో బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లతో ఉత్సవానికి మరో వన్నెను చేకూర్చారు. బతుకమ్మ ఉయ్యాలో పాటలతో కళాశాల వాతావరణం ఆధ్యాత్మిక ఉల్లాసంతో మార్మోగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్కూల్ కరస్పాండెంట్ లిమి గాస్పెర్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళా టీచర్లు,విద్యార్థినులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంస్కృతిక కార్యక్రమాలకు మాంటిస్టోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఎల్లప్పుడూ ముందుంటుందని,తెలంగాణ రాష్ట్రంలో పూలను దేవతలుగా కొలిచి మొక్కే సంప్రదాయం ఎంతో అద్భుతంగా ఉంటుందన్నారు. బతుకమ్మ పండుగను మహిళలు ప్రత్యేకంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా టీచర్లు, విద్యార్థినులు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

సామాజిక పరివర్తనే సంఘ్ లక్ష్యం

సూతనకల్ సెప్టెంబర్ 21నినాదం : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ ఏడాది విజయదశమి రోజున వందేళ్లు పూర్తిచేసు కుబోతుందని ఆదివారం మండల కేంద్రం సూతనకల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాంతీయ శతాబ్ది ఉత్సవాల వేడుకలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా విభాగ్ శ్రేధర్ జీ అన్నారు.ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పంచ పరివర్తనలు సాధించాలని సామాజిక సమరస్యం,కుటుంబ విలువల పరిరక్షణ పర్యావరణ స్ప్రహ,జాతి గౌరవం పౌరవిధుల పట్ల ఆర్ఎస్ఎస్ ద్వారా ఎంతో మంది గ్రామీణ నిరుపేద విద్యార్థులను విద్యావంతులుగా, ఉత్తమ దేశ భక్తి పౌరులుగా తీర్చిదిద్దడంలో సంఘం ఎనలేని కృషి చేసిందని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో కంద విభాగం నకరికంటి వెంకన్న, మండల ప్రముఖులు నారాయణరెడ్డి, సంజీవరెడ్డి, స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకుందాం

జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 21(నినాదం) : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తూ జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు తాల లేక ఇటీవల ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగి మధు సూదన్ ని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వలన ఉద్యోగులు ఆత్మహత్య లకు పాల్పడవద్దని మనోధైర్యంతో సమస్యలను ఎదుర్కొని పోరాటం చేయా లని తెలిపారు. అధికారులు ఇప్పుటికైనా స్పందించి త్వరగా పెండింగ్లో ఉన్న జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మీ అందరికీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షులు శివశంకర్, సూర్యాపేట జిల్లా జేఏసీ అధ్యక్షులు చీకూరి అశోక్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండి జహీర్, జిల్లా జేఏసీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి దశరథ జిల్లా జేఏసీ జాయింట్ సెక్రెటరీ బొజ్జ నిరన్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ పోలేపాక నవీన్ కుమార్, సభ్యులు అరవింద్ , అరుణ్ కుమార్ ,బిక్షం, సైదులు ,అరవింద్ కుమార్ , కొత్తపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం.. మాజీ ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దహనం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విస్లావత్ దేవన్ మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉండి అభివృద్ధియే లక్ష్యంగా పాటుపడే ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు అంతేకాకుండా ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గాన్ని సత్యనారాయణరావు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దుతుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏ విధంగా కూడా బీఆర్ఎస్ పార్టీకి ఓటు పడదని తెలిసి ఉనికి చాటుకోవడం కోసం కొందరు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ నాయకులు రేవంత్ రెడ్డి, సత్తన్న దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఇంకొసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని, తమ నాయకినిపై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు బేతల్లి మధుకర్ రెడ్డి, సీనియర్ నాయకులు చల్లూరి సమ్మయ్య, మాజీ కౌన్సిలర్ లు దాట్ల శ్రీనివాస్, సజ్జనపు స్వామి, చల్ల రేణుక, పొనుగంటి హారిక, పైడిపల్లి రమేష్, శ్రీనివాస్,బొతు రాజేష్, పొనకంటి శ్రీనివాస్, అంబాల శ్రీను, సాంబమూర్తి, ముంజాల రవీందర్,మహేష్ రెడ్డి, నాగపురి సమ్మయ్య, సహదేవ్, రమేష్, గురిజాల రవీందర్,మహేష్,సురేష్, మహిళ నాయకురాళ్ల మాలతి, పద్మావతి,కోమల తదితరులు పాల్గొన్నారు.

ఎస్పై గోవర్ధన్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

నల్లబెల్లి, సెప్టెంబర్ 21 (నినాదం): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం క్రాస్%-%మూడు చెక్కలపల్లి రహదారిపై ఎస్ఐ గోవర్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఎస్సై గోవర్ధన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించాలంటే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చుఅని త్రిబుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం. మద్యం సేవించి వాహనం నడుపడం అనేది కేవలం చట్ట విరుద్ధమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకారణమని, తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పలువురి వాహనాలను ఆపి తనిఖీ చేసి, నియమాలు ఉల్లంఘించిన వారికి కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎస్సై గోవర్ధన్ సిబ్బందితో కలిసి డ్రైవింగ్లో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ తనిఖీల వలన గ్రామీణ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియమాల పట్ల మరింత చైతన్యం ఏర్పడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్పై ఆరోపణలు అవాస్తవం

మిర్యాలగూడ సెప్టెంబర్ 21 (నినాదం): మిర్యాలగూడఎమ్మెల్యే బి ఎల్ ఆర్ , పై బీజేపీ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవమని టిపిసిసి సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య, రామలింగయ్య యాదవ్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకులు గుండు నరేందర్, బెజ్జం సాయి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కమర్షియల్ మైండ్ అని సొంత ఆస్పత్రిలో గర్భిణీలకు స్కానింగ్ చేసి ఆడపిల్లలు పుట్టే వారికి మహిళలకు అబార్షన్ చేసి పైసలు సంపాదించుకునే వాడని, అలాంటి వారికి రైతు కష్టాలు ఏమీ అర్థం అవుతాయని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ ఆర్, సీనియర్ నాయకులు పెద్దలు జానారెడ్డి పై విమర్శలు చేయడం సరి కాదన్నారు. యూరియా కుంభకోణం జరిగిందని చెప్పడంలో వాస్తవం లేదని నిజంగా దమ్ము ధైర్యం ఉంటే జరిగిన కుంభకో ణంపై కేంద్ర ప్రభుత్వం సహకారంతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి యూరియాను జిల్లాకు సరఫరా చేయించడంలో పూర్తి గా విఫలమైన బిజెపి జిల్లా నాయకత్వం ఇప్పుడు ప్రజలను, రైతులను పక్కదోవ పట్టించేందుకు బిఎల్ఆర్, కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. నిత్యం సేవా దృక్పథంతో ప్రజలకు సేవలు అందించే బి ఎల్ ఆర్ పై అవినీతి అంటగట్టడం కాదని, దమ్ముంటే నిరూపించాలని సవాలు విసిరారు. నాగం వర్షిత్ రెడ్డి చేసిన ఆరోపణలు వెంటనే ఉపసంహరించు కోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. మతం పేరిట రాజకీయాలు చేసే వర్షిత్ రెడ్డి ఏనాడైనా హిందువులకు ఒక యూరియా కట్ట ఉచితంగా ఇచ్చావా అని ప్రశ్నించారు. తక్షణమే బిఎల్ఆర్ కు, నియోజవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. నాగం వర్షిత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పైడిమర్రి నరసింహారావు, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి గంధం, రామకృష్ణ, అజహర్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసియు విభాగంలో కే భార్గవ్ పై సస్పెన్షన్ వేటు

నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 21 (నినాదం): నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఐసీయు విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ కే. భార్గవ్ ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆమె సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేస్తూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి లోని ఐసి యు లో పనిచేసే కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమకు ఏప్రిల్ 2025 నుండి ఇప్పటివరకు జీతాలు రాలేదని ప్రజా వాణిలో దరఖాస్తు సమర్పించడం జరిగిందని, ఈ విషయం పై విచారించగా ఐసీయూలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధిం చిన ఆల్ఫా స్వయం శక్తి సంఘం కాంట్రాక్టు పీరియడ్ ఈ సంవత్సరం మార్చి 31 తో ముగిసిం దని, అయితే 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త ఏజెన్సీకి కేటాయించడం లేదా అదే ఏజెన్సీని రెన్యువల్ చేసే విషయమై సీనియర్ అసిస్టెంట్ కే. భార్గవ జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎలాంటి ఫైల్ ను సమర్పించలేదని తెలిపారు. అందువల్ల అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వహించినందుకుగాను తక్షణమే భార్గవ్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. క్రమశిక్షణ చర్యల ప్రక్రియ పూర్తయ్యే వరకు భార్గవ్ సస్పెన్షన్ లో కొనసాగుతారని, సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా భార్గవ్ కార్య స్థానాన్ని వదిలి వెళ్ళకూడదని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

కాళేశ్వర క్షేత్రంలో మహా అన్న ప్రసాద వితరణ

మహదేవపూర్ సెప్టెంబర్21 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపుర్ మండల లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం మహాలయ అమవాస్యను పురస్కరించుకొని మహాదేవపూర్ వాస్తవ్యులు నూక సత్యనారాయణ అతని వరంగల్ మిత్రులు కలిసి మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మహదేవపూర్ పి ఎస్ ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయావరణలో అన్న ప్రసాదం వితరణ చేయాలని సంకల్పించుకొని కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రేవల్లి మమత నాగరాజు, దేవస్థానం మాజీ డైరెక్టర్లు గందేసిరి సత్యనారాయణ, మేంగాని అశోక్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 21 (నినాదం): వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా షేక్ జహంగీర్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఇస్లాం మతానికి పునాదిరాయి వేశాడని ఆయన పేర్కొన్నారు. ఆయన జీవితంలో అనేక ఘటనలు చిన్న వయసులోనే దైవిక దోత్యాకాలు పొందడం, కురాన్ బోధించడంలో ప్రవక్తగా ఇస్లామిక్ సందేశాన్ని ప్రచారం చేయడంలో చివర వరకు ఆయన తన అంతిమ పోరాటం చేశాడని ఆయన పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిసి మెలిసి ఉండాలనే లక్ష్యంతో మహమ్మద్ ప్రవక్త సూచించిన ఆదేశాలను, ఆచారాలను, సందేశాలను ఇప్పటికీ భారతదేశంలోని ముస్లిం సోదరులు పాటిస్తున్నారని ఆయన వెల్లడించారు.మహమ్మద్ ప్రవక్త చేసిన సేవలను దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఆత్యాధునికంగా మానవుడు జీవించడానికి ఇస్లాం మతం ఎంతో ఉపయోగపడుతుందని, మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని షేక్ జహంగీర్ అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గాంధీనగర్ ముస్లిం యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

చింతపల్లి, సెప్టెంబర్ 21(నినాదం) : మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంగిలి పూల బతుకమ్మ పండుగను ఆదివారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో, బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎక్స్ రోడ్ వద్ద ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాల ప్రాంగణాల్లో మహిళలు రంగురంగుల పూలతోఎంతో సుందరంగా అలంకరించిన బతుకమ్మ లను పేర్చి, సూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో చక్కగా బతుకమ్మ ఆటలను ఆడారు. బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం, బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించారు.

నిరుపేదలకు విద్య వైద్యం ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

కోదాడ నియోజకవర్గ అభివృద్ధికై అనేక అభివృద్ధి కార్యక్రమాలు
పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...
నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు
భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

కోదాడ, సెప్టెంబర్ 21 (నినాదం): కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి నిరుపేదకు ఉచితంగా విద్య వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం చేయబడుతున్న వంద పడకల ఆసుపత్రి పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... పేదవాడికి పెద్ద జబ్బు చేస్తే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోలేక అనేకమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని, వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి లేకుండా ఉండేందుకు కోదాడలో కోట్ల రూపాయల నిధులతో 100 పడుకుల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామన్నారు.నిర్మాణం పూర్తి చేసుకుని కోదాడ ప్రజలకు ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే అనేకమంది పేదలకు వైద్యం పరంగా బాసటగా నిలుస్తుంది అన్నారు. ఆస్పత్రి నిర్మాణ విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యంతోపాటు విద్యకు కూడా అధిక ప్రాధాన్యత కలిగిస్తున్నామని.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం బతుకమ్మ

పూల కొనుగోలు కోసం కిటకిటలాడిన గాంధీ చౌరస్తా

ఎంగిలి పూల బతుకమ్మ ఆటకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్

జమ్మికుంట, సెప్టెంబర్ 21 (నినాదం): తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకి ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పట్టణ ప్రజలు ఉదయం నుండి సామాగ్రి కొనుగోలు చేయడానికి రావడంతో పట్టణంలోని గాంధీ చౌరస్తా పూలతో కలకలలాడింది. ఆదివారం నుండి ప్రారంభమైన ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో సామాగ్రి కొనుగోలు చేసి బతుకమ్మను పేర్చి ఆటకు సిద్ధమయ్యారు. మూడు పంట గల సమ్మేళనంగా జరుపుకునే పసందైన వేడుక బతుకమ్మ పండుగ. ఆదివారం నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహించడానికి పట్టణంలోని పలు ప్రాంతాలలో మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో శివాలయం వద్ద బతుకమ్మ ఆడుకోవడానికి అధికారులు ఏర్పాటు చేశారు. అలాగే కొత్తపల్లిలో బతుకమ్మ పండుగను ఆడుకోవడానికి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలి పారు. దీంతోపాటు మోత్కుల గూడెం లో కూడా మహిళలు బతుకమ్మ ఆడుకోవడా నికి ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ పేర్కొన్నారు.

మహిళలకు ఇష్టమైన పండుగ బతుకమ్మ..

తెలంగాణలో మహిళలు ఎంతగానో ఇష్టపడే పండుగలలో బతుకమ్మ పండుగ మొదటి స్థానంలో ఉంటుంది. ధన పేద తేడా లేకుండా ఎవరికి వారు బతుకమ్మ పండుగను వారి స్థాయికి తగ్గట్టుగా అం దరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకో వడం ఆనవాయితీగా వస్తుంది. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ పండుగ ప్రతిరోజు పూల కోసం మహిళలు పిల్ల లు పురుషులు పెద్దలు అందరు కూడా వివిధ రకాల పూలను సేకరించి రంగు రంగుల బతుకమ్మను తయారుచేసి గ్రా మాలలో సావిడిల దగ్గర ఆడుకోవడం కనబడుతుంది. బతుకమ్మ ఉత్సవాలతో పాటు దేవీ నవరాత్రు ఉత్సవాలు కూడా నేటి నుండి ప్రారంభం కానున్న సంద ర్భంలో యువకులు అమ్మవారి దీక్ష తీసు కొని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సకల ఏర్పాటు చేస్తున్నారు. చిన్నపిల్లల నుండి మొదలు కొని ముసలి వాళ్ళ వరకు బతుకమ్మ ఆటకు బయలుదేరి రావడం తెలంగాణ లో బతుకమ్మ పండుగకు ఉన్న ప్రత్యేకత. రాష్ట్ర ప్రభుత్వం కూడా బతుకమ్మ పండు గ కోసం ప్రత్యేక ఏర్పాటు చేయడం జరు గుతుంది. బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా డ్వా క్రా గ్రూపు మహిళలకు రెండు చీరలను త్వరలోనే అందించడానికి ఏర్పాటు చేస్తున్నారు.

నేటి నుంచి ఘనంగా ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

మంథని టౌన్ సెప్టెంబర్ 21 (నినాదం): మంథని పట్టణంలోని మహా లక్ష్మి అమ్మవారి దేవాలయంలో సోమవారం నుండి శరన్న వరాత్రి ఉత్సవాలు ప్రారంభమై అక్టోబర్ 2 వ తేదీ గురువారం వరకు ఈ ఉత్సవాలు నిర్వ హించబడతాయని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రారంభం రోజున అమ్మవారి ఆలయంలో ఉదయం 6 గంటలకు అఖండ దీపారాధన, పుణ్య వాచనము, 7 గంటల 45 నిమిషములకు కలశ స్థాపన, 9 గంటలకు నాద బ్రహ్మ సప్తాహ దీక్ష, ఈనెల 28 ఆదివారం రోజున రాత్రి 9 గంటలకు చక్రిభజన, 29 సోమవారం రోజున గోపాల కాలువలు, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. రాత్రి 9 గంటలకు భజన, లలిత, దుర్గా జననము, పవళింపు సేవ, ఆశీర్వచనము కార్యక్రమములు నిర్వహించ బడతాయని అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ దేవతా స్వరూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు జరపడం ఒక సాంప్రదాయ మని వారు తెలిపారు. ఆధ్యాత్మికత భావమును మానవులు పెంపొందించు కోవడానికి ఈ నవరాత్రి ఉత్సవాలు ఎంతో దోహదం చేస్తా యన్నారు.అలాగే ఈ నవరాత్రుల్లో దీక్ష చేపట్టిన వారికి అమ్మవారు సచ్చిదానందాన్ని ప్రసాదిస్తుందని నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని మనసారా కొలిస్తే మానవులు ఆత్మ జ్ఞానాన్ని సంపాదించు కోగలుగుతారన్నారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నవరాత్రి వైభవం : పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని అందంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల్లో విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ నవరాత్రులో ముత్తైదువులు అమ్మవారిని పూజించు కోవడం వల్ల ఎంతో శుభం కలుగుతుందని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం. నవరాత్రి ఉత్సవాల్లోని దసరా పండుగ చివరి రోజున అమ్మవారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిస్తారు. ప్రతి వాడలోను ఉట్టి కట్టి ఉట్టిని పగల గొడతారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిది రోజుల పాటు ఎక్కాహం (నిరంతర) సామూహిక భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. అలాగే తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది కావున ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

గ్రామగ్రామాన బిజెపి గెలుపే లక్ష్యం

-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం

పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 21(నినాదం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే భారతీయ జనతాపార్టీ అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం స్పష్టం చేశారు.ఆదివారం బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేకరులతో మాట్లా డుతూ,దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి విజయభేరి మోగిస్తోందని, ఆశయంతో తెలంగాణాలో కమలం జెండా ఎగిరెస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారెంటీలు,420 హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలం అయ్యిందని, రైతులకు సరిపడా యూరియా అందించలేక చేతులెత్తేసిందని ఆరో పించారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కోరినంత యూరియా ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సకాలంలో రాష్ట్రానికి సరఫరా చేసిందని,అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలవల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.30యేళ్ళుగా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన తనను గుర్తించి కీలకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం పట్ల సదానందం ఆనందం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి,జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో డ్రైవర్ శేఖర్ గౌడ్ కుమారుడికి మెడిసిన్ సీటు

సుల్తానాబాద్,సెప్టెంబర్ 21 (నినాదం): తొగర్రాయి గ్రామానికి చెందిన పనుగట్ల అవినాష్ గౌడ్ మెడిసిన్ సీటు పొందాడు.నిట్ లో1485 తె లంగాణ రాష్ట్ర ర్యాంక్ తో పెద్దపల్లి జిల్లారామ గుం డం వైద్య కళాశాల లోమెడిసిన్ సీటుసాధించాడు. సుల్తానాబాద్ మండలం తొగర్రాయిగ్రామానికి చెం దిన పనుగట్ల శేఖర్ గౌడ్ 25 సంవత్సరాల నుండి రాత్రి అనక పగలనక ఆటో నడుపుతూ కుమారు డు అవినాష్ ఉన్నత చదువులు చదివించాడు. తన తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ప ట్టుదలతో అవినాష్ 1485 రాష్ట్ర ర్యాంకుతో రా మగుండం మెడికల్ వైద్యశాలలో ఎంబిబిఎస్ సీ టు పొందాడు. శేఖర్ మాట్లాడుతూ, తన కుమా రుడు అవినాష్ మా ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీటు సాధించినందు కు సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఓ బి సి మండల అధ్యక్షుడు చిటవేణి సదయ్య అవినాష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

హెచ్-1బి వీసా ఫీజు పెంపు - మధ్యతరగతి విద్యార్థులకు భారం

చేవెళ్ల సెప్టెంబర్ 21 (నినాదం):- అమెరికా ప్రభుత్వం తాజాగా ప్రకటించిన హెచ్-1బి వీసా కొత్త దరఖాస్తు ఫీజు భారీ పెంపుపై చేవెళ్ల భారతీయ జనతా పార్టీ యువనేత డా. మల్లారి వైభవ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ నిర్ణయం మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు, ఐటీ నిపుణులు, ఇంజనీర్లు, వైద్యులు వంటి ప్రతిభావంతుల యువతకు పెద్ద ఆర్థిక భారంగా మారుతుందన్నారు. అమెరికాలో ఉన్నత విద్య, ఉపాధి కోసం వెళ్ళాలనుకునే ప్రతిభావంతులు వెనకడుగు వేయవలసి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన చెందారు. ఈ నిర్ణయం ప్రతిభ వలస (టాలెంట్ డ్రెయిన్) ను ప్రోత్సహిస్తూ ఇతర దేశాలకు వలస వెళ్లే అవకాశాలను పెంచుతుందని, భారత్%-%అమెరికా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శప్రాయం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శప్రాయమైనదని, తెలంగాణ ఉద్యమంలో మొదటి మంత్రి పదవిని త్యాగం చేసిన నాయకుడిగా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పలువురు వక్తలు అన్నారు. మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా కమిటీ, భార్గవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేషెంట్లకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని. ఆయన సేవా భావన, ప్రజాప్రేమ, త్యాగస్వభావం ఈ తరం యువతకు మార్గదర్శకంగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాటేటి శ్రీనివాస్, భాగవతం భిక్షపతి, గోనె భాస్కర్, క్యాతంసతీష్ కుమార్, భీమనాథుని సత్యనారాయణ, షేర్ కుమార్, దాసరి సుదర్శన్, సామలశ్రీనివాస్, ఎల్ల శంకరయ్య, బడుగు వెంకటేశం, పుల్ల రాజేశం, పేరాల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

పూలవనంగా మారిన హుజురాబాద్

జమ్మికుంట, సెప్టెంబర్ 21 (నినాదం) : రంగురంగుల పువ్వులను పువ్వులతో పూజించే ఏకైక పండుగ తెలంగాణ "బతుకమ్మ". తెలం గాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఆడబిడ్డలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే బతుకమ్మ ఉత్సవాలు ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యాయి. మహిళల భక్తిశ్రద్ధల పూజలతో బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణంతోపాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనం గా నిర్వహించారు. చిన్నారులతో మొద లుకొని మహిళలంతా బతుకమ్మ ఆటపా టలతో, కోలాట నృత్యాలతో గ్రామంలో తెలంగాణ సంస్కృతి ఉట్టి పడింది. తీరొక్క రంగురంగుల పూలు, గునుగుతో ఎంతో అందంగా బతుకమ్మలను పేర్చి, పిల్లల నుంచి మొదలుకొని మహిళల వరకు అందరూ సంతోషంగా జరుపు కుంటున్నారు. తొమ్మిది రోజుల బతు కమ్మ పండగలో తొలి రోజు ఉత్సవాన్ని 'ఎంగిలి పువ్వు' లేదా చిన్న బతుకమ్మను మహిళలు ఎంతో సంబరంగా జరు పుకున్నారు. మహిళలకు ఎంతో ఇష్టమై న, ఆనం దాన్ని ఇచ్చే బతుకమ్మ వేడుక లతో కుర్మపల్లెలో పండుగ వాతావరణం కనిపించింది. బతుకమ్మ వేడుకల సందర్భంగా హుజురాబాద్ మున్సిపా లిటీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో పాటు అన్ని రకాల సౌకర్యాలను మహిళ లకు కల్పించారు. బతుకమ్మ వేడుకలను మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్ము య్య పర్యవేక్షించారు. ఆయా గ్రామాల్లో కార్యదర్శులు బతుకమ్మ వేడుకలకు అన్ని రకాల వసతులు కల్పించారు. వేడుకల లో అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా బందోబస్తు నిర్వహించారు.

నాటు సారాను పట్టుకున్న పోలీసులు

ధర్మారం సెప్టెంబర్ 21 (నినాదం) : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో భూక్య మోతిలాల్ ఆయన పొలం వద్ద నాటుసారా తయారు చేస్తూ ఇంటి వద్ద అమ్ముతున్నాడని పక్క సమాచారం మేరకు ఈరోజు పోలీసులు అతని ఇంటిపై దాడి చేసి 12 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ధర్మారం సెప్టెంబర్ 21 (నినాదం) : మండలంలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన రైతు మల్లేష్ నాయక్ తన వ్యవసాయ వరి పొలంలో పిట్టలు పంటను నష్టపరుస్తున్నాయని, పిట్టలను తోలడానికి డెకరేషన్ కు ఉపయోగించే రేడియం నైలాన్ దారం (వైరు)కు బండను కట్టి తన పొలంలో ఉన్న కరెంటు 11 కెవి వైరుకు వేసినా క్రమంలో ఆయనకు కరెంటు షాక్ తో పొలంలోనే మృతి చెందాడని ఆయన మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

టీడబ్ల్యూజేఎఫ్ పై కుట్రతో విచ్ఛిన్నం చేసే వ్యక్తులకు మద్దతు లేదు

సభ్యులంతా అప్రమత్తంగా ఉండాలి

టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్

వరంగల్ సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పై కుట్ర పన్ని విచ్ఛినం చేసేందుకు వరంగల్ జిల్లాలో కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారి పట్ల సంఘ సభ్యులు అప్రమత్తంగా ఉండాలనిటీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్ అన్నారు. నర్సంపేటలోని ఎస్ ఆర్ ఓకేషనల్ కళాశాల అవరణలో సురేష్ అధ్యక్షతన అదివారం టీడబ్ల్యూజేఎఫ్ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రెండు నెలల క్రితమే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభ జరిగిందని, పూర్తిస్థాయి జిల్లా కార్యవర్గం కమిటీ ఎన్నికున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. గతంలో యూనియన్ జిల్లా బాధ్యతలు గా ఉన్నవారు మూడేళ్లుగా జర్నలిస్టుల సమస్యలను, సంఘం అభివృద్ధిని పట్టించుకో కుండా సంఘాన్ని బలహీన పర్చిన వ్యక్తులు మళ్ళీ తమకే నాయకత్వం కావాలంటూ కుట్రలు చేస్తున్నారన్నారు. ఒకే పత్రికకు చెందిన ఆ నలుగురైదుగు యూనియన్ ను శాసిస్తు న్నార నార్లు. చర్యలను టీడబ్ల్యూజేఎఫ్రాష్ట్ర వ్యవసా పక అధ్యక్షుడైన మామిడి సోమయ్య నేతృత్వంలో పలువురు వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు అడ్డుకుని ప్రజాస్వామ్య బద్దంగా యూనియన్ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రెండు నెలల క్రితం వరంగల్ జిల్లాలో సభ్యత్వ నమోదు చేపట్టి జిల్లా మహాసభ, కమిటీ ఎన్నిక జరిపించడం జరిగింది. రెండు నెలలుగా జిల్లాలో సంఘం బలపడి, జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణకు పోతున్న తరుణంలో కొందరు వ్యక్తులు తమ ఉనికి పోతుందనే దురాలోచనతో సంఘం నాయకత్వం తమకే ఉండాలన్న స్వార్థ బుద్ధితో సంఘాన్ని చీల్చేందుకు ఈనెల 22 నమళ్ళీ మహాసభ అంటూ ప్రచారం చేస్తున్నా రన్నారు. కేవలం రాష్ట్ర, జిల్లా సంఘంలోని ఒక పత్రికకు చెందిన కొద్ది మంది నాయకుల, జర్నలిస్టుల మద్దతుతో ఫెడరేషన్ విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్య లపై దృష్టి పెట్టకుండా, ఉద్యమ కార్యాచరణకు పోకుండా కొందరు సంఘంలో చిచ్చుపెట్టి సం ఘాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇతర సంఘాలు పాలకుల పక్షాన చేరాయి. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక టీడబ్ల్యూజేఎఫ్ ను చీల్చి కుట్రలు జరుగుతున్నాయి. ఈ కుట్రల వెనుక ఎవరి హస్తం ఉందో త్వరలో భయటప డుతుంది. ఐక్యంగా,బలంగా ఉన్న ఫెడరేషన్ వి చ్ఛిన్నం కానివ్వబోమన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ సం ఘ సభ్యులు ఐక్యతతో విచ్ఛిన్నకర వ్యక్తుల శక్తుల ను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈసమావే శంలో టీడబ్ల్యూజేఎఫ్ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు టీ. స్వామినాథ్ ,జిల్లా కోశాధికారి భాసోత్ సురేష్ , సహాయ కార్యదర్శి గాదం సురేష్ , కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తుమ్మిడిహెట్టి బస్సు పునఃప్రారంభం

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21(నినాదం): గత కొన్ని రోజులుగా ఆసిఫాబాద్ – తుమ్మిడిహెట్టి బస్సు రాక పోవడంతో ప్రజలు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు పునఃప్రారంభం చేయాలని కోరారు.స్పందించిన డిపో మేనేజర్ ఆదివారం తుమ్మిడిహెట్టి బస్సును పునఃప్రారంభించారు.ఈ బస్సు కౌటాల, విజయనగరం, గుడ్లబోరి, వైగాం, గుండాయిపేట్ గ్రామాల మీదుగా తుమ్మిడిహెట్టి గ్రామానికి చేరుకుంటుందని తెలిపారు. సమీప గ్రామ ప్రజలు, విద్యార్థులు గమనిం చాలన్నారు.ఎమ్మెల్యే చొరవతో తుమ్మిడిహెట్టి బస్సును ప్రారంభించి నందుకు బస్సుకు స్వాగతం పలికి కొబ్బరి కాయలు కొట్టి ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు కుంచాల విజయ్, కుంచాల సత్తయ్య, తిరుపతి గౌడ్, ఎలుములే మల్లయ్య, జనార్దన్, మధుకర్, సంపత్, మహేష్, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షుడిగా వెంకటేష్ ఎన్నిక

జవహర్ నగర్ సెప్టెంబర్ 21 (నినాదం): శ్రీకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షుడిగా కొమ్మా రాజుల వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శ్రీకృష్ణానగర్ కాలనీ కమిటీ సమక్షంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వినోద్ యాదవ్, ఉపాధ్యక్షులుగా లాల్ బిహారి, మల్లేష్, కోటేష్, అనిల్ శర్మ ,మల్లేష్ ముదిరాజ్, కోశాధికారిగా సంజయ్ కుమార్, సభ్యులుగా రాంచరణ్ యాదవ్, నర్సింహ, విక్రమ్, తిరుపతి, మోహన్, స్వామి, అభిలాష్ శర్మ, దీపక్ యాదవ్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర నూతన కమిటీ నియామకం

జమ్మికుంట, సెప్టెంబర్ 21 (నినాదం): తెలంగాణలో బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూనే... తెలంగాణలో ఆది వాసుల ఆత్మగౌరవంతో కూడిన వారి హక్కులను పరిరక్షించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తూ వారి పక్షాన అండగా నిలబడుతున్న సా మాజిక ఉద్యమ నాయకురాలు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్య క్షులు కల్వకుంట్ల కవితక్క నాయక త్వంలో తెలంగాణ ఆదివాసి జాగృ తి సమావేశం తేదీ 21 సెప్టెంబర్ 2025 ఆదివారం రోజున తెలం గాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కవితక్క హాజరై మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటి కి రాజ్యాంగ ఫలాలు పభుత్వ సంక్షేమ పథకాలు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయాల్లో వెనుకబడి ఉన్న వారి కోసం తెలంగాణ జాగృ తి ముందుండి పనిచేస్తదని తెలి యజేశారు ముఖ్యంగా ఆదివాసుల వారి వారి పండుగలు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా క్యాలెండర్ తయారుచేసి క్యాలెండర్ ప్రకారంగా ప్రతి సంవత్సరం ప్రతి నెలలో వచ్చే ఆదివాసి జాతరలను వారి నాయకుల వర్ధంతిలను జ యంతులను తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా జరపాలని నిర్ణయం తీసుకున్నారు.ఇంత మం చి నిర్ణయాలు తీసుకొని మా జాతికి అండగా నిలబడుతున్న కవితక్క కి తెలంగాణ ఆదివాసీ జాగృతి తరపున రుణపడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు తోపాటు 24 జిల్లాల నుండి ఆదివాసి జాగృతి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు: ఆదివాసీ జాగృతి రాష్ట్ర నాయకులు కూతాడి రవికుమార్ కురుసాంగి వేణు సోయం గోవర్ధన్ పాతపల్లి నరసింహ రామకృష్ణ ప్రకాష్ శడుమాకి సంజీవ్ ఆత్రం సాయి కుర్ర రవీందర్ పాలకుర్తి కృష్ణ మాధవి, పురుషోత్తం, సుదర్శన్ వెంకటేష్ కురుసాంగి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

చండీగఢ్‌లో సిపిఐ 25వ జాతీయ మహాసభలు

భీమదేవరపల్లి సెప్టెంబర్ 21 (నినాదం) పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఉమ్మడి రాజధాని నగరం అయిన చండీగఢ్ లో సిపిఐ 25వ జాతీయ మహాసభలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ అగ్రనేతలు, ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం నుండి అదరి శ్రీనివాస్ ఈ మహాసభలకు ప్రతినిధిగా హాజరయ్యారు.ఈ మహాసభలు 25వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇందులో పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు, దేశవ్యాప్తంగా చేపట్టబోయే పోరాటాలు, పార్టీ బలోపేతంపై విశ్లేషణాత్మక చర్చలు జరుగ నున్నాయి. సమకాలీన రాజకీయ పరిణామాలపై, ప్రజా సమస్యల పరిష్కార దిశగా పార్టీ పోరాట కార్యక్రమాలను రూపొందించి కీలక నిర్ణయాలు తీసుకునే అవ కాశం ఉంది.

మల్లారెడ్డిపల్లిలో దుర్గామాత సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

జమ్మికుంట, సెప్టెంబర్ 21 (నినాదం). వీణవంకమండలంమల్లారెడ్డిపల్లి గ్రామంలో గత 17 సంవత్సరాలుగా దుర్గాదేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం దుర్గాదేవి 17వ శరన్నవరాత్రులు నిర్వహించేదానికిగాను దుర్గామాత సేవా సమితి నూతన కార్యవర్గాన్ని సభ్యులందరు కలిసి మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల రామాంజనేయ దేవాలయంలో ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగాఅర్షం పోచయ్య, అధ్యక్షులుగా రాజోజుల అంజయ్య, ఉపాధ్యక్షులుగా నల్లవెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా ముద్దసాని శ్రీనివాస్ , కోశాధికారిగా ఎలువాక రవీందర్, సంయుక్త కార్యదర్శిగా ముమ్మాడి సాంబమూర్తి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంరెండుసంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన రాజోజుల అంజయ్య మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఎన్నుకున్న మా దుర్గా మాత సేవా సమితి సభ్యులందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో మరణించిన సీనియర్ న్యాయవాది

వికారాబాద్ సెప్టెంబర్ 21(నినాదం): శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ ఆది వారం మృతి చెందారు. ఈ నేపథ్యంలో బాలయ్య నివాసానికి మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షు డు మెతుకు ఆనంద్ ఆదివారం వెళ్లి, భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కుర్మ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట నినాదం: కుర్మ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని సిద్దిపేటలో ప్రతిమ ఒ

రేపు మేడారానికి సీఎం రాక

ఎలాంటి లోటుపాట్లు జరగొద్దు

రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సందర్శనకు రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి సీతక్క ఆదేశించారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయంను సీఎం సందర్శించనున్న నేపద్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి ఆదివారం పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ దేవాలయం, కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించి ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం ఛాపర్ ద్వారా మేడారం చేరుకుంటారని, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం, మేడారం మహా జాతరకు సంబంధించిన పనులను శంకుస్థాపన, అధికారులు, పూజారులతో సమీక్ష సమావేశం, ప్రెస్ మీట్ అనంతరం గుడి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, సమ్మక్క సారలమ్మ అభివృద్ధిపై డిజైన్లను విడుదల చేయనున్నరని వివరించారు. సమ్మక్క సారలమ్మ దేవతలపై ముఖ్య మంత్రికి అపార నమ్మకం ఉందని, మేడారంకు ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్ పి శబరిష్ ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అంతకు ముందు మేడారం ఐటీడీఏ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

చెట్లకొమ్మల తొలగింపు

నినాదం కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు



గుండాల సెప్టెంబర్ 21 (నినాదం): విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగులుతున్నాయనే శీర్షిక నినాదం దినపత్రికలో ఈనెల 18న ప్రచురించబడిన కథనానికి విద్యుత్ అధికారుల నుండి స్పందన లభించింది. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించారు గత కొన్ని నెలలుగా ఉన్న సమస్యపై వార్త ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన నినాదం దినపత్రికకు స్థానిక రిపోర్టర్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

గొప్ప గాంధేయవాధి కొండా లక్ష్మణ్ బాపూజీ

పటాన్‌చెరు. సెప్టెంబర్. 21(నినాదం): తొలి మలి దశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్ , కంకర సీనయ్య, వెంకటేష్, రుద్రారం శంకర్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రఘురాములు, ధర్మచంద్, పశుపతి, గీతా వెంకట్, మధు, లక్ష్మణ్, కృష్ణ, వర ప్రసాద్, రాములు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

దసరా బతుకమ్మ ఉత్సాహం... విద్యార్థుల సంబరాలు కేరింతలు

విద్యార్థుల బతుకమ్మ ఆనందం

సాంప్రదాయ వేషాధారణలో విద్యార్థుల సందడి

పటాన్‌చెరు, సెప్టెంబర్. 21(నినాదం): అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి హై స్కూల్ ప్రాంగణంలో కరస్పాండెంట్ రమేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం దసరా బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో విద్యార్థులు బతుకమ్మ పేర్చి చక్కని ఆటపాటలతో బతుకమ్మ గీతాన్ని ఆలపించి బతుకమ్మ పండుగ ఫెస్టివల్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ... సాయి హై స్కూల్లో ప్రతి ఏటా దసరా బతుకమ్మ సంబరాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తాం, తిరొక పువ్వులతో విద్యార్థులు బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో కోలాటంతో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తాం. సాంప్రదాయ వేషధారణలో విద్యార్థులు చాలా సందడి చేయడం జరిగింది. సాంప్రదాయ రంగులు పూల బతుకమ్మలతో పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణంగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల ప్రత్యేక నృత్యాలు పాటలు ప్రేక్షకులను మెప్పించాయి. అందరూ కలిసికట్టుగా బతుకమ్మను ఎత్తిపాడుతూ ఐక్యతను చాటుకున్నారు. సంతోష కేరింతలు విద్యార్థుల అర్షద్వానాలతో పాఠశాల సందడి చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయురాలు , విద్యార్థులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

రాంచరణ్-సుకుమార్ సినిమా కొత్త అప్‌డేట్

తెలుగు ప్రేక్షకులతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పెద్ది. రాంచరణ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. రాంచరణ్ ఈ మూవీ సెట్స్‌పై ఉండగానే మరోవైపు సుకుమార్ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ సినిమాకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. సుకుమార్ ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్‌పై పనిచేస్తున్నాడని ఓ వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. స్క్రిప్ట్ వర్క్‌తోపాటు సినిమా ప్రీ విజువలైజేషన్‌కు సంబంధించిన పనులను కూడా పర్యవేక్షిస్తున్నాడట సుకుమార్. ఈ సినిమాను డైరెక్ట్ చేయడమే కాదు నిర్మాణ బాధ్యతలను కూడా చూసుకుంటున్నాడు సుకుమార్. రాంచరణ్ మరోవైపు పెద్ది సినిమాలో నటిస్తుండగా షూటింగ్ జెట్ స్పీడ్‌లో కొనసాగుతోంది. పెద్ది రాంచరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27నే ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదల తర్వాత కొంత గ్యాప్ తీసుకోనున్నాడట రాంచరణ్. బ్రేక్ తర్వాత సుకుమార్ సినిమా క్యారెక్టర్‌లోకి మారిపోనున్నాడట. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలపై రాబోయే రోజుల్లో స్పష్టం రానుంది. యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న పెద్ది చిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో జాన్వీకపూర్ రాంచరణ్ ప్రియురాలిగా కనిపించనుంది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్దిలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

మీ ప్రతిభకు నిజమైన గుర్తింపు..

ట్రెండింగ్‌లో చిరంజీవి, మోహన్‌లాల్ స్టిల్

కేరళ రాష్ట్రానికి చెందిన పాపులర్ నటుడు, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారని తెలిసిందే. 2023 సంవత్సరానికిగాను మోహన్‌లాల్‌ను దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపిక చేసినట్టు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో మోహన్ లాల్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ తన విషెస్ అందించాడు. తాజాగా టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి ఎక్స్ వేదికగా చిరకు విషెస్ తెలియజేశాడు.ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోబోతున్న నా ప్రియమైన లాలెట్టన్ ఏ మోహన్ లాల్‌కు హృదయపూర్వక అభినందనలు. మీ అద్భుతమైన సినీ ప్రయాణం, ఐకానిక్ ప్రదర్శనలు భారతీయ సినిమాను మరింత సుసంపన్నం చేశాయి. మీ ప్రతిభకు నిజమైన తగిన గుర్తింపు ఇది.. అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశాడు చిరు. మోహల్ లాల్, చిరంజీవి ఆప్యాయంగా కలిసి దిగిన ఫొటోను ట్వీట్ చేయగా ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. భారత సినిమా రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా మోహన్‌లాల్‌ను దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికచేశామని సమాచార, ప్రసార శాఖ పేర్కొంది. భారత సినిమా రంగంలో కొన్ని తరాలపాటు ఆయన నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఎనలేని సేవలు అందించారని కొనియాడింది. ఈ నెల 23న జరుగనున్న 71వ జాతీయ సినిమా అవార్డుల కార్యక్రమంలో మోహన్‌లాల్ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకోనున్నారు.

అట్లీకి బర్త్‌డే విషెస్ తెలిపిన అల్లు అర్జున్

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ప్రముఖ తమిళ దర్శకుడు అట్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 21న అట్లీ పుట్టినరోజు కావడంతో బన్నీ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు అట్లీ. ఈ సంవత్సరం నీకు గొప్పగా ఉండాలని కోరుకుంటున్నాను. నువ్వు మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మీరు సృష్టిస్తున్న సినిమాటిక్ మాయాజాలాన్ని అందరూ అనుభవించే వరకు వేచి ఉండలేను అంటూ అల్లు అర్జున్ రాసుకొచ్చాడు. అట్లీ గతంలో 'రాజా రాణి', 'తెరి', 'మెర్సల్', 'బిగిల్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో తమిళ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల షారుఖ్ ఖాన్ నటించిన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ప్రస్తుతం అట్లీ అల్లు అర్జున్‌తో కలిసి ఒక సినిమా చేస్తున్నాడు.

బికినీ కూడా వేసుకుంటా..

ట్రోలర్స్‌కు ఇచ్చిపడేసిన క్రేజీ బ్యూటీ

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్‌గా స్టార్ డమ్ తెచ్చుకోవడానికి చాలా మంది ముద్దుగుమ్మలు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల థియేటర్స్ దగ్గర దుమ్మురేపుతున్నాయి. చిన్న సినిమాలు కూడా పెద్ద పెద్ద హిట్స్‌గా నయా రికార్డ్స్ క్రియేట్ చేస్తున్నాయి. దాంతో చాలా మంది ముద్దుగుమ్మలు అవకాశాలు కోసం గట్టిగానే ట్రై చేస్తున్నారు. కాగా రీసెంట్ డేస్‌లో యంగ్ బ్యూటీ ఈజీగా ఆఫర్లు అందుకుంటున్నారు. ఓవర్ నైట్ లో స్టార్ డమ్ తెచ్చుకొని వరుసగా ఆఫర్స్ అందుకుంటున్నారు. దాంతో సీనియర్ హీరోయిన్స్ కెరీర్ డైలామాలో పడింది. చాలా మంది సీనియర్ హీరోయిన్స్ ఇప్పుడు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమంది చిన్న చిన్న పాత్రలకు పరిమితం అవుతున్నారు. వారిలో ఇప్పుడు మనం మాట్లాడుకునే ముద్దుగుమ్మ ఒకరు. ఒకప్పుడు పద్ధతిగా ఉన్న భామలు అవకాశాలు తగ్గడంతో గ్లామర్ గేట్లు ఎత్తేసిన విషయం తెలిసిందే. వారిలో ఈ భామ ఒకరు. ఒకానొక సమయంలో వరుసగా సినిమాలు చేసింది. కట్ చేస్తే ఆఫర్స్ తగ్గి కొన్నాళ్ళు గ్యాప్ తీసుకుంది. ఇప్పుడు తిరిగి రాణించాలని ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో గ్లామర్ డోస్ పెంచి ప్రేక్షకులను కవ్విస్తుంది. ఆమె ఎవరో కాదు అందాల భామ వేదిక.. ఈ బ్యూటీ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు.. తాజాగా ఈ ముద్దుగుమ్మ తన పై ట్రోల్ చేసే వారికి అదిరిపోయే కౌంటర్ ఇచ్చింది. అవసరమైతే బికినీ వేసుకుంటా మీకెందుకు అంటూ సీరియస్ అయ్యింది. ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న వేదిక తాజాగా తనపై విమర్శలు చేసే వారిపై ఫైర్ అయ్యింది. ఆడవాళ్లు కనిపిస్తే చాలు వారు వేసుకునే బట్టలను బట్టి క్యారెక్టర్ ను డిసైడ్ చేస్తున్నారు. ముందు ఇలాంటి మైండ్ సెట్ ఉన్నవారు మారాలి. నేను అవసరమైతే బికినీ కూడా వేసుకుంటా.. బికినిలో నటించడానికి కూడా నేను రెడీ.. ఇలాంటి విమర్శలను అస్సలు పట్టించుకోను ఎందుకంటే నేనేంటో నాకు తెలుసు. ఎవరో ఎదో అన్నారని నన్ను నేను మార్చుకోను అంటూ చెప్పుకొచ్చింది వేదిక ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి.

మోహన్‌లాల్ 'ఎంపురాన్' రికార్డు బ్రేక్..

• మలయాళంలో ఆల్‌టైమ్ హిట్‌గా 'కొత్త లోక'

మలయాళంలో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'లోక ఛాప్టర్ 1చంద్ర' (తెలుగులో కొత్త లోక పేరుతో విడుదలైంది). గత నెల 28న విడుదలైన ఈ చిత్రం నాలుగు వారంలో కూడా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకెళ్తోంది. ఈ క్రమంలోనే ఈ చిత్రం మాలీవుడ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించి ఆల్‌టైమ్ హిట్‌గా రికార్డు నెలకొల్పింది. 'కొత్త లోక' సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 267 కోట్లు (గ్రాస్) సాధించింది. ఇందులో కేవలం కేరళ నుంచే రూ. 100 కోట్లు వసూలు చేయడం విశేషం. ఈ విజయంతో మోహన్‌లాల్ నటించిన 'ఎంపురాన్' సినిమాను దాటి మలయాళంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'కొత్త లోక' సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇప్పటివరకు 'ఎంపురాన్' రూ. 265 కోట్లు వసూలు చేసి మాలీవుడ్ ఆల్‌టైమ్ హిట్‌గా ఉండేది. ఇప్పుడు ఆ రికార్డును 'కొత్త లోక' బ్రేక్ చేసింది. ప్రస్తుతం మాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో 'కొత్త లోక' అగ్రస్థానంలో కొనసాగుతుండగా, 'ఎంపురాన్' రెండో స్థానంలో, ఆ తర్వాత రూ. 243 కోట్లతో 'మంజుమ్మెల్ బాయ్స్' మూడో స్థానంలో ఉన్నాయి. అంతేకాకుండా, కేవలం కేరళలోనే రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన రెండో సినిమాగా 'కొత్త లోక' మరో అరుదైన ఘనత సాధించింది. ఈ జాబితాలో రూ. 119 కోట్లతో 'తుడరుమ్' మొదటి స్థానంలో ఉంది. అయితే లాంగ్ రన్‌లో కొత్త లోక ఆ రికార్డును కూడా అధిగమించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787